# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 89 | హైదరాబాద్ | శనివారం 20-09-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం: రేవంత్‌రెడ్డి



11లో

## ఈసీ కీలక నిర్ణయం.. 474 రాజకీయ పార్టీలపై వేటు

474 పార్టీలను తొలగించిన కేంద్ర ఎన్నికల సంఘం

- నిబంధనలు ఉల్లంఘించిన పార్టీలపై ఈసీ కఠిన చర్యలు
- రెండో దశలో మరో 474 పార్టీల నమోదు రద్దు
- ఆరేళ్లుగా ఎన్నికల్లో పోటీ చేయకపోవడమే ప్రధాన కారణం

## ఒక ఆడబిడ్డపై నలుగురు కలిసి దాడి చేస్తున్నారు!

### కవిత వ్యవహారంపై రేవంత్ రెడ్డి

- కవిత వ్యవహారమంతా కుటుంబం, ఆస్తి పంపకాల వివాదమేనని వ్యాఖ్య
- కాళేశ్వరం అక్రమాలపై దర్యాప్తును సీబీఐకి ఇవ్వాలని కిషన్ రెడ్డి పదేపదే చెప్పారని వెల్లడి
- స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న రేవంత్ రెడ్డి
- పార్టీ ఫిరాయింపులపై నిర్దిష్ట నియమాలు ఏవీ లేవన్న ముఖ్యమంత్రి



11లో

## నేటి భారతం

- న్యాయం ఆలస్యమైనా తప్పక రావాలి, ఆలస్యమై రాకపోతే అది అన్యాయం అవుతుంది.
- సమాజానికి నిజమైన రక్షణ కత్తుల్లో కాదు, న్యాయ వ్యవస్థలో ఉంటుంది.
- న్యాయం ముందు అందరూ సమానులే
- ధనికుడు, పేదవాడు, అధికారి, సామాన్యుడు అన్న తేడా ఉండకూడదు.
- కోర్టు తీర్పులు కేవలం కేసులు ముగించకూడదు, సమాజానికి న్యాయం చేయాలి.
- బలహీనుల కన్నీళ్లను తుడిచే శక్తి న్యాయ వ్యవస్థలోనే ఉంది.
- న్యాయమనే భూమికపై మాత్రమే ప్రజాస్వామ్యం నిలబడగలదు.
- ఓ మారణాయుధం చేతిలో ఉన్నవాడి కంటే, న్యాయం చేతిలో ఉన్నవాడే శక్తివంతుడు.
- న్యాయవ్యవస్థలో విశ్వాసం కోల్పోతే, ప్రజాస్వామ్యం బలహీనమవుతుంది.
- చట్టం కఠినమైనదే కావచ్చు, కానీ అది న్యాయం చేసే సాధనం కావాలి.
- నిజం, న్యాయం, ధర్మం.. ఇవే న్యాయస్థానపు మూల స్తంభాలు.

– బోయినపల్లి రమణా రావు, సీనియర్ జర్నలిస్ట్..

ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలకే పరిమితం కాదు. అది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే పాలన, న్యాయం జరిగే వ్యవస్థ. అయితే ఈ వ్యవస్థనే రాజకీయ నాయకులు, కొంతమంది బ్యూరోక్రాట్లు, ప్రభుత్వ యంత్రాంగం కలిసి కలుషితం చేస్తే ప్రజాస్వామ్యానికి అర్థం అనేది ఉండదు.. దేనికైనా ఒక హద్దు ఉంటుంది.. అలాగే ప్రజలకు కూడా కొంత సహనం ఉంటుంది.. ఆ సహనం ఆగ్రహంగా మారితే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి.. ప్రజాగ్రహానికి గురై పతనమైపోయిన రాజ్యాల ఉదాంతాలు ఎన్నెన్నో చూశాం.. తాజాగా మన కళ్ళముందు నేపాల్ పరిస్థితులు ఒక హెచ్చరిక చేశాయి.. ఇప్పటికైనా పాలకులు, అధికారులు మేలుకోకపోతే పరిస్థితులు భయానకంగా ఉంటాయి..





## ప్రజల రక్తాన్ని పీలుస్తున్న పాలకులు..

- అగ్నికి ఆజ్యం పోసినట్లు సహకరిస్తున్న అవినీతి అధికారులు..
- ప్రజా ధనాన్ని దోచుకుతింటున్న రాక్షస బంధం..
- ఎవరు అధికారంలో ఉంటే వారి అడుగులకు మడుగులు ఒత్తుతున్న దౌర్భాగ్యం..

12లో

## అందుకే పార్టీ మారా..

### అసలు విషయం చెప్పిన కడియం శ్రీహరి



11లో

## 'మన శరీరం తిరుగుబాటు చేస్తుంది'

: ఐఎస్ఎస్ అనుభవాన్ని వెల్లడించిన శుభాంశు శుక్లా

11లో

### సీఎం ఛాంబర్ లో క్యాబినెట్ భేటీ

## నాలా ఫీజు రద్దుకు ఆమోదం

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ
- నాలా ఫీజు రద్దు చట్ట సవరణకు ఆమోదం
- వాహనమిత్ర కింద రూ.15 వేల సాయానికి గ్రీన్ సిగ్నల్
- అసెంబ్లీలో ప్రవేశపెట్టే 13 బిల్లులకు ఆమోదముద్ర
- భారీ ప్రాజెక్టుల కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు
- ఏపీ జీఎస్టీ బిల్లు 2025 సవరణలకు కేబినెట్ ఓకే



11లో



11లో

## వయనాడ్‌లో అరటిపండ్లతో ప్రియాంక గాంధీ తులాభారం

- నియోజకవర్గంలో వారం రోజులుగా కొనసాగుతున్న ప్రియాంక పర్యటన
- శుక్రవారం వయనాడ్ చేరుకున్న సోనియా గాంధీ, రాహుల్ గాంధీ

### వీధి వ్యాపారికి, సీఈఓకి

## ఒకే టెక్నాలజీ: ప్రధాని మోదీ

- వీధి వ్యాపారి, కార్పొరేట్ అధికారికి ఒకే యూపీఐ విధానమని వెల్లడి

11లో



# సంపాదకీయం

## స్మార్ట్ ఫోన్లపై నియంత్రణ ఏదీ

భారతదేశంలో స్మార్ట్‌ఫోన్‌లు పిల్లల మానసిక, శారీరక భద్రతకు పెనుముప్పుగా మారుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ల ద్వారా పోర్నోగ్రఫీ, హింసాత్మక కంటెంట్‌కు వ్యసనపరులవుతున్నారు. ఈ నేరాలు శ్రుతి మించకముందే ప్రభుత్వం వీటి నేపథ్యాన్ని అధ్యయనం చేసి చిన్న పిల్లలకు స్మార్ట్‌ఫోన్‌లు అందుబాటులో ఉండకుండా చర్యలు తీసుకోవాలి. సామాజిక అభ్యసన సిద్ధాంతం ప్రకారం ఇతరులను వ్యక్తులు, ముఖ్యంగా పిల్లలు గమనించడం ద్వారా, అనుకరించడం ద్వారా ప్రవర్తనలను నేర్చుకుంటారు. స్మార్ట్‌ఫోన్‌లలోని హింసాత్మక, అశ్లీల కంటెంట్ నిరంతర వీక్షణం వారిలో ఆ ప్రవర్తనలను సాధారణీకరించడానికి, సున్నితత్వాన్ని కోల్పోవడానికి దారి తీస్తుంది. ఇప్పటికే బ్రిటన్‌లో 16 ఏళ్ల లోపు పిల్లలకు స్మార్ట్‌ఫోన్ల విక్రయాన్ని నిషేదించే ప్రతిపాదనపై చర్చ జరుగుతుంది. భారత్‌లో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ఇక్కడ 11 ఏళ్లకే పిల్లలు స్మార్ట్‌ఫోన్‌లు వాడుతూ కాలం గడుపుతున్నారు. పెరుగుతున్న సెల్?ఫోన్? వినియోగం పిల్లల మీద తీవ్రంగా ప్రభావం చూపుతోంది. కొన్నేళ్ల క్రితం చందమామను చూపి భోజనం తినిపించే తల్లులు ప్రస్తుతం స్మార్ట్?ఫోన్?లను చూపిస్తున్నారు. ఇక చదువు పేరుతో స్మార్ట్?ఫోన్? వినియోగానికి అలవాటైన పిల్లలు, యువతీ యువకులు వాటికి పూర్తిగా బానిసలవుతున్నారు. చుట్టూ ఉండే సమాజానికి మరింత దూరమవుతున్నారు. ఫ్యామిలీ మెంబర్లు, బంధువులు, స్నేహితులను కలిసి మాట్లాడే పరిస్థితి అనేదే కనిపించడం లేదు. నిత్యం సెల్‌ఫోన్‌లో రీల్స్, షార్ట్స్ చూస్తూ విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. ఫ్రాన్స్ ప్రభుత్వం 15 ఏళ్లలోపు పిల్లలు సోషల్? మీడియాకు దూరంగా ఉండేలా నిషేధిస్తామని ఆ దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తెలిపారు. పిల్లలపై సోషల్ మీడియా దుష్ప్రభావాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నామన్నారు. చాలా మంది బాలలు చదువుల కోసం, వినోదం కోసం సెల్?ఫోన్?లను వినియోగిస్తున్నారు. ఇటీవల కాలంలో అధిక శాతం మంది ఇళ్లలో వైఫై సౌకర్యం కల్పించడంతో వీటి వినియోగం మరింత పెరుగుతోంది. కరోనా సమయంలో ఆన్‌లైన్ క్లాస్?లతో స్మార్ట్?ఫోన్?లకు అలవాటైన విద్యార్థులు పాఠశాల నుంచి ఇంటికి రాగానే ఫోన్ పట్టుకునే ఉంటున్నారు. తల్లిదండ్రులు హెచ్చరించినప్పటికీ పెడచెవిన పెడుతున్న ధోరణి క్రమంగా పెరుగుతోంది. ఎక్కువసేపు ఫోన్ వాడటం వల్ల శరీర ఒత్తిడి పెరుగుతుందని, ఇది క్రమరహిత హృదయ స్పందన రేటుకు దారితీస్తుందని, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని పరిశోధనలో తేలింది. ముఖ్యంగా "నోమోఫోబియా" వంటి పరిస్థితి – అంటే, ఫోన్ నుండి దూరంగా ఉన్నప్పుడు నాడీగా లేదా ఆందోళనగా అనిపించడం వల్ల గుండెపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. స్మార్ట్‌ఫోన్ నుండి వెలువడే నీలి కాంతి నిద్ర నాణ్యతను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది గుండె ఆరోగ్యానికి ముఖ్యమైనది. వేగవంతం చేయడం, రక్తపోటును పెంచడం, హృదయనాళ వ్యవస్థను ప్రభావితం చేయడం ప్రారంభిస్తుంది. మనస్సు పదే పదే ఒత్తిడికి గురైనప్పుడు, శరీరం పోరాటం లేదా పారిపోయే ప్రతిచర్య చురుకుగా మారుతుంది. ఇది హృదయ స్పందనను వేగవంతం చేస్తుంది. నోమోఫోబియా అంటే నో మొబైల్ ఫోన్ ఫోబియా అనేది ఒక వ్యక్తి ఫోన్ లేకుండా భయం, విశ్రాంతి లేకపోవడం వంటి లక్షణాలను అనుభవించే పరిస్థితి. ఈ ఆందోళన నేరుగా మీ నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా, హృదయ స్పందన పెరుగుతుంది. హృదయ స్పందన రేటు సక్రమంగా మారవచ్చు. ఈ పరిస్థితి చాలా కాలం పాటు కొనసాగితే, గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. రోజుకు 5 గంటలకు పైగా స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించే వారిలో తక్కువ హృదయ స్పందన రేటు వేరియబిలిటీ ఉందని యూరోపియన్ అధ్యయనం వెల్లడించింది. ఇది గుండె ఆరోగ్యానికి ప్రతికూల సంకేతం. అమెరికాలో కూడా జరిగిన కార్డియాలజీ సమావేశంలో నిపుణులు డిజిటల్ ఒత్తిడి కారణంగా గుండె జబ్బుల ప్రమాదం కొత్త తరంలో వేగంగా పెరుగుతోందని చెప్పారు. నిజానికి బ్రిటన్ కంటే ముందు భారత్‌లో పిల్లలు స్మార్ట్‌ఫోన్ల వాడడంపై కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరముంది. ఇందుకు తల్లిదండ్రుల ఆందోళనను, సూచనలను పరిగణలోకి తీసుకొని చట్టాన్ని రూపొందించాలి. స్మార్ట్‌ఫోన్ల వ్యసనం మన పిల్లల బాల్యాన్ని, మన సమాజ భద్రతను నాశనం చేయకముందే ప్రభుత్వాలు తక్షణమే స్పందించాల్సిన అవసరముంది. సెల్?ఫోన్?కు బానిసలుగా మారే వారు ఎక్కువ మందితో అంతగా కలిసిపోలేరు. సోషల్ మీడియా ప్రపంచంలోనే ఉండేవారు నిజమైన లోకంలో జీవించలేరు. పక్కనున్న రిలేటివ్స్, ఫ్రెండ్స్?ను కలవాలనే ఆసక్తి తగ్గిపోతుంది. ఎవరితోనూ మనసు విప్పి మాట్లాడలేరు. భావాలను కూడా వ్యక్తం చేయలేరు. మానసిక ఎదుగుదల కూడా తగ్గిపోయేటువంటి అవకాశాలు ఉంటాయి' అని గోదావరిఖనికి చెందిన మానసిక వైద్య నిపుణులు రవివర్మ తెలిపారు.


## జి ప్లస్ గృహాల్లో కరెంటు త్రాగనీరు సౌకర్యం కల్పించాలని సిపిఎం



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 19 ,(**భారతశక్తి ప్రతినిధి**)
జి ప్లస్ లో త్రాగనీటి కరెంటు ముళ్ళ కంపులు సమస్యను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది. సిపిఎం పట్టణ నాయకులు అబ్దుల్లా మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ జి ప్లస్ త్రీ గృహాలు నిర్మించారు. ఇప్పటికి వరకు సమస్యలు పరిష్కరించలేదు 12 సంవత్సరాల కావస్తున్న ప్రజలకు అందుబాటులో తీసుకురాకుండా ఎవరికి పనికి రాకుండా అట్లనే వదిలేశారు. ఉన్న కొంతమందికి ఇప్పుడైనా ప్రభుత్వం స్పందించి ం-33,ం-34 బ్లాక్ లో గృహాలలోఉన్న ప్రజలకు కరెంటు త్రాగునీరు సమస్య పరిష్కరించాలి ముళ్ళు కంపులు తొలగించాలి కాలవలు ఏర్పాటు చేయాలి రాత్రిపూట వేళలో విషపూరితమైన పాములు తిరుగుతూన్నాయి ప్రజలు ప్రాణ భయంతో ఉన్నారు కావున ం-33, ం-34 బ్లాక్ లో ఉన్న ప్రజలు తిరపలమ్మ, ఈశ్వరి విజయలక్ష్మి, విజయ్, రోజు, రాజశేఖర్, సోమన్న, చంద్ర, చిట్టమ్మ, కుమారు, మాట్లాడుతూ అధికారులు నాయకులు వస్తున్నారు చూసి మాట్లాడి పోతున్నారు

# కర్నూలులో గోల్డ్ మైన్

## ఆ గ్రామాలు.. బంగారం



కర్నూలు సెప్టెంబర్ 19,(**భారతశక్తి ప్రతినిధి**)
దేశంలోనే మొట్టమొదటి అతిపెద్ద ప్రైవేట్ బంగారు గని ఆంధ్రప్రదేశ్‌లోనే త్వరలో అందుబాటులోకి రానున్నాయి. త్వరలోనే ఉత్పత్తి ప్రారంభించనున్నట్లు ఆ బంగారు గనిని నిర్వహిస్తున్న సంస్థ వెల్లడించింది. మొదట తక్కువ స్థాయిలో ఉత్పత్తిని ప్రారంభించి.. ఆ తర్వాత దాన్ని భారీగా పెంచనున్నట్లు సదరు సంస్థ తెలిపింది. ఈ బంగారు గని పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే.. దేశ బంగారం అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటం కాస్త తగ్గుతుందని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బంగారం అంటే భారత్‌లో కేవలం ఒంటిపై వేసుకునే ఆభరణాలుగా మాత్రమే కాకుండా.. అదో ఆస్తిగా కూడా భావిస్తారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో బంగారానికి అత్యంత ప్రాధాన్యత కూడా ఉంటుంది. అందుకే భారతీయులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తారు. వాటిని అవసరమైన సమయాల్లో తాకట్టు పెట్టి.. డబ్బును తీసుకుంటారు. అయితే ప్రపంచంలోని అన్ని దేశాల కన్నా ఎక్కువగా బంగారాన్ని భారత్ వినియోగిస్తున్నా.. ఉత్పత్తిలో మాత్రం చాలా వెనకబడి ఉంది. ఇక మన దేశం.. విదేశాల నుంచి చమురు తర్వాత అత్యంత ఎక్కువగా దిగుమతి చేసుకునేది బంగారమే కావడం గమనార్హం. అయితే తాజాగా భారత్‌లోనే తొలి అతిపెద్ద ప్రైవేట్ బంగారు గని నుంచి బంగారాన్ని వెలికితీయనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలోని జొన్నగిరి, ఎర్రగుడి, పగిదిరాయి గ్రామాల్లో ఉన్న ఈ బంగారు గని నుంచి బంగారాన్ని వెలికితీసే ప్రాజెక్టును డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ (డీజీఎంఎల్) నిర్వహిస్తోంది. ఈ సంస్థ త్వరలోనే ఆ ప్రాంతంలో బంగారం ఉత్పత్తిని ప్రారంభించనుంది. ఈ గని దేశం బంగారు ఉత్పత్తిని గణనీయంగా పెంచనుందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఏటా భారత్ సుమారు వెయ్యి టన్నుల బంగారాన్ని ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. చమురు తర్వాత బంగారం దేశంలో అత్యధికంగా దిగుమతి అయ్యే వస్తువు కావడం విశేషం. ప్రస్తుతం భారత్ మొత్తం బంగారు ఉత్పత్తి కేవలం 1.5 టన్నులు మాత్రమే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే జొన్నగిరి బంగారు గని పూర్తిస్థాయిలో ఉత్పత్తిని ప్రారంభించడం భారత్‌కు బంగారం విషయంలో ఒక కీలక ముందడుగుగా మారుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇక ఈ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్న జియోమైసోర్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్‌లో డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థకు వాటా ఉంది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన పర్యావరణ అనుమతులు ఇప్పటికే లభించాయని.. రాష్ట్ర అనుమతులు కూడా కోరుతున్నట్లు డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ ఎండీ హనుమ ప్రసాద్ గురువారం వెల్లడించారు. ఇక ఈ గనిని ప్రారంభించిన తర్వాత తొలి దశలో.. ఏటా సుమారు 750 కిలోల బంగారాన్ని ఉత్పత్తి చేయనున్నట్లు అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత రానున్న 2, 3 ఏళ్లలో ఈ బంగారం ఉత్పత్తిని ఏటా వెయ్యి కిలోలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సంస్థ ఎండీ హనుమ ప్రసాద్ వెల్లడించారు. కర్నూలు జిల్లాలో ఉన్న ఈ గోల్డ్ మైన్ నుంచి ఉత్పత్తి ప్రారంభం అయిన తర్వాత.. భారత దేశీయ బంగారు ఉత్పత్తి దాదాపు ఒక టన్ను మేర పెరుగుతుందని హనుమ ప్రసాద్ వివరించారు. ఈ ప్రాజెక్ట్ దేశ బంగారు పరిశ్రమలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖిస్తుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇక ఈ ప్రాజెక్టును నిర్వహిస్తున్న డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థకు కిర్గిస్తాన్, ఫిన్లాండ్, టాంజానియా వంటి దేశాల్లో కూడా మైనింగ్ ప్రాజెక్టులను కలిగి ఉంది.

# అటెండన్స్‌పై స్పీకర్ సీరియస్

విజయవాడ, సెప్టెంబర్ 19,,(**భారతశక్తి ప్రతినిధి**)
ఎమ్మెల్యేల అటెండెన్స్ మీద సాక్షాత్తు అసెంబ్లీ స్పీకరే ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి రావడానికి మీకొచ్చిన ఇబ్బంది ఏంటని డైరెక్ట్‌గానే ప్రశ్నిస్తున్నారు స్పీకర్. జనం మిమ్మల్ని ఎన్నుకుంది, మీకు జీతాలిస్తోంది కూడా సభకు వచ్చి సమస్యల మీద మాట్లాడమనేకదా అన్నది ఆయన క్వశ్చన్. అంతే కాకుండా అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు జీతాలు ఎందుకని అంటున్నారాయన?. తిరుపతిలో జరిగిన పార్లమెంట్ మహిళా సాధికారత సమావేశంలోను, ఎన్టీఆర్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమలోనూ అవే వ్యాఖ్యల్ని రిపీట్ చేశారాయన. ఇప్పటికే వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావడం మనేశారు. జగన్‌కు ప్రధాన ప్రతిపక్ష నాయకుడి హోదా ఇస్తేనే.. గేటుదాటి లోపలికి వస్తామన్నది వైసీపీ వెర్షన్. దీంతో స్పీకర్ ఎవర్ని ఉద్దేశించి పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారన్న గుసగుసలు స్టార్ట్ అయ్యాయి. ఆయన కేవలం వైసీపీ ఎమ్మెల్యేలను దృష్టిలో పెట్టుకునే అలా మాట్లాడుతున్నారా? లేక సొంత కూటమిలోని శాసనసభ్యులను కూడా కలిపి చురకలంటిస్తున్నారా అన్న చర్చలు నడుస్తున్నాయి ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో. కేవలం వైసీపీ విషయంలోనే అయితే? దాని గురించి ఇప్పటికే రకరకాల విమర్శలు వచ్చాయి, వస్తున్నాయి. కనీసం ఒక్కసారి కూడా అటెండ్ అవకుంటే అసెంబ్లీ రూల్స్ ప్రకారం నిర్ణయాలు ఉంటాయి, అది వేరే సంగతి. కానీ స్పీకర్ రిపీటెడ్‌గా అదే అంశాన్ని నొక్కి చెబుతుండటంతో? ఇది కూటమి ఎమ్మెల్యేలకు కూడా ఒక హెచ్చరికా అన్న అనుమానాలు కలుగుతున్నాయట పొలిటికల్ సర్కిల్స్‌లో. వైసీపీ ఎలాగూ అధికారికంగా ప్రకటించి మరీ? దూరంగా ఉంది. గత అసెంబ్లీ సమావేశాల్లో అధికార పక్షం శాసనసభ్యుల హాజరు కూడా? చాలా తక్కువగా ఉందట. రెండు రోజుల పాటు సగం మంది ఎమ్మెల్యేలు కూడా సభలో లేని పరిస్థితి. దీన్ని గమనించే? ఈసారన్నా ఒళ్ళు దగ్గర పెట్టుకుని సభకు హాజరవమంటూ స్పీకర్ పరోక్షంగా కూటమి నేతలకు కూడా వార్నింగ్ ఇచ్చినట్టు కనిపిస్తోందని అంటున్నారు. సభకు రాని వాళ్ళకు జీతాలెందుకని వైసీపీతో పాటు కూటమి ఎమ్మెల్యేలను కూడా దృష్టిలో ఉంచుకునే అన్నారన్నదే విశ్లేషకుల అభిప్రాయం. కేవలం వైసీపీ విషయంలోనే అయితే? ఆయన అంత స్ట్రాంగ్‌గా చెప్పబోరని, మొత్తం సభను ఉద్దేశించే ఘాటు వ్యాఖ్యలు చేసి ఉంటారని అంచనా వేస్తున్నారు. గత సెషన్ క్వశ్చన్ అవర్‌లో వైసీపీ సభ్యులు ప్రశ్నల్ని లిఖిత పూర్వకంగా పంపేసి అసెంబ్లీకి రాలేదు. దీంతో? కనీసం ప్రశ్నలు అడగడానికైనా వాళ్ళు వచ్చి వెళ్ళాల్సిందని అభిప్రాయపడ్డారట అయ్యన్న పాత్రుడు.

# రాజకీయాలకు దూరంగా వల్లభనేని

విజయవాడ సెప్టెంబర్ 19, ,(**భారతశక్తి ప్రతినిధి**)
గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ హైదరాబాద్ లోనే ఉంటున్నారు. రాజకీయాలపై పెద్దగా ఆసక్తి చూపడం లేదని చెబుతున్నారు. ఆయన జైలు నుంచి విడుదలయి దాదాపు రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకూ గన్నవరం నియోజకవర్గంలో పర్యటించకపోవడం వెనక కారణమదేనని అంటున్నారు. వల్లభనేని వంశీ కుటుంబ సభ్యులు కూడా రాజకీయాలు మానుకుని, వ్యాపారాలు చూసుకోవాలని సూచిస్తున్నట్లు తెలిసింది. రాజకీయాల వల్ల ఆరోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తుందని,



దానికంటే వ్యాపారాలు చేసుకోవడమే బెటరన్న అభిప్రాయంలో వల్లభనేని వంశీ కుటుంబ సభ్యులు ఉన్నారు. దీంతో ఆయన కూడా పునరాలోచనలో పడినట్లు చెబుతున్నారు. వల్లభనేని వంశీ విజయవాడ జిల్లా జైలు నుంచి విడుదల అయి రెండు నెలలు పైనే అవుతుంది. అన్ని కేసుల్లో బెయిల్ రావడంతో జైలు నుంచి ఆయన విడుదలయ్యారు. వల్లభనేని వంశీపై పదకొండు కేసులు నమోదు కావడంతో దాదాపు 137 రోజుల పాటు విజయవాడ జిల్లా జైలులోనే ఉన్నారు. కొన్ని కేసుల్లో ముందస్తు బెయిల్, మరికొన్నికేసుల్లో షరతులతో కూడిన బెయిల్ లభించింది. పోలీస్ స్టేషన్లలో సంతకాలు చేయాలన్న షరతులను ఆయన పాటిస్తున్నారు. అంతే తప్ప రాజకీయాల జోలికి మాత్రం గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పోవడం లేదు. అదే సమయంలో జైలు నుంచి వచ్చిన తర్వాత వైసీపీ అధినేత వైఎస్ జగన్ ను కలసిన తర్వాత మళ్లీ కనిపించకుండా పోయారు. . కానీ గన్నవరం నియోజకవర్గానికి త్వరలో వల్లభనేని వంశీ వస్తారని నియోజకవర్గంలోని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ముఖ్య కార్యకర్తలతోవల్లభనేని వంశీ టచ్ లో ఉన్నారని, ఫోన్ లో మాట్లాడుతున్నారని, ఆరోగ్యం కుదుటపడిన తర్వాత వస్తారని అంటున్నారు. జైల్లో ఉన్న సమయంలో ఊపిరి తిత్తులకు సంబంధించిన వ్యాధి రావడంతో ఆయన ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడుతున్నారని, ఆరోగ్యం పడిన తర్వాత తిరిగి గన్నవరం నియోజకవర్గానికి వల్లభనేని వంశీ వస్తారని అంటున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ లో ఉన్న వల్లభనేని వంశీ ఆరోగ్య పరీక్షలు తరచూచేయించుకుంటున్నారని అంటున్నారు. మొత్తం మీద వంశీ రాజకీయాలను వదిలేస్తారన్న ప్రచారం మాత్రం సోషల్ మీడియాలో జోరుగా జరుగుతుంది. ఇందులో నిజమెంత? అన్నది తెలియాలంటే ఆయన మాత్రమే క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

# ఇక ప్రజాక్షేత్రంలోనే వైసీపీ...

## కుండబద్దలు కొట్టిన జగన్

విజయవాడ, సెప్టెంబర్ 19,,(**భారతశక్తి ప్రతినిధి**)
ఏపీ రాజకీయాల్లో ఎట్టకేలకు ఫుల్ క్లారిటీ వచ్చింది. శాసనసభ సమావేశాలకు హాజరు విషయంలో జగన్మోహన్ రెడ్డి పూర్తి సంకేతాలు ఇచ్చేశారు. సభకు వచ్చేది లేదని తేల్చేశారు. ఇక ప్రజల మధ్య తేల్చుకుంటామని గట్టిగానే చెప్పారు. ప్రతిపక్ష హోదా ఇస్తే కానీ అసెంబ్లీకి రామని తేల్చి చెప్పిన జగన్.. అన్నంత పని చేశారు. తాను గైర్ హాజరు కావడమే కాకుండా.. వైసీపీ ఎమ్మెల్యేలు కూడా ఎవరు హాజరుకాకుండా కట్టడి చేయగలిగారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని విభేదించి కొందరు వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరవుతారు అంటూ జరిగిన ప్రచారం చివరకు ఉత్తదేనని తేలిపోయింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం రెండుసార్లు మాత్రమే సభకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో, గవర్నర్ ప్రసంగ సమయాల్లో మాత్రమే రెండుసార్లు సభకు వచ్చారు. అప్పటినుంచి గైర్హాజరవుతూ వచ్చారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే వస్తామని తేల్చి చెప్పారు. అయితే అది తాము ఇచ్చేది కాదని.. సభకు వస్తే తగిన సమయం కేటాయిస్తామని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చెప్పుకొచ్చారు. కానీ ఇవేవీ ఫలించలేదు. ఈరోజు ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలకు జగన్తో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు రాలేదు. భారీ ఎత్తున ఆందోళనలకు సిద్ధం కావాలని వైసీపీ క్యాడర్ జగన్ పిలుపునిచ్చారు. పేదలకొరకు అవసరమైతే దీనిపై న్యాయపోరాటాలు చేస్తాం, వారికి అండగా నిలబడతాం. ధర్నాలు, నిరసనలు, ఆందోళనలకు సిద్ధమవుతామన్నారు. ఈ మేరకు ట్విట్టర్ లో వైఎస్ జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రజలు మీకు అధికారం ఇచ్చింది పేదలపై కత్తికట్టడానికా? వారి సొంతింటి కలలను నాశనం చేయడానికా? మీది పేదలకు ఏదైనా ఇచ్చే



ప్రభుత్వం కాదని, వారికి అందుతున్నవాటిని తీసివేసే రద్దుల ప్రభుత్వం అని, మీరు పేదల వ్యతిరేకి అని మరోసారి నిరూపణ అయ్యింది. పేద అక్కచెల్లెమ్మలకు రిజిస్ట్రేషన్ చేసిమరీ ఇచ్చిన ఇళ్లస్థలాలను రద్దు చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారు? వాళ్లు ఇళ్లు కట్టుకునేలా అండగా నిలబడాల్సింది పోయి, మా హయాంలో ఇచ్చిన స్థలాలను లాక్కుంటారా? అక్కచెల్లెమ్మల ఉసురు పోసుకుంటారా? తక్షణం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీ హయాంలో ఇళ్ల పట్టాలూ ఇవ్వక, ఇళ్లూ కట్టించక పేదలు ఎంతోమంది నిరాశ్రయులుగా మిగిలిపోయారని ఆరోపించారు. కాని మేము వారి సొంతింటి కలను నిజం చేసేలా "పేదలందరికీ ఇళ్లు" కార్యక్రమం కింద 71.8 వేల ఎకరాల్లో 31.19 లక్షల పట్టాలను అక్కచెల్లెమ్మలకు ఇచ్చి, వారి పేరుమీదే రిజిస్ట్రేషన్ చేయించామని తెలిపారు. ఇందులో కొనుగోలుకే రూ.11,871 కోట్లు ఖర్చుచేశాం. మా ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాల విలువ మార్కెట్ రేట్లతో చూస్తే రూ.1.5లక్షల కోట్లపైమాటేనని చెప్పుకొచ్చారు. టిపట్టావిలువే ఒక్కోచోట రూ. 2.5 లక్షల నుంచి రూ.10లక్షలు – రూ.15లక్షల వరకూ ఉంది. ఇళ్లపట్టాలకోసం, ఇళ్లకోసం ధర్నాలు, ఆందోళనలు మా ఐదేళ్లకాలంలో కనిపించకపోవడమే మా చిత్తశుద్ధికి నిదర్శనం. మా హయాంలో మేం 21.75 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని శాంక్షన్ చేయించి, మొదలుపెట్టడం ద్వారా ఏకంగా 17,005 కాలనీలు ఏర్పడ్డాయి. కోవిడ్‌లాంటి సంక్షోభాలను ఎదుర్కొంటూ అనతి కాలంలోనే ఇందులో 9 లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేశాం. అక్టోబరు 12, 2023న ఒకేసారి 7,43,396 ఇళ్లను ప్రారంభించి చరిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించాం. చంద్రబాబుగారూ మీ జీవితంలో ఎప్పుడైనా ఇలా చేయగలిగారా? అలా చేయకపోగా ఇప్పుడు మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని ఎందుకు నిలిపేశారు? ఇది పేదల ఆశలను వమ్ము చేయడం కాదంటారా అని ప్రశ్నించారు. మా హయాంలో లబ్ధిదారులకు సిమెంటు, స్టీలు, వంటి నిర్మాణానికి అవసరమైన దాదాపు 12 రకాల సామాన్లు తక్కువ ధరకే అందించాం. ఈ రూపంలో ప్రతి లబ్ధిదారునికి రూ.40వేలు మేలు జరగడమే కాకుండా, దీంతోపాటు 20 టన్నుల ఇసుకను ఉచితంగా అందించి మరో రూ.15వేలు సహాయం చేశాం. మరో రూ.35వేలు పావలా వడ్డీకే రుణాలు ఇచ్చి, ఆ వడ్డీ డబ్బును రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించడం ద్వారా ఇంటి నిర్మాణానికి అండగా నిలబడ్డాం. ఈ రకంగా ప్రతి ఇంటికీ కేంద్రం ఇచ్చే రూ.1.8లక్షలు కాక, మొత్తంగా రూ.2.7లక్షల లబ్ధి చేకూర్చడమే కాకుండా, మౌలిక సదుపాయాల కొరకు మరో రూ.1లక్ష కూడా ఖర్చు చేసుకుంటూ పోయామన్నారు. కాలనీల్లో మౌలిక సదుపాయాల కొరకు, మురికికూపాలుగా ఉండకూడదని, నీరు, కరెంటు, డ్రైనేజీ, ఇంకుడుగుంతలు, రోడ్లు తదితర సదుపాయాలకోసం దాదాపుగా రూ.3,555 కోట్లు మా హయాంలో ఖర్చుచేశాం. ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ద్వారా మొత్తంగా మేం చేసిన ఖర్చు దాదాపుగా రూ.35,300 కోట్లు. ఈ 16-17 నెలల కాలంలో మీరెంత ఖర్చుచేశారని ప్రశ్నించారు. మా హయాంలో "పేదలకు ఇళ్లు" కార్యక్రమం ముందుకు వెళ్లకూడదని మీరు చేయని పన్నాగంలేదు. మీ పార్టీ నాయకుల ద్వారా మీరు కోర్టులో కేసులు వేయించారు. అమరావతిలో 50వేల పేద అక్కచెల్లెమ్మలకు ఇళ్లపట్టాలు ఇస్తే, సామాజిక అసమతుల్యత వస్తుందని కోర్టుల్లో వాదించి స్టేలు తేవడమే కాకుండా, అధికారంలోకి రాగానే కర్కశంగా వ్యవహరించి ఇచ్చిన ఆ పట్టాలను రద్దుచేసి విజయవాడ, గుంటూరు నగరాల్లోని పేదలకు తీరని ద్రోహం చేశారు. మరి మీరు చేసింది ద్రోహం కాదా? పేద కుటుంబాలమీద మీరు కక్ష తీర్చుకోవడం లేదా? ఇది చాలదు అన్నట్టు, ఇక మిగిలిన పట్టాల్లో ఎక్కడైతే ఇంకా ఇళ్లు మీరు బాధ్యతగా శాంక్షన్ చేయించి, కట్టించాల్సింది పోయి, అక్కడ ఇంకా ఇళ్లు కట్టలేదు కాబట్టి, వాటిని, రిజిస్టర్ అయిన ఆ పట్టాలను, మీకు హక్కులేకపోయినా వెనక్కి తీసుకుని, మీ స్కాముల కొరకు, ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కులు కడతాం అంటూ ప్రకటనలు ఇవ్వడం మంచిది కాదన్నారు. ఈ 16-17 నెలల కాలంలో పేదలకు ఇళ్ల విషయంలో మీ పనితీరు చూస్తే సున్నా. మీరు అధికారంలోకి వస్తే మాకు మించి ఇస్తామన్నారు. కాని, ఇప్పటివరకూ ఒక్క ఎకరం గుర్తించలేదు, ఒక్క ఎకరం కొనలేదు. ఏ ఒక్కరికీ పట్టాకూడా ఇవ్వలేదు. ఎవ్వరికీ ఇల్లుకూడా ఇవ్వలేదు. పైగా ఇప్పుడు ఇచ్చినవాటిని లాక్కునే దిక్కుమాలిన పనులు చేస్తున్నారు. ఇంత చెత్తగా పరిపాలిస్తూ మరోవైపు పేదలకు ఇచ్చిన ఇళ్లపట్టాలను లాక్కుంటున్నారు.

# రష్యాలో భారీ భూకంపం

మాస్కో , సెప్టెంబర్ 19,,(**భారతశక్తి ప్రతినిధి**)
రష్యాలో అర్ధరాత్రి భారీ భూకంపం సంభవించింది. పెట్రోపావ్లోవ్స్- కామ్చట్కా ప్రాంతంలో భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై ఈ భూకంపం తీవ్రత 7.8గా నమోదు అయినట్లు అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. భారీ భూకంపం సంభవించడంతో సునామీ వార్నింగ్ జారీ చేసింది. పలుచోట్ల భూ



ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వివరాలు వెల్లడించలేదు. భారీ భూకంపం కారణంగా ప్రజలు భయాందోళనకు గురయ్యారు. భూకంపానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. ఇందులో ఇంట్లో ఫర్నిచర్, లైట్లు వేగంగా కదులుతున్నట్లు కనిపిస్తున్నాయి. వారం రోజుల కిందట కూడా రష్యాలో భారీ భూకంపం సంభవించింది. కామ్చట్కా ప్రాంతంలో 7.4 తీవ్రతతో భూకంపం సంభవించింది. అనంతరం అధికారులు సునామీ హెచ్చరిక జారీ చేశారు. ఇండోనేషియాలోనూ శుక్రవారం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.3గా నమోదైంది. సెంట్రల్ పపువా ప్రావిన్స్, పశ్చిమ పపువాలో శుక్రవారం వేకువ జామున పలుచోట్ల భూమి కంపించింది. 28 కి.మీ దూరంలో, 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. రష్యాలోని కామ్చట్కాలో సంభవించిన భూకంపం వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రోడ్ల మీద ఆపిన కార్లు సైతం భూకంపం తీవ్రతకు ఊగిపోవడం వీడియోలో చూడవచ్చు. వరుస భూకంపాలతో ఈ ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

# దసరా బాదుడు షురూ...

హైదరాబాద్, సెప్టెంబర్ 19,,(**భారతశక్తి ప్రతినిధి**)
సరా పండుగకు సొంతూరు వెళ్దామనుకుంటున్నారా.. అయితే జేబులో డబ్బులు భారీగా పెట్టుకొండి. మీ దగ్గరున్న మొత్తంలో టికెట్ ధరకే అధికంగా ఖర్చు కానుంది. దసరా పండుగ సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు భారీ షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని.. టికెట్ ధరలను భారీగా పెంచేందుకు సిద్ధమయ్యింది. టికెట్ ధర మీద ఒకేసారి అదనంగా 50 శాతం పెంచనుంది. తెలంగాణలో దసరా పెద్ద పండుగ. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎక్కడెక్కడికో వెళ్లిన వారు సైతం దసరా పండుగకు ఇంటికి చేరుకుంటారు. పండుగకు వారం రోజుల ముందు నుంచే ప్రయాణికుల రద్దీ మొదలవుతుంది. ఇక ఆదివారం అనగా సెప్టెంబర్ 21 నుంచి రాష్ట్రంలో విద్యా సంస్థలకు దసరా సెలవులు. దీంతో చాలా మంది సొంతూళ్లకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. దసరా రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ భారీ సంఖ్యలో ప్రత్యేక బస్సులను నడిపేందుకు రెడీ అయ్యింది. దీంతో పాటు పండగ రద్దీని క్యాష్ చేసుకునేందుకు కూడా ఆర్టీసీ సిద్ధమవుతోంది. దసరా పండుగ వేళ ప్రయాణికుల జేబుకు చిల్లు పెట్టేందుకు సిద్ధమైన ఆర్టీసీ బస్ టికెట్ ధర మీద 50 శాతం పెంచాలని నిర్ణయించింది. బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా నడిపే ప్రత్యేక బస్సుల్లో టికెట్ ధరలు భారీగా పెరగనున్నాయి. ఈ బస్సుల్లో టికెట్ ఛార్జి మీద 50 శాత అదనంగా వసూలు చేయాలని ఆర్టీసీ నిర్ణయించింది. దసరా పండుగ నేపథ్యంలో ఈ నెల 20వ తేదీ అనగా శనివారం నుంచి నుంచి అక్టోబరు 2 వరకు దాదాపు 13 రోజుల పాటు 7,754 అదనపు సర్వీసులను నడిపేందుకు ఆర్టీసీ కార్యచరణ రూపొందించింది. సెప్టెంబర్ 20 నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపనుంది. వీటిల్లో మాత్రమే అదనపు ఛార్జీలను వసూలు చేస్తారు. హైదరాబాద్ నుంచి తెలంగాణ వ్యాప్తంగా అలానే ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు కూడా ఈ ప్రత్యేక బస్సులను నడపనుంది. దసరా సందర్భంగా పల్లెవెలుగు సహా అన్ని ప్రత్యేక బస్సుల్లో టికెట్ ధర మీద 50 శాతం అదనపు ఛార్జీలు




వసూలు చేసేందుకు ఆర్టీసీ రెడీ అయ్యింది. పండగ ముగిశాక తిరుగుప్రయాణాల కోసం అక్టోబరు 5, 6 తేదీలలో కూడా ఆర్టీసీ ప్రత్యేక సర్వీసు ఏర్పాట్లు చేస్తోంది. తెలంగాణలో విద్యాసంస్థలకు ఈ నెల అనగా సెప్టెంబర్ 21 నుంచి దసరా సెలవులు ప్రారంభమవుతాయి. ఈక్రమంలో 20వ తేదీ అనగా శనివారం సాయంత్రం, 21న ఆదివారం నాడు ప్రయాణికుల రద్దీ భారీగా ఉంటుందని ఆర్టీసీ అంచనా వేస్తోంది. శని, ఆదివారం ఈ రెండు రోజుల్లోనే 1,079 ప్రత్యేక బస్సులు తిప్పేందుకు ఆర్టీసీ ఏర్పాట్లు చేస్తోంది. అలానే సెప్టెంబర్ 30న సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 2న దసరా పండుగ ఉండటంతో రద్దీ విపరీతంగా ఉంటుందని ఆర్టీసీ భావిస్తోంది. ఈ క్రమంలో సెప్టెంబర్ 27 నుంచి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఆ మేరకు ఆయా రోజుల్లో పెద్ద సంఖ్యలో ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించారు. ఛార్జీల పెంపు గురించి ఆర్టీసీ యాజమాన్యం మాట్లాడుతూ.. 'జీవో నం.16 ప్రకారం దసరా ప్రత్యేక బస్సుల్లో మాత్రమే 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేస్తాము. రిటర్న్‌లో చాలా వరకు బస్సులు ఖాళీగా రావాల్సిన పరిస్థితి ఉంటుంది. ఈక్రమంలో బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక బస్సుల్లో టికెట్ ధర మీద 50 శాతం అదనంగా వసూలు చేయనున్నాం. అయితే ఆయా రోజుల్లో తిరిగే రెగ్యులర్ సర్వీసుల ఛార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు' అని ఆర్టీసీ తెలిపింది. హైదరాబాద్ సిటీలోని మెయిన్ బస్టాండ్లయిన ఎంజీబీఎస్, జేబీఎస్‌లతో పాటు.. ప్రయాణికుల సంఖ్య భారీగా ఉండే ఉప్పల్ బస్టాండ్, కేపీహెచ్‌బీ కాలనీ, ఉప్పల్ క్రాస్‌రోడ్స్, ఆరాంఘర్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్ వంటి ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది. పోయిన సంవత్సరం అనగా 2024 దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ 7,137 ప్రత్యేక బస్సులు నడపగా.. ఈ సంవత్సరం అంతకన్నా 617 ఎక్కువ బస్సులు నడపనున్నట్లు పేర్కొంది. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం టీజీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని వెల్లడించింది.

# అమెరికా పోలీసుల కాల్పుల్లో పాలమూరు యువకుడు మృతి..

## 15 రోజుల తర్వాత వెలుగులోకి ఘటన

మహబూబ్ నగర్ , సెప్టెంబర్ 19,(**భారతశక్తి ప్రతినిధి**)
ఉన్నత విద్య, ఉపాధి కోసం అగ్రరాజ్యం అమెరికా వెళ్లిన పాలమూరు యువకుడు.. అక్కడ పోలీసుల కాల్పుల్లో చనిపోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 15 రోజుల క్రితం అనగా సెప్టెంబర్ 3న సదరు యువకుడు చనిపోగా.. గురువారం నాడు ఈ వార్త అతడి తల్లిదండ్రులకు తెలిసింది. జీవితంలో ఎదుగుతాను అంటూ విదేశాలకు వెళ్లిన కొడుకు.. ఇలా అందనంత దూరం వెళ్తాడని భావించలేదంటూ అతడి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

మహబూబ్‌నగర్‌కు చెందిన నిజాముద్దీన్ అనే 29 ఏళ్ల యువకుడు సెప్టెంబర్ 3న అమెరికా పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించాడు. కాలిఫోర్నియాలోని శాంటాక్లారాలో ఈ ఘటన జరిగింది. ఏసీ విషయంలో రూమ్‌మేట్‌తో జరిగిన గొడవ కాస్త.. కత్తితో దాడి చేసేందుకు దారి తీసింది. ఈక్రమంలో పోలీసులు లొంగి పోవాల్సిందిగా నిజాముద్దీన్‌కు సూచించారు. కానీ అతడు మాట వినకపోవడంతో కాల్పులు జరిపారు. ఫలితంగా నిజాముద్దీన్ చనిపోయాడు. అతడు మరణించిన రెండు వారాల తర్వాత ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. అది కూడా నిజాముద్దీన్ స్నేహితులు అతడి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో దీని గురించి తెలిసింది. మహబూబ్‌నగర్‌లోని రామయ్యబౌలి, బీకే రెడ్డి కాలనీకి చెందిన నిజాముద్దీన్ 2016లో ఎంఎస్ చేయడానికి అమెరికా వెళ్లాడు. నిజాముద్దీన్ తల్లీదండ్రులైన హసానుద్దీన్, ఫర్జానా బేగం ఇద్దరూ ఉపాధ్యాయులు. తండ్రి ప్రస్తుతం పదవీ విరమణ చేశారు. ఎంఎస్ చేయడానికి అమెరికా వెళ్లిన నిజాముద్దీన్ అక్కడ యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడాలో చేరాడు. ఎంఎస్ పూర్తి చేసిన తర్వాత.. అతడు కాలిఫోర్నియాలోని ఓ కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. 6 నెలల క్రితం ఉద్యోగ ఒప్పందం ముగియడంతో.. దాని గడువు పెంచుకునే ప్రయత్నంలో ఉన్నాడు. ఇదిలా ఉండగా.. ఈ నెల 3న నిజాముద్దీన్‌కి, అతడి రూమ్‌మేట్‌తో ఏసీ విషయంలో గొడవ జరిగింది. ఆ ఆవేశంలో నిజాముద్దీన్.. కూరగాయలు కోసే కత్తితో రూమ్‌మేట్‌ను పొడిచాడు. అరుపులు విన్న చుట్టుపక్కల వాళ్లు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. లొంగిపోవాల్సిందిగా నిజాముద్దీన్‌ని హెచ్చరించారు. కానీ అతడు పోలీసుల మాట వినికపోవడంతో పోలీసులు 4 రౌండ్ల కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో నిజాముద్దీన్ అక్కడికక్కడే చనిపోయాడు. గాయపడిన రూమ్‌మేట్‌ను ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన జరిగి రెండు వారాలు గడుస్తుండగా.. నిన్న అనగా సెప్టెంబర్ 18, గురువారం ఉదయం కర్ణాటకకు చెందిన ఒక విద్యార్థి నిజాముద్దీన్ తండ్రికి ఫోన్ చేసి అతడు చనిపోయిన విషయం వారికి తెలిపాడు. దాంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

నిజాముద్దీన్ పదేళ్లుగా అమెరికాలోనే ఉంటున్నాడు. త్వరలో ఇండియాకు వస్తానని తల్లిదండ్రులకు చెప్పాడు. ఇంటికి వస్తానన్న కొడుకు.. అనంత లోకాలకు వెళ్లడంతో వారి బాధ వర్ణనాతీతంగా ఉంది. నిజాముద్దీన్ తండ్రి హసానుద్దీన్ మాట్లాడుతూ..'మా కొడుకు 2016లో అమెరికా వెళ్లాడు. ఫ్లోరిడాలో రెండు సంవత్సరాలు చదువుకున్న తర్వాత తనకి జాబ్ వచ్చింది. నాలుగేళ్లు పని చేసిన తర్వాత 2023లో ప్రమోషన్‌తో కాలిఫోర్నియాకు వచ్చాడు. నిజాముద్దీన్ వీసా గడువు ముగియడంతో.. పొడిగిస్తామని చెప్పిన కంపెనీ వాళ్లు ఆ పని చేయలేదు. అయితే అక్కడి ప్రభుత్వ అనుమతితో నిజాముద్దీన్ గత 6 నెలలుగా అక్కడే ఉంటున్నాడు' అని అన్నారు. రూమ్‌మేట్ తరచుగా ఏసీ ఆఫ్ చేస్తుండటంతో గొడవ జరిగిందని నిజాముద్దీన్ తండ్రి చెప్పుకొచ్చారు. నా కొడుకు స్నేహితుడైన.. రాయచూర్‌కు చెందిన సయ్యద్ మొయినుద్దీన్ అనే కుర్రాడు గురువారం ఉదయం ఫోన్ చేసి మాకు ఈ విషయం చెప్పాడు. అంతవరకు మాకు సమాచారం లేదు. ఏం జరిగిందో తెలియాలి. న్యాయం చేయాలి. దీనిపై విదేశాంగమంత్రికి ఫిర్యాదు చేస్తాం అని తెలిపారు. తమకు న్యాయం చేయాలని ఆయన కోరుతున్నారు.

# అమెరికాలో మాంద్యం ముప్పు

న్యూయార్క్ , సెప్టెంబర్ 19,(**భారతశక్తి ప్రతినిధి**)
అమెరికాలో మాంద్యం ముప్పు పెరుగుతోంది, కాబట్టి అక్కడి కేంద్ర బ్యాంకు యూఎస్ ఫెడరల్ రిజర్వ్ కీలక నిర్ణయం తీసుకుంది. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. అంటే ఇప్పుడు అమెరికాలో రుణాలు తీసుకోవడం మునుపటి కంటే కొంచెం చౌకగా ఉంటుంది. ఈ సంవత్సరం చివరి నాటికి మరో రెండుసార్లు వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని ఫెడరల్ రిజర్వ్ సూచించింది. వాస్తవానికి, అమెరికాలో జాబ్ మార్కెట్ గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయి. కొత్త ఉద్యోగాల కల్పన వేగం నెమ్మదించింది. నిరుద్యోగం పెరిగుతోంది. కాబట్టి, వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా ప్రభుత్వం పెట్టుబడులు, వినియోగాన్ని ప్రోత్సహించాలనుకుంటోంది. రుణాలు, హోమ్ లోన్ల ఇఓఎ తగ్గుతుంది. దీనివల్ల ప్రజల ఖర్చు చేసే సామర్థ్యం పెరుగుతుంది. విదేశీ పెట్టుబడిదారులు మళ్ళీ అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల వైపు మొగ్గు చూపవచ్చు, దీనివల్ల స్టాక్ మార్కెట్లో వృద్ధి ఉండవచ్చు. బంగారం-చమురు వంటి వస్తువుల ధరలలో హెచ్చుతగ్గులు ఉండవచ్చు. ఉద్యోగ సృష్టి మందగించడం, పని గంటలు తగ్గడం, నల్లజాతి కార్మికుల్లో నిరుద్యోగం పెరగడంపై పెరుగుతున్న ఆందోళనల వేళ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాయిటర్స్ పేర్కొంది. ఈ హెచ్చరిక సంకేతాలతో నిర్ణయం తీసుకున్నట్టు ఫెడరల్ రిజర్వ్ చైర్ జెరోమ్ పావెల్ అన్నారు. "ప్రమాదరహిత మార్గాలు లేవు . ఏమి చేయాలో చాలా స్పష్టంగా లేదు" అని పావెల్ వ్యాఖ్యానించారు, ఫెడ్ గరిష్ట ఉపాధి లక్ష్యంతో ద్రవ్యోల్బణ నియంత్రణను సమతుల్యం చేయాలి అని పేర్కొన్నారు. నిరుద్యోగ రేటును స్థిరంగా ఉంచడానికి అవసరమైన స్థాయి కంటే నియామక వేగం పడిపోయిందని పావెల్ అంగీకరించారు. పరిమిత నియామకాలు, తొలగింపులలో స్వల్ప పెరుగుదలతో కలిపి, నిరుద్యోగం త్వరగా మరింత పెరుగుతుందని హెచ్చరించారు. "మైనారిటీ నిరుద్యోగం పెరుగుతుండటాన్ని చూస్తున్నారు. మొత్తం మీద తక్కువ జీతాల ఉద్యోగ సృష్టితో పాటు, మార్జిన్‌లో, కార్మిక మార్కెట్ బలహీనపడుతోందని తెలుస్తోంది. ఇకపై అది మృదువుగా ఉండాల్సిన అవసరం లేదు," అని ఆయన అన్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న




రేటు తగ్గింపు, ఆర్థిక వ్యవస్థ వృద్ధిని ప్రోత్సహించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రేట్లను మరింత తగ్గించడానికి మార్గం సుగమం చేస్తుందని విశ్లేషకులు గురువారం తెలిపారు. బెంచ్‌మార్క్ వడ్డీ రేటును 4 శాతం నుంచి 4.25 శాతం శ్రేణికి తీసుకువచ్చే కోతను ప్రకటిస్తూ, ఈ సంవత్సరం మరో రెండు కోతలు ఉండవచ్చని ఫెడ్ సూచించింది. వడ్డీ రేటు తగ్గింపు, స్వల్పకాలిక మెచ్యూరిటీల కోసం ప్రభుత్వ సెక్యూరిటీల జారీని సమతుల్యం చేయడం ద్వారా కంపెనీలు, సాధారణంగా ఆర్థిక వ్యవస్థకు రుణ ఖర్చులు తగ్గించడం ద్వారా ఆశించిన ప్రభావాన్ని పొందవచ్చని ఎనిటతిజీఃనీనిటబ.ఇనీఎ సహ వ్యవస్థాపకుడు విశాల్ గోయెంకా అన్నారు. "ఈ ఆర్థిక సంవత్సరంలో మరిన్ని రేటు కోతల అంచనాతో బాండ్లలో పెట్టుబడి పెట్టడానికి మంచి సమయం" అని ఆయన పేర్కొన్నారు. మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్‌లో గ్లోబల్ ఈక్విటీస్ హెడ్ అరిందం మండల్ ప్రకారం, ఈూఓఅ చర్య 25 బేసిస్ పాయింట్ల కోతతో అంచనాలకు అనుగుణంగా ఉంది, అవసరమైతే మిగిలిన సంవత్సరంలో మరో 2 కోతలను సూచిస్తుంది. ఈ సంవత్సరం చివరి నాటికి నిరుద్యోగిత రేటు 4.5 శాతానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నందున ఉద్యోగాల సంఖ్య కీలకం. సుంకాల కారణంగా ధరలు స్వల్పకాలంలో పెరుగుతాయని మాత్రమే కాకుండా, ద్రవ్యోల్బణం 2 శాతం కంటే ఎక్కువగా ఉంటుందని వారు అంచనా వేస్తున్నందున ద్రవ్యోల్బణం ఆధారిత వ్యాఖ్యానం ఆసక్తికరంగా ఉంది, ఇది 2027 వరకు ఫెడ్ లక్ష్య ద్రవ్యోల్బణం. ఇది 7 సంవత్సరాల వరుస ద్రవ్యోల్బణం లక్ష్యం కంటే ఎక్కువగా ఉంటుందని సూచిస్తుంది" అని ఆయన వివరించారు.

# గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీలు

## కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించడానికి కుట్ర పన్నుతోంది

## మాజీ మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట సెప్టెంబర్ 19,,(**భారతశక్తి ప్రతినిధి**)
చిలకలూరిపేటలోని తన నివాసంలో మాజీ మంత్రి విడదల రజనీ మీడియాతో మాట్లాడారు. ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల ఆరోగ్య భద్రత కోసం తీసుకువచ్చిన మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలని ప్రస్తుత ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు.''గతంలో జగనన్న ప్రభుత్వం 8,500 కోట్ల వ్యయంతో, మూడు దశల్లో 17 గవర్నమెంట్ మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ఐదు కాలేజీలు ప్రారంభమయ్యాయి, మరో ఐదు ప్రారంభానికి



సిద్ధంగా ఉన్నాయి. మిగిలిన ఏడు కాలేజీల నిర్మాణం కూడా శరవేగంగా జరుగుతోంది. జిల్లాల వారీగా ఈ కాలేజీలను ఏర్పాటు చేయడం వల్ల పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి" అని రజిని అన్నారు.

ప్రైవేటీకరణ ముసుగులో టెండర్లు"ప్రస్తుత కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలని పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్)పేరుతోప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తోంది. ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా, ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పాలని టెండర్లు పిలుస్తున్నారు. ఇది పూర్తిగా ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకం" అని ఆమె మండిపడ్డారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్సీపీ ప్రజల గొంతుకగా పోరాడుతుందని రజిని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయాలను నిరసించండిపిడుగురాళ్లలోని మెడికల్ కాలేజీని ఉదాహరణగా చూపిస్తూ రజిని మాట్లాడుతూ, "ఈ కాలేజీ కోసం జగనన్న ప్రభుత్వం 500 కోట్లు ఖర్చు చేసి సుమారు 50 ఎకరాల భూమిని కేటాయించింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఇలాంటి ప్రాజెక్టులను ప్రైవేటు వారికి అప్పగించి పేదలకు దూరం చేయాలని చూస్తోందని అన్నారు..

# దిగొస్తున్న అమెరికా...

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19,
అత్యధిక సుంకాల తర్వాత భారత్, అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఇండియాపై అమెరికా 50 శాతం సుంకాలు విధించిన తర్వాత ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మధ్య దూరం కాస్త పెరిగిందనే చెప్పాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ప్రశంసిస్తూ డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ తనకు చాలా క్లోజ్ అంటూ పేర్కొన్నారు. సెప్టెంబర్ 17న మోదీ పుట్టిన రోజు సందర్భంగా మోదీకి ఫోన్ చేసిన మాట్లాడినట్లు ట్రంప్ వెల్లడించారు. "నేను ఇండియాకి, మోదీకి చాలా క్లోజ్. మొన్న మోదీతో మాట్లాడాను. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాను. మాకు చాలా మంచి సంబంధం ఉంది" అని ట్రంప్ పేర్కొన్నారు. ఇప్పటికే సుంకాల ఉద్రిక్తతలను పరిష్కరించే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి భారత్, అమెరికా చర్చలు జరుపుతున్నాయి. నవంబర్ 30 తర్వాత వాషింగ్టన్ 25 శాతం జరిమానా సుంకాలను ఉపసంహరించుకోవచ్చని ప్రధాన ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్ అన్నారు. ట్రంప్ తాజా వ్యాఖ్యలు గతంలో ఆయన ఇండియా గురించి చేసిన ప్రకటనలకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయి. రష్యాతో చమురు వ్యాపారంపై ఇండియాపై ఆయన విమర్శలు చేస్తూనే ఉన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధానికి పుతిన్‌కు నిధులు సమకూర్చడంలో ఇండియా సహాయపడుతుందని ఆరోపించారు. ఇదే కారణంగా ఆయన భారత దిగుమతులపై అదనంగా 25 శాతం సుంకాలను విధించి, మొత్తం సుంకాలను 50 శాతానికి పెంచారు. కానీ, ఇప్పుడు రెండు దేశాల మధ్య వాణిజ్య చర్చలు తిరిగి ప్రారంభం కావడంతో పాటు ఇద్దరు నాయకుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంది. ట్రంప్ శుభాకాంక్షలకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రధాని మోదీ చర్చల గురించి ప్రస్తావిస్తూ "భారత్-అమెరికా సమగ్ర, ప్రపంచ భాగస్వామ్యాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని వెల్లడించారు.

# జగన్ డ్యామేజీ...టీడీపీకి మైలేజీ

విజయవాడ, సెప్టెంబర్ 19,,(**భారతశక్తి ప్రతినిధి**)
వైసీపీ అధినేత జగన్ మౌనంగా ఉండటం మంచిదేమో.. ఎందుకంటే ఏ సమస్యపై స్పందించినా వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దానిపై స్పందిస్తున్నారు. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీ విపక్ష పార్టీలు చేసే విమర్శలు పెద్దగా కేర్ చేయదు. గతంలో చంద్రబాబు, జగన్ లు ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలోనూ అదే చేసేవారు. విపక్ష విమర్శలను లెక్కపెట్టేవారు కాదు. అది విపక్షానికి ప్లస్ గా మారేది. అధికారంలో ఉన్న పార్టీకి మైనస్ అయ్యేది. కానీ ప్రస్తుతం చంద్రబాబు నాయుడు విపక్ష వైసీపీ లేవనెత్తిన సమస్యలను



వెంటనే పరిష్కరించేందుకు తగిన నిర్ణయం తీసుకోవడమే కాకుండా వెనువెంటనే ఆదేశాలు జారీ చేస్తుండటంతో వైసీపీకి రావాల్సిన మైలేజీ రాకుండా పోతుంది. ఉదాహరణకు పొగాకు రైతులకు గిట్టుబాటు ధర లేదంటూ జగన్ విమర్శించి గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లారు. వెంటనే కేంద్రమంత్రిని పిలిపించి పొగాకు బోర్డు తో మాట్లాడి ధరను కొంత పెంచేలా చేశారు. ఇక చిత్తూరు మామిడి విషయంలోనూ అదే జరిగింది. అలాగే పొగాకుకు తగిన గిట్టుబాటు ధరలేదని పొదిలికి జగన్ వెళితే పొగాకుకు కూడా అప్పటి వరకూ వస్తున్న దానికంటే కొంత మొత్తాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. మామిడిపండ్ల రైతులను పరామర్శించడానికి బంగారుపాళ్యం జగన్ వెళ్లడానికి ముందే ధరలు పెంచేశారు చంద్రబాబు. ఇలా అన్ని రకాలుగా రైతుల విషయంలో జగన్ అక్కడకు వెళ్లి పరామర్శ కు దిగక ముందే చంద్రబాబు చర్యలు తీసుకుంటుండటంతో భారీగా రావాల్సిన మైలేజీ రాకుండా పోతుంది. వెనువెంటనే యూరియా తగ్గించి వాడితే బస్తాకు తమ ప్రభుత్వం ఎనిమిది వందల రూపాయలు ఇస్తామని ప్రకటించి చంద్రబాబు నాయుడు వైసీపీని డిఫెన్స్ లో నెట్టేశారు. ఇక దీంతో వైసీపీ ప్రభుత్వ మెడికల్ కళాశాలవైపునకు మళ్లింది. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటు పరం చేయవద్దని ఆందోళనలకు దిగాలని వైసీపీ నిర్ణయించింది. అయితే సామాన్య ప్రజలకు ఈ అంశంతో నేరుగా కనెక్షన్ లేకపోవడంతో తాము పీపీపీ పద్ధతిలోనే వెళుతున్నామని చంద్రబాబు ప్రకటించారు. ఇలా వైసీపీ అధినేత జగన్ ఏ అంశాన్ని భుజానకెత్తుకున్నా ఆలోపే రివర్స్ లో చంద్రబాబు తనకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో వైసీపీకి రావాల్సిన మైలేజీ రావడం లేదన్న చర్చ వైసీపీలో ఎక్కువగా జరుగుతుంది.

# సిద్దిపేటకు బై పాస్...



మెదక్, సెప్టెంబర్ 19, (,(**భారతశక్తి ప్రతినిధి**)
మెదక్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య అనేది రోజురోజుకూ పెరిగిపోతోంది. రెండు జాతీయ రహదారులు పట్టణం గుండా వెళ్తుండటం.. బైపాస్ రోడ్డు లేకపోవడంతో స్థానిక ప్రజలతో పాటు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీని కారణంగా ట్రాఫిక్ రద్దీ పెరగడమే కాకుండా.. ప్రమాదాలు కూడా ఎక్కువ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జిల్లా వాసులకు శుభవార్త చెప్పింది. బైపాస్ రహదారి నిర్మాణం కోసం సమగ్ర నివేదిక సిద్ధం చేసేందుకు బిడ్లు ఆహ్వానించింది. దీంతో త్వరలో ఈ సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉంది.మెదక్ పట్టణం గుండా రెండు జాతీయ రహదారులు (నేషనల్ హైవేలు) దూసుకుపోతున్నప్పటికీ.. ఇప్పటికీ బైపాస్ లేకపోవడం స్థానికులకు, వాహనదారులకు పెద్ద సవాల్‌గా మారింది. ప్రతిరోజూ వేలాది వాహనాలు ఒకే దారిని వాడుతుండటంతో ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా పెరిగింది. దీనితో పాటు ప్రమాదాలు పెరిగి, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది.బైపాస్ రహదారి అవసరాన్ని గుర్తించి... ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం సమగ్ర నివేదిక (డీపీఆర్) సిద్ధం చేసేందుకు బిడ్లు ఆహ్వానించింది. ఇది అమల్లోకి వస్తే.. నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గి, వాహనదారుల ప్రయాణం సులభమవుతుంది. మెదక్ పట్టణానికి బైపాస్ అవసరం కొత్త విషయం కాదు. 15 ఏళ్ల క్రితమే ప్రతిపాదనలు పంపినప్పటికీ.. ఇప్పటివరకు ఆచరణలోకి రాలేదు. 2014లో సర్వే చేసినా.. పనులు ముందుకు జరగలేదు.ప్రస్తుతం గండిమైసమ్మ నుంచి మెదక్ వరకు 765డి నేషనల్ హైవే పూర్తయింది. మెదక్ మీదుగా కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి వరకు పనులు జరుగుతున్నాయి. అయితే సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల శివారు నుంచి కొల్చారం వరకు అటవీప్రాంతం కారణంగా విస్తరణ ఆగిపోయింది. ఈ నేపథ్యంలోనే బైపాస్ నిర్మాణం అవసరమని కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ డీపీఆర్ ద్వారా తేల్చనుంది. మక్తభూపతిపూర్ నుంచి నర్సిఖేడ్ శివారు మీదుగా తీన్ నంబర్ చౌరస్తా వరకు పూర్వం ప్రతిపాదించిన మార్గాన్నే తీసుకుంటారా, లేక కొత్త మార్గాన్ని ఎంచుకుంటారా అన్నది నివేదికలో స్పష్టమవుతుంది.మెదక్ జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత.. రాకపోకలు మరింత పెరిగాయి. సిద్దిపేట, కామారెడ్డి, సంగారెడ్డి, హైదరాబాద్ దిశగా వెళ్లే వాహనాలు అన్నీ ఒకే రహదారిపై నడుస్తుండటంతో రద్దీ తగ్గించడం కష్టంగా మారింది. రాందాస్ చౌరస్తా మీదుగా వాహనాల రద్దీ ఎక్కువ కావడం వల్ల ఎప్పటికప్పుడు సిగ్నల్ ట్రాఫిక్ ఆగిపోతోంది. అత్యవసర సమయంలో రోడ్డు ప్రమాదాలు లేదా వాహనాలు చెడిపోతే ట్రాఫిక్ పూర్తిగా స్తంభిస్తోంది.మెదక్ పట్టణ జనాభా 70 వేలకుపైగా ఉంది. రోజుకు సుమారు 10 వేల వాహనాలు పట్టణంలోనుండి ప్రయాణిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో బైపాస్ రహదారి నిర్మాణం అత్యవసరమని ప్రజలు భావిస్తున్నారు. బై పాస్ రోడ్డు త్వరగా పూర్తి అయితే.. స్థానికులకు ఊరట లభించడంతో పాటు వాణిజ్య, రవాణా రంగాలకు ఊతమివ్వనుంది.
==============

# సిటీలో మరో స్కైవాక్...



హైదరాబాద్ సెప్టెంబర్ 19,, ,(**భారతశక్తి ప్రతినిధి**)
హైదరాబాద్ నగరంలో పాదచారుల భద్రత, రవాణా సౌలభ్యం కోసం మరిన్ని స్కైవాక్‌లను నిర్మించడానికి హెచ్ఎండీఏ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇప్పటికే ఉప్పల్‌లో స్కైవాక్ అందుబాటులోకి రాగా.. మెహిదీపట్నం స్కైవాక్ త్వరలోనే ప్రారంభం కానుంది. ఇదే స్ఫూర్తితో కూకట్‌పల్లి జేఎన్‌టీయూ జంక్షన్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసరాల్లోనూ కొత్త ప్రాజెక్టులకు హెచ్ఎండీఏ శ్రీకారం చుట్టబోతోంది.హైదరాబాద్ నగరంలో తొలిసారిగా ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ఉప్పల్ రింగ్‌రోడ్ వద్ద అత్యాధునిక స్కైవాక్‌ను నిర్మించారు. 660 మీటర్ల పొడవుతో, రూ.25 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన ఈ స్కైవాక్ పాదచారులకు రోడ్డు దాటడానికి మాత్రమే కాకుండా, సాయంత్రం వేళల్లో ప్రజల సందర్శనా కేంద్రంగా కూడా మారింది. ఉప్పల్ స్కైవాక్ సక్సెస్ కావటంతో.. హెచ్ఎండీఏ మెహిదీపట్నంలో 380 మీటర్ల పొడవైన స్కైవాక్‌ను రూ.34.86 కోట్ల వ్యయంతో నిర్మిస్తోంది. డిఫెన్స్ భూముల సమస్యల కారణంగా ఈ ప్రాజెక్ట్ కొంత ఆలస్యమైనప్పటికీ.. దాని నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది.

మెహిదీపట్నంలో రోజూ లక్షలాది మంది ప్రయాణికులు, వాహనదారులు, పాదచారులు రద్దీగా ఉంటారు. ఈ స్కైవాక్ అందుబాటులోకి వస్తే పాదచారుల ఇబ్బందులు తొలగి, వారికి సురక్షితమైన ప్రయాణం సాధ్యమవుతుంది.నగరంలో అత్యంత రద్దీగా ఉండే కూకట్‌పల్లి జేఎన్‌టీయూ జంక్షన్ వద్ద పాదచారుల ఇబ్బందులను గమనించిన హెచ్ఎండీఏ.. ఇక్కడ కూడా స్కైవాక్‌ను నిర్మించాలని నిర్ణయించింది.

ఈ కొత్త స్కైవాక్ జేఎన్‌టీయూ మెట్రో స్టేషన్ నుంచి లులు మాల్ వరకు సుమారు 600 మీటర్ల పొడవుతో నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను పీపీపీ పద్ధతిలో చేపట్టాలా లేక నేరుగా హెచ్ఎండీఏ ద్వారానే నిర్మించాలా అనే విషయాలపై అధికారులు ప్రస్తుతం అధ్యయనం చేస్తున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ను సిద్ధం చేసి, నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు.హైదరాబాద్‌లో ఉన్న మరో కీలకమైన రవాణా కేంద్రం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్. ఇక్కడ కూడా భారీ స్కైవాక్‌ను నిర్మించేందుకు హెచ్ఎండీఏ సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రాజెక్ట్‌లు పూర్తయితే హైదరాబాద్‌లో పాదచారుల భద్రత గణనీయంగా మెరుగుపడుతుంది. ఈ స్కైవాక్‌లు కేవలం రోడ్డు దాటడానికి మాత్రమే కాకుండా, నగర జీవనంలో అంతర్భాగంగా నిలిచిపోతాయి.

# చిక్కడు..దొరకడు.. శ్రీనివాసుడు

తిరుపతి, సెప్టెంబర్ 19,,(**భారతశక్తి ప్రతినిధి**)
ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జనసేన పోటీ చేసి గెలిచిన ఏకైక అసెంబ్లీ సీటు తిరుపతి. ఆరణి శ్రీనివాసులు ఇక్కడి నుంచి ఎమ్మెల్యే అయ్యారు. ఉమ్మడి జిల్లాలో పోటీ చేసింది ఒకే సీటు అయినా?ఎన్నికల టైంలో? ఆ గెలుపు సౌండ్ మాత్రం రాయలసీమ మొత్తంలో ప్రతిధ్వనించింది. చివరి నిమిషంలో సీటు దక్కినా? 60వేలకు పైగా భారీ మెజారిటీతో ఆరణి విజయం సొంతం చేసుకోవడం గురించి అప్పట్లో బాగా మాట్లాడుకున్నారు. ఎన్నికలకు ముందు వరకు వైసీపీ ఎమ్మెల్యే గా ఉన్న శ్రీనివాస్‌కు సీటు ఇవ్వడాన్ని తిరుపతి టిడిపి, జనసేన నేతలు తీవ్రంగా వ్యతిరేకించినా.. పవన్ కళ్యాణ్ మాత్రం ఆయనవైపే మొగ్గారు. సరే? పెద్దోళ్ళు నిర్ణయం తీసుకున్నారు, ఇక చేసేదేముందనుకుంటూ? అంతా కలిసి పని చేయడంతో భారీ మెజార్టీ సాధ్యమైందన్నది స్థానికంగా ఉన్న అభిప్రాయం. ఇక గెలిచాక? చాలామంది ఎమ్మెల్యేల్లాగే? ఆరణి కుటుంబ సభ్యులు కూడా సీన్‌లోకి ఎంటరైపోయారు. ఆగడాలు శృతిమించుతున్నాయన్న ఫిర్యాదులు వెల్లువెత్తడంతో?. డైరెక్ట్‌గా పవన్‌కళ్యాణ్ జోక్యం చేసుకుని ఎమ్మెల్యేకి క్లాస్ పీకినట్టు చెప్పుకున్నారు. అది నిజమేనా అన్నట్టు కొన్నాళ్ళుగా?. ఆరోపణల పరంపర తగ్గిపోయింది. ఆరణి కూడా తిరుపతి నగర అభివృద్ధి మీదే దృష్టి పెట్టారన్న మాటలు వినిపిస్తున్నాయి. అంతవరకు బాగానే ఉందని అనుకుంటున్నా?. ఈ మధ్యకాలంలో మాత్రం ఆయన వ్యవహారం గురించి కూటమి నేతల్లో కొత్త చర్చ జరుగుతోందట. ఎమ్మెల్యే కేవలం శంకుస్థాపనలు, సమస్యల పరిష్కారం అంటూ తిరుగుతున్నారు తప్ప? రాజకీయంగా ఏ మాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదని, అది వైసీపీకి అలుసుగా మారుతోందని మాట్లాడుకుంటున్నట్టు తెలిసిందఎమ్మెల్యేకి ఇప్పటికీ సొంత పార్టీలోని కొందరితో పాటు? టీడీపీ నాయకులతో కూడా గ్యాప్ ఉన్నట్టు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అయినాసరే? ఆ గ్యాప్‌ని తగ్గించుకునేందుకు ఆరణి వైపు నుంచి చొరవలేదని కూటమి నాయకులు అసహనంగా ఉన్నారట. పైగా? నియోజకవర్గంలో మారుతున్న తాజా రాజకీయ పరిస్థితుల్లో ఆయన మౌనం ఎందుకంటూ కూటమి కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నట్టు తెలుస్తోంది. ఓవైపు తిరుపతి వైసీపీ లీడర్స్ చెలరేగుతున్నా? ఇక్కడ ఆరణి శ్రీనివాస్ వైపు నుంచి మాత్రం నో రియాక్షన్ అంటూ స్థానిక నాయకులు కొందరు జనసేన అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్టు సమాచారం. ముఖ్యంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను, టీడీపీని టార్గెట్ చేసుకుంటూ టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేస్తున్న విమర్శలకు ఆశించిన స్థాయిలో కాదు కదా? అసలు ఎదుర్కొనే కనీస ప్రయత్నం కూడా ఎమ్మెల్యే వైపు నుంచి జరగడం లేదని రగిలిపోతున్నారట జనసైనికులు. భూమన కరుణాకర్ రెడ్డి గోశాల సహా?. తిరుమల టార్గెట్‌గా పలు వివాదాలను తెరపై తెస్తూ? రోజుకో ప్రెస్ మీట్‌తో ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని, మొత్తం ప్రభుత్వాన్నే ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తుంటే? స్థానిక ఎమ్మెల్యేగా ఉంటూ? ఆరణి శ్రీనివాస్ ఎందుకు కౌంటర్ చేయలేకపోతున్నారని సోషల్ మీడియా వేదికగా ఓ రేంజ్ లో ఆడేసుకుంటున్నారట జనసేన కార్యకర్తలు. నగర అభివృద్ధి అంటూ ఎమ్మెల్యే తిరగడం వందకు వంద శాతం కరెక్టేగానీ?అదే సమయంలో ప్రత్యర్థులు ప్రభుత్వాన్ని డ్యామేజ్ చేస్తుంటే? చూస్తూ ఊరుకోవడం కూడా కరెక్ట్‌కాదు కదా అన్న మాటలు వినిపిస్తున్నాయి కూటమి నాయకుల నుంచి. తాజాగా భూమన ఓ విగ్రహ వివాదాన్ని తెరపైకి తెచ్చి సనాతన ధర్మ యోధుడు పవన్ కళ్యాణ్ ఎక్కడ అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు? అదే స్థాయిలో ప్రభుత్వాన్ని, సీఎం చంద్రబాబును టార్గెట్ చేశారాయన. అది రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్..ప్రతిపక్షం తప్పుడు ప్రచారం చేస్తోందనిఖండించాల్సిన ఎమ్మెల్యే.. ఆ బాధ్యత ఎందుకు తీసుకోలేదని ప్రశ్నిస్తున్నారట జనసైనికులు. స్థానిక టిడిపి నేతలు కొందరు భూమన తీరును ఖండించారు తప్ప ఎమ్మెల్యే మాత్రం? నాకేం తెలియదు అన్నట్టు ఉండటంపై జనసేన పెద్దలు కూడా అసహనంగా ఉన్నట్టు తెలుస్తోంది. రాయలసీమలో గెలిచిన ఏకైక బలిజ సామాజి వర్గానికి చెందిన ఎమ్మెల్యే ఆరణి. ఆయన రికార్డ్ మెజార్టీతో గెలిచినప్పుడు వినిపించిన సౌండ్ ఇప్పుడేమైందంటూ? సెటైర్స్ వేస్తున్నారు కూటమి నాయకులు. తాను తిరుమలకు కూడా ఎమ్మెల్యేని అన్న సంగతిని ఆయన మర్చిపోయారా? లేక వైసీపీలో ఉన్నప్పటి పాత పరిచయాలు గుర్తుకువచ్చి ఇప్పుడు నోరు పెగలడం లేదా అంటూ ఘాటుగా రియాక్ట్ అవుతున్నారు తిరుపతి జ
నసైనికులు. ఇదే సమయంలో మరో వాదనా వినిపిస్తోంది. మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పనీపాటా లేకుండా రోజుకొక ప్రెస్ మీట్ పెట్టి తిరుమల కొండ లక్ష్యంగా ఏదో ఒక అసత్య ప్రచారం చేస్తుంటారని, ఆయన చేసే టైంపాస్ పాలిటిక్స్‌కు ప్రతిరోజు నేను రియాక్ట్ అవ్వాల్సిన అవసరం లేదన్న అభిప్రాయంతో ఆరణి ఉన్నారంటూ వెనకేసుకొస్తున్నారు ఆయన సన్నిహితులు. కానీ? ప్రతిదానికీ రియాక్ట్ అవకున్నా? తీవ్ర స్థాయి ఆరోపణలు వచ్చి, పార్టీకి, ప్రభుత్వానికి పెద్ద డ్యామేజ్ జరుగుతున్నప్పుడు, మత పరంగా సున్నితమైన వ్యవహారాల్లో కూడా జోక్యం చేసుకోకుంటే? ఇక ఎమ్మెల్యే ఉండి కూడా ఏం లాభం అన్నది తిరుపతి కూటమి నేతల క్వశ్చన్.
===========

# వరంగల్ కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు

వరంగల్, సెప్టెంబర్ 19, ,(**భారతశక్తి ప్రతినిధి**)
వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో మళ్లీ రచ్చ మొదలైంది. ఆధిపత్య పోరు మరోసారి బయటపడింది. భద్రకాళి అమ్మవారి ఆలయ పాలకమండలి ఏర్పాటు మంత్రి కొండా సురేఖకు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి మధ్య అగ్గి రేపింది. అమ్మవారి ఆలయం పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ఉన్న క్రమంలో? అక్కడి కార్యకర్తలు పదవుల మీద ఆశలు పెట్టుకున్నారు. ఇదే సమయంలో దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న కొండా సురేఖ అనుచరులు సైతం లైన్‌లోకి వచ్చారు. దీంతో? మొత్తం 16 మంది ఉన్న కమిటీలో ఏడుగురు సభ్యులను సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈస్ట్ నుంచి నియమించారు. ఇక నాయిని ప్రాతినిధ్యం వహిస్తున్న వెస్ట్ నుంచి ఐదుగురికే చోటు దక్కింది. మిగిన ఇద్దరిలో అమ్మవారి ఆలయం ప్రధాన పూజారి.. ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు ఉంటారు. ఇదే ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి కోపం తెప్పించిందట. వాస్తవానికి ఆలయం ఉన్న వెస్ట్ నియోజకవర్గానికే ఏడు పదవులు ఇవ్వాలనుకున్నారట. అలా కాకుండా ఈస్ట్‌కు ప్రాధాన్యం ఇవ్వడం, లోకల్ ఎమ్మెల్యేగా?. కనీసం తనను సంప్రదించకుండా మంత్రి కొండా సురేఖ కమిటీ సభ్యుల్ని ఎలా నియమిస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారాయన. తాను ఏం చేసినా నడుస్తుందని కొండా అనుకుంటే కుదరదని కూడా ఫైరైపోయారాయన. దేవాదాయశాఖకు మంత్రి అయినంత మాత్రానా ఏదైనా చేయొచ్చా..? అని నిలదీశారు.అయితే? ఈ కామెంట్స్ మీద సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు కొండా సురేఖ. నాయిని రాజేందర్ రెడ్డి అదృష్టం కొద్దీ గెలిచిన ఎమ్మెల్యే అని అన్నారు. ఆయన గురించి కామెంట్ చేయడం అనవసరం అంటూనే? దేవాదాయశాఖ మంత్రిగా ఇద్దరికి పదవులు ఇచ్చే స్వేచ్ఛ నాకు లేదా అని ప్రశ్నించారు. వాళ్ళు పేర్లు ఇవ్వరు, ధర్మకర్తల మండలిని ఫైనల్ చేయనివ్వరు అని మండిపడ్డారు. అందుకు నాయిని కూడా తగ్గేదేలే అంటూ? ఎవరి పరిధిలో వారు వ్యవహరిస్తే మంచిదని మంత్రిని హెచ్చరించారు. నేను కూడా నాలుగు పార్టీలు మారి ఉంటే నాలుగు సార్లు ఎమ్మెల్యే అయ్యే వాడినేమోనంటూ సెటైర్లు వేశారు. మంత్రి హోదాలో ఉన్నప్పుడు నియోజకవర్గంలోని అందర్నీ కలుపుకొని వెళ్ళాలిగానీ? ఇలా గిల్లికజ్జాలు కరెక్ట్ కాదంటూ రియాక్ట్ అయ్యారు నాయిని. మంత్రి వైఖరి మీద పీసీసీ చీఫ్‌కు ఫిర్యాదు చేసినట్టు చెప్పుకొచ్చారాయన. మొదట్నుంచి పార్టీలో ఉన్నవాళ్ళ మీద నాలుగు పార్టీలు తిరిగి వచ్చిన వాళ్ళ పెత్తనం ఏంటంటూ ఘాటుగా రియాక్ట్ అయ్యారు ఎమ్మెల్యే. ఇక లాభం లేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గరే ఈసారి విషయం తేల్చుకుంటానని రాజేందర్‌రెడ్డి తన అనుచరులతో అంటున్నట్టు తెలిసింది.అంతకు ముందు కూడా?. భద్రకాళి అమ్మవారికి బోనాల సమర్పణ ప్రతిపాదన విషయంలో మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాయిని మధ్య విభేదాలు తీవ్రమయ్యాయి. వందల ఏళ్ళ నుంచి ఇక్కడ బోనాల సంప్రదాయం లేదని, అలాంటిది మంత్రి కొత్తగా ప్రతిపాదిస్తూ? సాంప్రదాయాన్ని మంటగలుపుతున్నారంటూ?ఎమ్మెల్యేతో పాటు ఆలయ పూజారులు, భక్తులు తీవ్రంగా వ్యతిరేకించడంతో సురేఖ వెనక్కి తగ్గారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నామినేటెడ్ పోస్టుల భర్తీ, పార్టీ పదవుల భర్తీ విషయంలో ఇరువర్గాల మధ్య పోరు కొనసాగుతూనే ఉంది. ఇక మంత్రి సురేఖ వ్యవహారశైలిపై అధికార పార్టీలోని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, కేఆర్ నాగరాజు, కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కూడా ఫైరవుతున్నారు. ఈ




# అపార్ట్మెంట్ వాసులకు తెల్లవార్లు నిద్ర లేకుండా చేసిన అగంతకుడు

విజయవాడ సెప్టెంబర్ 19, ,(**భారతశక్తి ప్రతినిధి**)
విజయవాడ రూరల్ జక్కంపూడి గ్రామ సమీపంలోని కేఎన్ అపార్ట్ మెంట్ లో ఒక ఆగంతకుడు అర్ధరాత్రి చొరబడ్డాడు. చెడ్డి వేసుకొని అనుమానాస్పదంగా దొంగతనానికి రావటం తో అపార్ట్మెంట్ వాసులు బెంబేలు ఎత్తారు. అగంతకుడిని పట్టుకొని టూ టౌన్ పోలీసులకు అప్పగించారు. శుక్రవారం తెల్లవారి స్టేషన్ కు వెళ్ళి చూస్తే సదరు వ్యక్తి మాయం అయ్యాడు. దాంతో అపార్ట్మెంట్ వాసులు కంగుతున్నారు. ,అర్ధరాత్రి పోలీసులకు అగంతుకుడిని అప్పగించే సమయంలో ఆగంతకుడు వారిని బెదిరించాడు.దీంతో మళ్ళీ తమ అపార్ట్మెంట్ వద్దకు వచ్చి దాడి చేస్తాడేమో అని భావించి అపార్ట్మెంట్ వాసులు కంగారుపడ్డారు. తిరిగి స్టేషన్ నుండి జక్కంపూడి వస్తున్న క్రమంలో అర్ధరాత్రి అపార్ట్మెంట్లో చోరీకి వచ్చిన అగంతకుడు తారసపడ్డాడు. వెంటనే అతనిని బంధించి టూ టౌన్ పోలీస్ స్టేషన్ను పోలీసులు పట్టించుకోకపోవడంతో సిపి ఆఫీస్ వద్దకు అపార్ట్మెంట్ వాసులు తీసుకుపోయారు. . అక్కడినుండి టూ టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించి టూ టౌన్ కొత్తపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఘటనలను లైట్ గా తీసుకున్న టూ టౌన్ కొత్తపేట పోలీసులపై బాధితులు , ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# నేతలకు పండుగల భయం

అదిలాబాద్, సెప్టెంబర్ 19, ,(**భారతశక్తి ప్రతినిధి**)
ఆదిలాబాద్ జిల్లాలో రాజకీయ నాయకులకు విచిత్రమైన సమస్య వచ్చి పడిందట. పండగ అన్న మాట వినిపిస్తే చాలు? నిద్రలో కూడా ఉలిక్కిపడి లేస్తున్నారట. ఎవరికి వారు పండగల్ని హాయిగా, జాలీగా, కుటుంబ సమేతంగా చేసుకుంటుంటే? వీళ్ళకు మాత్రం అదీఇదీ అని లేదు. ఏదో ఒకటి పండగ అన్న మాట వినిపిస్తే చాలు దిగాలుగా ఫేస్‌లు పెట్టేసి జేబులు తడుముకుంటున్నట్టు చెప్పుకుంటున్నారు. మరీ ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్లు ఆశిస్తున్న నేతలకే ఈ సమస్య ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తోంది. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ..కౌన్సిలర్? ఇలా పోస్ట్ ఏదైనాసరే? లోకల్ బరిలో నిలవాలనుకున్న నాయకులు జనం దృష్టిలో పడటం కోసం చాలా రోజుల నుంచి కాస్త చెయ్యి విసరడం మొదలు పెట్టారట. మొదట్లో ఇది బాగానే ఉన్నా అంతా ఆహో ఓహో అన్నా ఎన్నికలు ఆలస్యం అయ్యే కొద్దీ? ఉన్నది ఖర్చయిపోతూ రేపు ఎలక్షన్స్ ఖర్చులు ఎలాగన్న టెన్షన్ కూడా కొందరిలో మొదలైందంటున్నారు. ముందు అలవాటు చేసి ఇప్పుడు మానేస్తే రేపు పోలింగ్ బూత్‌లో తేడా కొడుతుందని, అలాగని ప్రతి పండక్కి జనం కోసం ఖర్చు పెట్టాలంటే తడిసి మోపెడవుతోందని సణుక్కుంటున్నట్టు సమాచారం. వీటన్నిటికీ మించి రాబోయేది దసరా పండగ. మందు, ముక్క, ఆ లెక్కే వేరుగా ఉంటుంది.చాలా ఏరియాల్లో. దాంతో దసరా అన్న మాట వింటేనే తడిసిపోతోందట జిల్లాలోని స్థానిక నాయకులకు. దాదాపు ఏడాదిన్నర నుంచి అవిగో ఎన్నికలు, ఇవిగో ఎన్నికలంటూ ప్రచారం జరగడం, నాయకులు అలర్టయిపోయి జేబులో చేతులు పెట్టడం, తర్వాత తూచ్ ఎలక్షన్స్ ఇప్పుడు కాదు అడం షరా మామూలు కావడంతో నాయకుల్లో కలవరం పెరుగుతున్నట్టు చెప్పుకుంటున్నారు. త్వరలోనే ఎన్నికలు జరుగుతాయి కదా అనుకుంటూ?నిరుడు వినాయక చవితికి అడిగిన వాళ్ళకు అడిగినట్టు మండపాల ఖర్చులు, అన్నదానాలు, విగ్రహాల కోసం చందాలు? ఇలా బాగా ఖర్చు చేశారు నేతలు. ఆ తర్వాత దసరా వచ్చింది. అప్పుడు మందు, మటన్, కొన్ని చోట్ల మహిళలకు చీరల పంపిణీలు కూడా జరిగాయి. ఇలా ప్రతిపండక్కి ఇచ్చుకుంటూ పోతున్నారు తప్ప ఎలక్షన్స్ మాత్రం జరగడం లేదు. అలా ఏడాది గడిచిపోయి తిరిగి వినాయకచవితి వచ్చింది. సేమ్ సీన్ రిపీట్. మళ్ళీ దసరా కూడా ముంచుకొస్తోంది. మళ్ళీ యువతను ఆకట్టుకునేందుకు విన్యాసాలు, మహిళలకైతే బతుకమ్మ కానుకలు? ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంత లిస్ట్. లక్షల్లో ఖర్చు కళ్ళ ముందు కనిపిస్తూ.. ఆశావహులకు నిద్ర పట్టడం లేదట. పోనీ ఇవ్వకుండా ఆపేద్దామంటే? నిరుడు ఇచ్చి ఇప్పుడు ఆపేస్తే? రేపు పోలింగ్ బూత్‌లో బోల్తాపడతామన్న భయంగా ఉందట. దీంతో కొందరైతే? ఫ్రస్ట్రేషన్‌లో ఆ స్థానిక సంస్థల ఎన్నికలేవో వెంటనే జరిపించొచ్చుకదా మాకు గొడవ వదిలిపోతుంది అంటూ ప్రభుత్వాన్ని తిట్టుకుంటున్నారట. తిర్యాణి మండలంలో ఓ నేత అడగ్గానే ఒక్కో వినాయక మండపానికి వేలకు వేలు ఇచ్చేశారట. మామూలుగా పిల్లికి బిచ్చమేసే అలవాటులేని వ్యక్తి అలా ఎందుకు చేశాడని ఆరా తీస్తే? సార్ జడ్పీటీసీ కానీ, ఎంపీపీ గానీ అవ్వాలని ఆశిస్తున్న తేలిందట.తాండూరు మండలంలో ఓ పార్టీ నుంచి జడ్పీటీసీ టిక్కెట్టు ఆశిస్తున్న నేత ఇప్పటికే పది లక్షల వరకు ఖర్చు చేసినట్టు సమాచారం. ప్రతి చోట ఇలాంటి బాపతు చాలామందే ఉన్నారు. మొన్ననే వినాయక చవితి పేరుతో చేతిచమురు వదిలించుకున్న వాళ్ళంతా ఇప్పుడు దసరా పండగ పేరు వింటేనే దడుసుకుంటున్నారట. ఓవైపు ఆల్రెడీ పాలిటిక్స్‌లో ఉన్నవాళ్ళ సంగతి అలా ఉంటే మరోవైపు కొత్తగా ఎంట్రీ ఇద్దామనుకుంటున్న వాళ్ళు మాత్రం అస్సలు తగ్గేదేలే అంటున్నట్టు తెలుస్తోంది. మంచిర్యాల జిల్లాలో ఓ ఉద్యోగి రాజకీయాల్లోకి వచ్చే ప్రయత్నాల్లో భాగంగా సేవా కార్యక్రమాలతో పాటు వినాయక మండపాల కోసం లక్షలు ఖర్చు పెట్టినట్టు చెప్పుకుంటున్నారు. అటు కొమురం భీం జిల్లాలో సైతం ఓ ప్రభుత్వ ఉద్యోగి కుటుంబం సేవ పేరుతో? జనం మీద ఎక్కడలేని ప్రేమ ఒలకబోస్తోందట. ఇలాంటి వాళ్ళంతా ఆశావహుల్ని టెన్షన్ పెడుతున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్నదంతా పండగల సీజనే కావడంతో.. నాయకులు బ్యాంక్ బేలన్స్ తలుచుకుని దిగులుపడుతున్నట్టు సమాచారం. ఫైనల్‌గా వీళ్ళందరిదీ ఒకటే మాట. ఆ లోకల్ బాడీస్ ఎలక్షన్స్ ఏవో త్వరగా పెట్టేయండయ్యా బాబూ? అని
==============================



భారత శక్తి

శనివారం, 20 సెప్టెంబర్ 2025

# ఎట్టకేలకు మౌనం వీడిన ధర్మాన

శ్రీకాకుళం, సెప్టెంబర్ 19,, ,(**భారతశక్తి ప్రతినిధి**)

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు మౌనం వీడారు. కూటమి ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ అయినట్లు సంకేతాలు పంపించారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ధర్మాన ప్రసాదరావు పెద్దగా కనిపించలేదు. పార్టీ కార్యక్రమాలకు సైతం హాజరు కావడం లేదు. దీంతో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ లో ఉన్నారా? లేదా? అన్న అనుమానం కూడా కలిగింది. ఒకానొక దశలో ఆయన తన కుమారుడి రాజకీయ భవిష్యత్తు కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతారని కూడా ప్రచారం నడిచింది. ముఖ్యంగా జనసేనలో చేరుతారని టాక్ నడిచింది. కానీ 15 నెలలు అవుతున్న ఆయన రాజకీయ నిర్ణయంలో ఎటువంటి సంచలనాలు నమోదు కాలేదు. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వచ్చారు ధర్మాన ప్రసాదరావు. ఈ తరుణంలో ఆయన మౌనం వీడారు. కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేశారు. దీంతో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతారని స్పష్టమైంది. ఉమ్మడి ఏపీ లోనే సీనియర్ మోస్ట్ లీడర్ ధర్మాన ప్రసాదరావు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం సేవలందించారు. యువజన కాంగ్రెస్ ద్వారా ఎంట్రీ ఇచ్చారు. తొలుత సర్పంచ్ గా, తరువాత ఎంపీపీగా, అటు తరువాత ఎమ్మెల్యేగా గెలిచి సుదీర్ఘకాలం మంత్రిగా కూడా వ్యవహరించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆయన ప్రధాన అనుచరుడిగా వ్యవహరించారు. 2004 నుంచి 2014 వరకు సుదీర్ఘకాలం మంత్రిగా ఉండేవారు. తండ్రి అకాల మరణంతో కాంగ్రెస్ పార్టీని వీడారు జగన్ మోహన్ రెడ్డి. ఆ సమయంలో జగన్ వైఖరిని వ్యతిరేకించారు ధర్మాన ప్రసాదరావు. ఒకానొక సమయంలో జగన్మోహన్ రెడ్డి పై తీవ్ర వ్యాఖ్యలు కూడా చేశారు. కానీ 2014లో రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంది. దీంతో జగన్మోహన్ రెడ్డి గత్యంతరం లేని స్థితిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014 ఎన్నికల కు ముందు వైసీపీలోచేరారు ధర్మాన ప్రసాదరావు. అప్పటికే ఆయన సోదరుడు కృష్ణదాస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ రోల్ ప్లే చేస్తూ వచ్చారు. అప్పటివరకు జగన్ వైఖరిని వ్యతిరేకించిన ధర్మాన ప్రసాదరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. ఆ ప్రభావం 2014 ఎన్నికల్లో పడింది. ధర్మాన సోదరులు ఇద్దరూ ఓడిపోయారు. అయితే ధర్మాన తన శక్తి యుక్తులను ఉపయోగించి 2019లో శ్రీకాకుళం జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేశారు. వైసీపీ అధికారంలోకి రావడంతో మంత్రి పదవి ఖాయమని అంచనా వేసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం ధర్మాన ప్రసాదరావు సోదరుడు కృష్ణ దాస్ కు మంత్రి పదవి ఇచ్చారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ధర్మాన ప్రసాదరావు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండిపోయారు.

విస్తరణలో చోటిచ్చేసరికి మళ్ళీ యాక్టివ్ అయ్యారు ధర్మాన ప్రసాదరావు. 2024 ఎన్నికల్లో తన రాజకీయ జీవితంలో ఎదురుకాని ఓటమి ధర్మాన ప్రసాదరావుకు ఎదురయ్యింది. టిడిపి అభ్యర్థిగా ఓ సామాన్య సర్పంచ్ బరిలో దిగగా.. 52 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు ధర్మాన ప్రసాదరావు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగితే తనకు భవిష్యత్తు ఉండదని భావించారు. తన కుమారుడికి రాజకీయ భవిష్యత్తు ఉండాలంటే జనసేనలో చేరడం ఉత్తమం అని భావించారు. ఒకానొక దశలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరుతారని.. రాజ్యసభ పదవి ఆఫర్ వచ్చిందని ప్రచారం నడిచింది. అయితే కూటమి పార్టీల నుంచి సానుకూలత లేకపోవడంతో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగేందుకు దాదాపు సిద్ధపడినట్లు ప్రచారం సాగుతోంది. తాజాగా కూటమి ప్రభుత్వంపై ధర్మాన విమర్శలు చూస్తుంటే ఆయన వైసీపీలో యాక్టివ్ అయినట్టు కనిపిస్తోంది. మరి చూడాలి ధర్మాన వ్యవహార శైలి మున్ముందు ఎలా ఉండబోతుందో..

# కేసీఆర్ చాణుక్య వ్యూహం

హైదరాబాద్, సెప్టెంబర్ 19,, ,(**భారతశక్తి ప్రతినిధి**)

తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ఒక అపార చాణక్యుడిలా గుర్తింపు పొందాడు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రజలకు దూరంగా ఉంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రెండేళ్లు పూర్తి అవుతున్న తరుణంలో కేసీఆర్ మళ్లీ యాక్టీవ్ అవుతున్నారు. ప్రజల్లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ బలహీనతలను ఉపయోగించి పార్టీని బలోపేతం, పునర్నిర్మించడంపై దృష్టి పెట్టారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గెలిచి అధికారంలోకి వచ్చే వ్యూహం రూపొందిస్తున్నారు. రేవంత్ రెడ్డి పాలనలో పెరిగిన అసంతృప్తి, ఇరిగేషన్ సమస్యలు, ఆర్థిక సంక్షోభాలు ? ఇవన్నీ కేసీఆర్ దీర్ఘకాలిక ఆలోచనలో భాగమే. 2023 ఎన్నికల ఓటమి తర్వాత, కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోకి వెళ్లిపోయారు. ఇది కేవలం ఆరోగ్య సమస్యలు లేదా డిమోరలైజేషన్ కాదు ? ఇది ఒక ఆచరణాత్మక మౌనం. రేవంత్ రెడ్డి 'స్వయం నిర్బంధన' అని ఎగతాళి చేసినప్పటికీ, ఈ దూరం వారికి ప్రభుత్వ చర్యలను దగ్గరగా పరిశీలించే అవకాశాన్ని ఇచ్చింది. ఫలితంగా, కాంగ్రెస్ పాలనలోని లోపాలు ? రైతుల రుణమాఫీలో ఆలస్యం, రైతు బంధు చెల్లింపుల ఆలస్యం, హైడ్రా ద్వారా రియల్ ఎస్టేట్‌లో క్షీణత ? ఇవన్నీ బీఆర్ఎస్‌కు ఆయుధాలుగా మారాయి. ఈ మౌనం, పార్టీ క్యాడర్‌లో ఆందోళన కలిగించినప్పటికీ, కేసీఆర్‌కు 'తెలంగాణ బాపూ' ఇమేజ్‌ను పునరుద్ధరించే సమయాన్ని ఇచ్చింది. ఇటీవలి పోల్స్‌లో కూడా, ప్రజలు కేసీఆర్‌ను 'ఫామ్‌హౌస్' కంటే 'పబ్లిక్ గవర్నెన్స్'కు ప్రిఫర్ చేశారు, ఇది కాంగ్రెస్ స్వయం?పోల్‌లో కూడా స్పష్టంగా కనిపించింది. బీఆర్ఎస్ పునరుద్ధరణకు కేసీఆర్ రూపొందించిన ప్లాన్, గ్రాస్‌రూట్ స్థాయిలో ప్రారంభమై, రాష్ట్రవ్యాప్త చర్చలతో ముగుస్తోంది. 2025 ఫిబ్రవరిలో పార్టీ సిల్వర్ జూబిలీ జరుపుతూ, వారు మెంబర్‌షిప్ డ్రైవ్‌ను ప్రారంభించారు, ఇది కేవలం సంఖ్యలు పెంచడం కాదు ? ప్రజల అసంతృప్తిని రాజకీయ ఊపందుకునేందుకు ఉద్దేశించినది. రైతు ఆత్మహత్యలు,



ఆటో డ్రైవర్ల సమస్యలు, విద్యార్థుల అభ్యంతరాలు ? ఇవి పార్టీ సమావేశాల్లో చర్చనీయాంశాలుగా మారాయి. కేసీఆర్, 'కాంగ్రెస్ పాలనలో ప్రజలు బాధపడుతున్నారు, మేము వారి పక్షంలో నిలుస్తాం' అని ప్రకటించారు. కేటీఆర్, 'మా తండ్రి సరైన సమయంలో రావడం తెలుసు' అని చెప్పడం, వారి కుటుంబ వ్యూహాన్ని సూచిస్తుంది ? కేసీఆర్ లీడర్‌షిప్‌లో, కేటీఆర్ యువతను టార్గెట్ చేస్తూ పార్టీని ముందుకు నడిపిస్తారు. ఇటీవలి డెఫెక్షన్లు (ఎమ్ఎల్ఏలు కాంగ్రెస్‌లోకి వెళ్లడం) కూడా బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారవచ్చు ? బై?ఎలక్షన్లు జరిగితే, ప్రజలు 'కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్' మధ్య ఎంపిక చేస్తారని కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ వ్యూహంలో కీలకం, కాంగ్రెస్ పాలనలోని లోపాలను హైలైట్ చేయడం. 420 ప్రామిస్‌లలో చాలా ఇంకా అమలు కాలేదు ? రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు అసంతృప్తితో ముందుకు వస్తున్నారు.

కలేశ్వరం ప్రాజెక్ట్ పంపులు ఆఫ్ చేయడం, యూరియా కొరత వంటి సమస్యలను ఎత్తి చూపారు. ఇది మాత్రమే కాదు, బీజేపీతో 'టాకిట్ అండర్‌స్టాండింగ్' ఆరోపణలను ఎదుర్కొని, వారిని 'అంటీ?తెలంగాణ'గా చిత్రీకరిస్తున్నారు. ఫలితంగా, అంటీ?ఇంకంబెన్సీ పెరుగుతోంది ? రియల్ ఎస్టేట్ క్షీణత, కన్‌స్ట్రక్షన్ ఆగిపోవడం వంటివి ప్రజల్లో కోపాన్ని మరింత పెంచుతున్నాయి. కేసీఆర్ ఈ అసంతృప్తిని ప్రజా ఉద్యమంగా మలిచి, 2026?28 మధ్య తిరిగి రావడానికి సిద్ధమవుతున్నారు.

## పండుగ ఆఫర్లను ప్రకటించిన టాటా తినైరా

హైదరాబాద్ సెప్టెంబర్ 19,,, ,(**భారతశక్తి ప్రతినిధి**)

టాటా లగ్జరీ ఫ్యాషన్ బ్రాండ్ తినైరా పండుగ ఆఫర్లను ప్రకటించడంతోపాటు 'మియారా' అనే కొత్త కలెక్షన్ను ప్రారంభించింది. రూ.10వేల విలువైన ప్రతి కొనుగోలుపై కస్టమర్లకు రూ.వెయ్యి విలువైన వోచర్ లభిస్తుంది. దీనిని తదుపరి కొనుగోలుకు ఉపయోగించుకోవచ్చు. రూ.50వేలు లేదా అంతకంటే ఎక్కువ కొనుగోలు చేసిన వారికి 0.2 గ్రాముల తనిష్క్ బంగారు నాణెం ఉచితంగా లభిస్తుంది. గోల్డెన్ కోకన్ పథకం ద్వారా వినియోగదారులు తమకు నచ్చిన చీరను వాయిదాల పద్ధతిలో సొంతం చేసుకోవచ్చు. ఈ పరిమిత కాల ఆఫర్లు వచ్చేనెల 20వ తేదీ అందుబాటులో ఉంటాయి. మియారా చీరల ధరలు రూ.6,499 నుంచి ప్రారంభం అవుతాయి. ఇదిలా ఉంటే తమ కంపెనీ 2?3 ఏళ్లలో లాభాల్లోకి వస్తుందని తనైరా సీఈఓ అంబుజ్ నారాయణ్ ప్రకటించారు. పండుగ సమయంలో 30 శాతం వరకు గ్రోత్ సాధిస్తామని చెప్పారు. ఏటా కొత్తగా 20 స్టోర్ల వరకు ఏర్పాటు చేస్తామన్నారు.

=====================

## ఈ నెల 22 నుంచి శ్రీ సాయి నామ శత కోటి జన మహా యజ్ఞం'

హైదరాబాద్ సెప్టెంబర్ 19,,, ,(**భారతశక్తి ప్రతినిధి**)

శ్రీ సాయి నామ శత కోటి జన మహా యజ్ఞం' ఈ నెల 22 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 4 వరకు నిర్వహిస్తామని శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్టు అధ్యక్షులు బి.వి.శ్యామ్ కుమార్, ప్రధానకార్యదర్శి రఘు కుమార్, కోశాధికారి నరసింహ గుప్తా తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో యజ్ఞానికి సంబంధించిన బ్రోచర్ను ఆవిష్కరించి, మాట్లాడారు. లోక కల్యాణార్థం, భక్తుల కోరిక మేరకు జరుగుతున్న ఈ జవ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని సూచించారు. సాయి నామ జప యజ్ఞం కార్యక్రమాన్ని పూర్తిచేసే వారు సామాజిక మాధ్యమాల్లో తెలియజేయడానికి ప్రత్యేక వాట్సాప్ నంబర్ 8500966566, 9492646780 ను ప్రారంభించామని తెలిపారు. శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్టు, దిల్సుఖ్నగర్ హైదరాబాద్లో బాబా వారి డాలర్ బొమ్మ కలిగిన రుద్రాక్షమాలను మెడలో ధరించి సాయి సన్నిధిలో తులసీమాలతో జపము చేసి, కౌంటింగ్ షీట్స్ను ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన "గురుస్థాన్"నందు అందజేయాలని సూచించారు.

========================

## చన్గోముల్ పీఎస్ ముందు ఉద్రిక్తత

వికారాబాద్ సెప్టెంబర్ 19,,, ,(**భారతశక్తి ప్రతినిధి**)

పూడూరు మండలం చన్గోముల్ పోలీసు స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. హైదరాబాద్ కు చెందిన కొందరు కత్తులతో పిఎస్ వద్ద హల్చల్ చేసారు. పెద్ద ఉమ్మెంతాల్ సమీపంలోని 401 సర్వే నంబర్ లోని 2 ఎకరాల పొలం విషయంలో గందరగోళం ఏర్పడింది. పద్మమ్మ అనే మహిళ పేరిట ఉన్న భూమిని కొడుకు సురేష్ కు తెలియకుండా హైదరాబాద్ లింగంపల్లి వాసులు రిజిస్ట్రేషన్ చేసుకున్నరని ఆరోపణ. తనకు తెలియకుండా భూమి ఎలా అమ్ముతారని సురేష్ ప్రశ్నించాడు. సురేష్ కు మద్దతుగా మొత్తం రాకంచర్ల గ్రామస్థులు నిలిచారు. దాంతో లింగంపల్లి వాసులు హైదరాబాద్ నుండి కొందరు ప్రైవేటు వ్యక్తులను తీసుకొచ్చి బెదించే ప్రయత్నం చేసారు. వారివద్ద కత్తులు చూసి గ్రామస్తులు భయపడి పోలీసులకు ఫిర్యాదు చేసారు. పోలీసులు అందరినీ అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. రాకంచర్ల గ్రామస్థులు పిఎస్ దగ్గరకు భారీగా చేరుకున్నారు.

# లేని రోగం ఉందని తప్పులు నివేదిక

## ప్రైవేట్ ఆస్పత్రిపై కేసు

హైదరాబాద్ సెప్టెంబర్ 19,,, ,(**భారతశక్తి ప్రతినిధి**)

ఇటీవలి కాలంలో ప్రైవేట్ ఆసుపత్రులపై ప్రజల్లో భయం పెరుగుతోంది. కర్ఖానాలోని సౌమ్య ఆసుపత్రి వైద్యులు ఒక మహిళకు రొమ్ము క్యాన్సర్ లేనప్పటికీ తప్పుడు నివేదిక ఇచ్చిన ఘటన చర్చనీయాంశమైంది. ల్యాబ్ రిపోర్టులు, డయాగ్నస్టిక్ ఫలితాలను తారుమారు చేసి రోగులను మోసం చేస్తున్నట్టు ఆరోపణలు రావడం కొత్త కాదు. ప్రతి జిల్లా డీఎంహెచ్ఓ తనిఖీలు లేకపోవడం, నియంత్రణ లోపించడం వల్ల ఇలాంటి దుర్వినియోగాలు పెరుగుతున్నాయి. అయితే ల్యాబ్ రిపోర్ట్స్ పై అనుమానం ఉంటే.. రెండో అభిప్రాయం తీసుకోవడం మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యం కాపాడుకోవడానికే ప్రజలు ఆసుపత్రులను ఆశ్రయిస్తారు. కానీ.. నేటి వాస్తవం మాత్రం భిన్నంగా ఉంది. ఆసుపత్రి తలుపు తట్టాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. ఒకప్పుడు వైద్యుడు అంటే విశ్వాసానికి ప్రతీకగా భావించేవారు. కానీ ఇప్పుడు ఏ డాక్టర్‌ను విశ్వసించాలో.. ఏ ల్యాబ్ నివేదికను నమ్మాలో తెలియని పరిస్థితి నెలకొంది. తాజాగా ఓ ఘటన చోటు చేసుకుంది. హైదరాబాద్ కర్ఖానాలోని సౌమ్య ఆసుపత్రిలో చోటు చేసుకున్న సంఘటన ఈ భయాన్ని మరింత పెంచింది. ఒక మహిళకు రొమ్ము క్యాన్సర్ ఉందని తప్పుడు నివేదిక ఇవ్వడం ద్వారా.. ఆమెను అనవసరంగా చికిత్సలు చేయించుకునేలా మోసం చేసినట్లు వెలుగులోకి వచ్చింది. వాస్తవానికి ఆ మహిళకు అలాంటి వ్యాధి లేకపోయినా.. భయం సృష్టించి డబ్బు లాగేయడం లక్ష్యంగా చేసుకున్నారు. ఈ మోసం బయటపడటంతో ప్రజలలో ఉన్న అనుమానాలు మరింతగా పెరిగాయి. 2022లో ఓ మహిళ తన ఎడమ రొమ్ములోని చిన్న ట్యూమర్‌కు శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆ సమయంలో పరీక్షలు, నివేదికలు ఆ గడ్డ క్యాన్సర్ కాదని నిర్ధారించాయి. కేవలం సాధారణ చెక్ అప్స్‌కు మాత్రమే రావాలని వైద్యులు సూచించారు. అయితే.. 2024 సెప్టెంబర్‌లో ఆమె చెకప్‌కు వెళ్లినప్పుడు.. వైద్యులు ఆమె అనుమతి లేకుండా ఎడమ రొమ్ముకు బదులుగా కుడి రొమ్ముపై బయాప్సీ చేశారని ఆరోపించారు. ఈ క్రమంలో.. అక్టోబర్ 3, 2024న జారీ అయిన బయాప్సీ రిపోర్టులో ఆమె వయసు 54 ఏళ్ల స్థానంలో 74 ఏళ్లుగా తప్పుగా నమోదు చేశారు. అక్టోబర్ 10న వచ్చిన మరో రిపోర్టులో ఆమెకు గతంలో క్యాన్సర్ చరిత్ర ఉందని తప్పుడు సమాచారం ఇచ్చారు. దీనిపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేయగా.. వైద్యులు పెన్‌తో ఆ తప్పును సరిచేశారు. వైద్యులు ఇచ్చిన తప్పుడు నివేదికలను నమ్మి.. ఆమె వెంటనే శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆ తర్వాత ఆమెకు అనుమానం రావడంతో.. బయాప్సీ స్లైడ్లు, టిష్యూ బ్లాక్‌ను స్వతంత్రంగా పరీక్ష చేయించారు. ఎయిమ్స్ బిబినగర్‌కు చెందిన డా. మహేంద్ర పరగే ఇచ్చిన నివేదికలో బయాప్సీ స్లైడ్, టిష్యూ బ్లాక్ మధ్య పొంతన లేదని.. అవి మార్చబడ్డాయని స్పష్టమైంది. ఆసుపత్రి సిబ్బంది ల్యాబ్ రిపోర్ట్‌లను తారుమారు చేసి.. తప్పుడు క్యాన్సర్ నిర్ధారణతో శస్త్రచికిత్స చేశారని ఆమె ఆరోపించారు. దీనివల్ల రూ.1,00,000 ఖర్చు చేశానని.. అంతే కాకుండా.. శారీరక, మానసిక, ఆర్థిక నష్టాలను చవిచూశారని పోలీసులు ఇచ్చిన




ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా.. పోలీసులు ఆసుపత్రి వైద్యులపై భారతీయ న్యాయ సంహిత లోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు కొత్తవేమి కావు. అనేక ప్రైవేట్ ఆసుపత్రుల్లో డయాగ్నస్టిక్ రిపోర్టులు తారుమారు చేయడం, అవసరం లేని పరీక్షలు చేయించడం, రోగులను భయపెట్టడం వంటి చర్యలు సాధారణమైపోయాయి. ల్యాబ్‌లు, ఫార్మసీలు, ఆసుపత్రులు కలిసి ఒక మాఫియాగా మారి ప్రజల జేబులు ఖాళీ చేస్తున్నాయి. రోగి ఆరోగ్యం కన్నా వసూళ్లే ముఖ్యమని అనిపించే విధంగా ప్రవర్తిస్తున్నారు. ఈ పరిస్థితి సినీ సన్నివేశాలను గుర్తు చేస్తోంది. చిరంజీవి నటించిన ఠాగూర్ చిత్రంలో ఒక వ్యక్తి మరణించిన తర్వాత కూడా ఆసుపత్రి డాక్టర్స్ అతనికి చికిత్స చేసినట్లు నటించి, చివరికి చనిపోయాడని ప్రకటించి డబ్బు వసూలు చేసే సన్నివేశం ఉంది. ఆ సీన్ అప్పట్లో అతిశయోక్తిగా అనిపించినా.. ఇప్పుడు అది నిత్యజీవితంలో నిజమవుతోందనే అనిపిస్తోంది. ప్రతి జిల్లా పరిధిలో ఆసుపత్రుల తనిఖీలు జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హైదరాబాద్ జిల్లాలో 15 క్లస్టర్లు ఉన్నప్పటికీ.. పర్యవేక్షణ సరిగ్గా జరగకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయి. వైద్యులు క్రమం తప్పకుండా తనిఖీలు చేయాల్సిన అవసరం ఉంది. కానీ నిర్లక్ష్యం కారణంగా ఈ రకమైన మోసాలు ఆగడం లేదు. నిపుణులు చెబుతున్నట్లుగా.. ప్రైవేట్ ఆసుపత్రులు, ఫార్మసీలు, ల్యాబ్‌లపై ప్రత్యేక పర్యవేక్షణ సంస్థ ఏర్పాటు చేయకపోతే ఈ మాఫియాను ఆపడం అసాధ్యం. అక్రమ ల్యాబ్‌లు, నకిలీ రిపోర్టులు, ఫార్మసీ కాంట్రాక్టర్లను అరికట్టడానికి ప్రభుత్వం కొత్త బృందాలను ఏర్పాటు చేసి, తప్పు చేసిన వారికి కఠిన శిక్షలు విధించాలి. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. మీరు పరీక్షలు చేయించుకున్న తర్వాత వాటిపై మీకు ఏదైనా అనుమానం వస్తే.. రెండవ అభిప్రాయానికి వెళ్లడం ఎంతైన సురక్షితం. దీనికి ఒక ఉదాహరణ.. హైదరాబాద్‌లో ఓ తండ్రి తన కుమార్తె కంటి పరీక్ష కోసం మొదట ఒక ఆసుపత్రికి వెళ్లాడు. అక్కడ రిపోర్ట్స్ పై అనుమానం రావడంతో మరో ఆసుపత్రికి వెళ్లాడు.. అక్కడ నుంచి మరో ఆసుపత్రికి ఇలా మొత్తం మూడు ఆసుపత్రులకు వెళ్లగా.. మూడు రిపోర్ట్‌లు కూడా వేర్వేరుగా రావడం విశేషం. వ్యవస్థలో ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది ఈ ఘటన. ఇలా ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తున్న వారిని కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. ఆసుపత్రులపై ప్రజల విశ్వాసం దెబ్బతింటే.. అది సమాజానికే ప్రమాదం. నిజాయితీగా సేవలు అందించే వైద్యులు ఉన్నప్పటికీ.. కొంతమంది దురాశతో మొత్తం వ్యవస్థను ప్రశ్నార్థకం చేస్తున్నారు. ఆసుపత్రులు వాణిజ్య కేంద్రాలుగా మారకూడదు. ప్రభుత్వం పర్యవేక్షణ కఠినతరం చేయాల్సిన అవసరం ఉంది.

# లోకల్ పోరు ఇంతింతకాదయా

హైద్రాబాద్, సెప్టెంబర్ 19, ,(**భారతశక్తి ప్రతినిధి**)

ఇప్పుడు బిహార్ ఎన్నికల వేడి తెలంగాణకు తాకుతోంది. దీంతో రేవంత్ సర్కార్..లోకల్ పోరుకు వెళ్లేందుకు జంకుతుందట. కారణం బీసీ కోటా. ఈ అంశం ఇప్పుడు నేషనల్ ఎజెండా అయిపోయింది. తెలంగాణలో ఆల్రెడీ బీసీ రిజర్వేషన్లు ఇంప్లిమెంట్ చేశామని చెప్పుకునేందుకు రెడీ అయింది కాంగ్రెస్. కానీ ఇక్కడ సీన్ రివర్స్‌లో ఉంది. రాష్ట్రప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉంది. గవర్నర్ దగ్గర ఆర్డినెన్స్ ఆగిపోయింది. ఇక బీసీ రిజర్వేషన్లపై రేవంత్ సర్కార్ జీవో జారీ చేసేందుకు రెడీ అవుతోందన్న లీకులు బయటికి వచ్చాయి. కానీ స్థానిక పోరు అంటేనే కాంగ్రెస్ వణికిపోతుందట. ఓవైపు యూరియా కష్టాల..ఇంకోవైపు వానలు, వరదలు, సర్కార్ హామీలు..అన్నీ కాంగ్రెస్‌ను కలవరపెడుతున్నాయి. ఇవన్నీ ఇంటర్నల్ విషయాలే అయినా..నేషనల్ ఇష్యూగా కాంగ్రెస్‌ను కలవరపెడుతున్న అంశం బీసీ రిజర్వేషన్లు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అయితే రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఏ ప్రయత్నాలు సక్సెస్ కాకపోవడంతో.. అటు రాష్ట్రపతి, ఇటు గవర్నర్ ఇద్దరి దగ్గర పెండింగ్ లిస్ట్‌లో ఉండిపోయింది బీసీ రిజర్వేషన్ల అంశం. ఇది ఇలా ఉంటే.. సెప్టెంబర్ 30 లోపు లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్ట్ డెడ్ లైన్ పెట్టింది. కానీ అంతలోపే ఎన్నికలకు వెళ్దామంటే..బిహార్ ఎన్నికలు కాంగ్రెస్‌కు గుబులు పుట్టిస్తున్నాయట. రాష్ట్రపతి దగ్గర బిల్లు, గవర్నర్ దగ్గర ఆర్డినెన్స్ పెండింగ్‌లో ఉంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేస్తూ పాస్ చేసిన బిల్లు కూడా పెండింగ్‌లోనే ఉండిపోయింది. పోనీ జీవో ద్వారా బీసీ రిజర్వేషన్లు ఇద్దామంటే కోర్టుల్లో నిలబడే పరిస్థితి కనిపించడం లేదు. అలా అని బీసీ రిజర్వేషన్లు ఇవ్వకుండా లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహిద్దామనుకుంటే బిహార్ ఎన్నికలు కాంగ్రెస్‌కు సవాల్ మారాయి. అక్కడ కూడా?బీసీలకు 42 శాతం ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలన్న ఒత్తిడి కాంగ్రెస్‌పై వస్తోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘడ్‌బంధన్..ఖీఏఆ–కాంగ్రెస్–లెఫ్ట్ అలయన్స్‌కు బీసీ రిజర్వేషన్లు సవాల్‌గా మారే అవకాశం ఉంది. ఇప్పటికే..బీసీ కులగణన, 42 శాతం రిజర్వేషన్ అంశంపై..తెలంగాణ మోడల్‌గా కాంగ్రెస్ జాతీయ స్థాయిలో ప్రచారం చేసింది

. ఈ అంశంపై బీసీలను అట్రాక్ట్ చేయడంలో కాంగ్రెస్ కొంత సక్సెస్ అయ్యింది. దీంతో మోదీ సర్కార్ కూడా వచ్చే జనగణనలో..కులగణన చేస్తామంటూ ప్రకటించింది. ఈ సమయంలో ఇక్కడ పార్టీ ద్వారా బీసీలకు టికెట్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్తే..బిహార్‌లో కూడా..ఇదే అంశం..కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలకు ఆయుధంగా మారే అవకాశం ఉంది.

ఇది సొంత కూటమిలో కూడా..బీసీ నేతల అసంతృప్తి దారి తీయొచ్చు. దీంతో బిహార్ ఎన్నికల తర్వాతే పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని డిసైడ్ అయిందట కాంగ్రెస్ పార్టీ. అందుకోసం హైకోర్టును మూడు నెలల గడువు కోరేందుకు ఇప్పటికే అన్ని అస్త్రాలను సిద్ధం చేసి పెట్టుకుందట. పైకి బీసీ రిజర్వేషన్ల ఇద్దామంటే అడ్డంకులు ఉన్నాయని చెప్తున్నా..బిహార్ ఎన్నికలే కాంగ్రెస్‌కు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయట. మరి బిహార్ ఎలక్షన్స్ తర్వాతైనా కాంగ్రెస్ సర్కార్ లోకల్ బాడీ పోల్స్ నిర్వహిస్తుందో ఇంకా టైమ్ తీసుకుంటుందో వేచి చూడాలి మరి.

## భర్తను హతమార్చిన భార్య



రంగా రెడ్డి సెప్టెంబర్ 19, ,**(భారతశక్తి ప్రతినిధి)**
కోకాపేట్ లో దారుణం జరిగింది. భార్య భర్తను చంపివేసింది. విచక్షణారహితంగా భర్త పై కూరగాయాల కత్తి తో దాడి చేసింది. భర్త కేకలు విని స్థానికులు లోపలికి వచ్చారు. అప్పటికే భర్త కృష్ణ బోరా అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయి, రక్తపు మడుగుల్లో పడి ఉన్నాడు. బాధితుఎడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు.
అస్సాం నుండి పొట్ట చేత పట్టుకొని ఏడాదిన్నర క్రితం కూతురితోపాటు హైదరాబాద్ కు కృష్ణ, బర్ఖా బోరా దంపతులు వచ్చారు. స్విగ్గి ాలితిణణఎ డెలివరీ బాయ్ గా కృష్ణా బోరా పని చేస్తున్నాడు. భార్య బర్ఖా బోరాఅపార్ట్మెంట్ లలో కేర్ టెక్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గురువారం అర్ధరాత్రి చిన్న విషయానికి గొడవ పడ్డారు. దాంతో బర్ఖా వివక్ష కోల్పోయి భర్త పై కత్తి తో దాడి చేసింది. నార్సింగీ పోలీసులు సమాచారం అందుకుని ఘటన స్థలానికి చేరుకున్నారు. మద్యం మత్తులో భర్త కృష్ణ బోరా గత కొన్ని రోజులుగా భార్యను వేధిస్తున్నట్లు సమాచారం. దాంతో ఘటన జరిగింది. భార్యను పోలీసులు అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.
========================

## ఇంతవరకు బతుకమ్మ చీరలు ఇవ్వని ప్రభుత్వం



హైదరాబాద్ సెప్టెంబర్ 19, ,**(భారతశక్తి ప్రతినిధి)**
తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు ఎంత ప్రాముఖ్యత ఉందో గత ప్రభుత్వంలో ఇచ్చిన బతుకమ్మ చీరలకు కూడా అంతే ఉందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు కావస్తున్న ఇప్పటివరకు బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలకు చీరలను ఇవ్వకపోవడం పైన అసహనం వ్యక్తం చేశారు. నేడు కూకట్ పల్లి నియోజకవర్గం లోని రంగధాముని చెరువును ఆయన సందర్శించి బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం ప్రారంభం కానున్న బతుకమ్మ సంబరాలలో భాగంగా కూకట్ పల్లిలో ఎన్నో ఏళ్లుగా వస్తున్న ఆచారాన్ని కొనసాగిస్తూ ఒక రోజు ముందుగానే అనగా శనివారం రోజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు.మన సంస్కృతి సాంప్రదాయాలను ఏ ప్రభుత్వమైనా కొనసాగించాలని ఇప్పటివరకు ప్రభుత్వం దీనిపైన నోరు మెదపకపోవడం పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. 20వ తేదీ నుండి 29వ తేదీ వరకు బతుకమ్మ పండుగ ఉత్సవాలు జరుగుతాయని 29వ తేదీన రంగదాముని చెరువు వద్ద భారీ ఎత్తున సద్దుల బతుకమ్మ జరుగుతుందని సుమారు 70 వేల మంది ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉన్న నేపథ్యంలో జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, పోలీస్ ఉన్నతాధికారులతో పాటు వివిధ శాఖల అధికారులతో చర్చించి సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేయాలని సూచించారు.
==========================

## కల్తీ వెల్లుల్లి పేస్ట్ పట్టివేత

తాండూరు సెప్టెంబర్ 19, ,**(భారతశక్తి ప్రతినిధి)**
వికారాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు 190 కిలోల కల్తీ వెల్లుల్లి పేస్టును పట్టుకున్నారు. తాండూరు పట్టణనీ లోని మణికంత కిరాణం షాపులో 30 కిలోల కల్తీ వెల్లుల్లి పేస్ట్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు గుర్తించారు. మణికంత




కిరాణం షాపు యజమాని వీరన్న ను అదుపులోకి తీసుకొని విచారించగా హైదరాబాద్ కు చెందిన ఇమ్రాన్ సలీం దగ్గర నుండి తీసుకొని వచ్చినట్లు తెలుపగా, ఇమ్రాన్ సలీం దగ్గర 160 కిలోల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరన్న,ఇమ్రాన్ సలీం లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## అనంద్ మార్గ్ స్కూల్లో బ్యాగులు, పుస్తకాల పంపిణీ

సైదాబాద్ సెప్టెంబర్ 19, ,**(భారతశక్తి ప్రతినిధి)**
పేద విద్యార్థులకు చేయూతనందించడం అభినందనీయమని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి అన్నారు. లక్కీజెన్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష్మినగర్ ఆనంద్ .మార్గ్ స్కూల్లో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు బిస్కెట్ ప్యాకెటు డిక్షనరీలు బీజేపీ రాష్ట్ర నేత సంగోది పరమేశ్ కుమార్ కలిసి అందజేశారు. విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకు కష్టపడి చదువుకుని ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ రాజేంద్రప్రసాద్ రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ రాజ్యలక్ష్మి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికన్ బార్ వద్ద అల్లరి మూకల వెకిలి చేష్టలు

తిరుపతి సెప్టెంబర్ 19, ,**(భారతశక్తి ప్రతినిధి)**మంగళం రోడ్ లో రోడ్డుపై వెళు న్న తల్లి కూతురును పోకిరీలు ఈవ్ టీజింగ్ చేసి అసభ్యకరంగా వ్యవహరించారు. మత్తులో వీరవిహారం చేయడంతో భయంతో యువతి తల్లితో కలిసి పరుగులు పెట్టింది. స్థానికులు ఆరుగురు యువకుల్లో ముగ్గుర్ని పట్టుకొని రోడ్డుపై పడేసి చావబాదారు. పోలీసులకు సమాచారం ఇచ్చి యువకుల్ని పట్టించారు,. ఆరుగురు యువకుల్లో ముగ్గురు పరారీ కాగా మరో ముగ్గురి ని అదుపు లోకి తీసుకున్నారు.

## ఉపాధ్యాయుడు కమలాకర్ రావు సేవలు అభినందనీయం



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, (భారత శక్తి) సెప్టెంబర్ 19: ఉపాధ్యాయుడిగా సుమారు 40 ఏళ్ల పాటు క్రమశిక్షణతో,అంకితభావంతో, అకుంఠిత దీక్షతో పనిచేసి వందలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దిన గొప్ప గురువు అని అనుముల కమలాకర్ రావు స్కూల్ అసిస్టెంట్ సేవలు స్ఫూర్తిదాయకమని కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి మాజీ సభ్యుడు, ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వి .సత్యనారాయణ గౌడ్. సోన్ మండల ఎంఈఓ పరమేశ్వర్ ఆయన సేవలను కొనియాడారు. శుక్రవారం సోన్ మండలం కడ్తాల్ ఉన్నత పాఠశాలలో ఐదేళ్లపాటు పనిచేసి.పదవి విరమణ పొందిన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ బోధన అందిస్తూనే ,పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఉద్యోగ విరమణ పొందినప్పటికీ తన అనుభవాన్ని జోడించి సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అన్నారు. కమలాకర్ రావు వారి కుటుంబంతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యంతో వర్ధిల్లాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు శాంతినికేతన్ పాఠశాల డైరెక్టర్ పద్మనాభ గౌడ్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు నరేంద్రబాబు, సంఘ నాయకులు భూమారెడ్డి, మాజీ కౌన్సిలర్లు నరహరి, శ్రీధర్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బర్మ రాజ నరసయ్య, పిఎసిఎస్ ఉపాధ్యక్షుడు బర్మ గంగా దాస్ , వీడీసీ చైర్మన్ బర్మ రవి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం



ఉమ్మడి వరంగల్ బ్యూరో,(భారత శక్తి)సెప్టెంబర్19 ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించుచున్నామని, జిల్లా గవర్నర్, లయన్ డాక్టర్ కె చంద్రశేఖర్ ఆర్య,డాక్టర్ కే రాజేశ్వరిలు అన్నారు.శుక్రవారం వరంగల్ రంగసాయిపేట లో గల శివశ్రీ హాస్పిటల్ లో మా జన్మదినోత్సవం సందర్భంగా ఈ ఉచిత మెగా వైద్య శిబిరం లైన్స్ క్లబ్ ఆఫ్ ఆత్మీయ, లైన్స్ క్లబ్ ఆఫ్ ప్రేమలత, లయన్స్ క్లబ్ ఆఫ్ గోల్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో అన్ని రకాల వైద్యులు అందుబాటులో ఉన్నారని జనరల్ మెడిసిన్, అన్ని రకాల క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, స్త్రీల సమస్యలు, షుగర్ సమస్యలు, దంత సమస్యలు, కంటి సమస్యలు, ఫిజియోథెరపై సమస్యలు అన్నియు ఉచితంగానే సదుపాయం చేస్తున్నామని అన్నారు.ఈ వైద్య శిబిరం ప్రతిమ హాస్పిటల్, సంరక్ష హాస్పిటల్, శివశ్రీ హాస్పిటల్ లో సంయుక్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు.వైద్య శిబిరం అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించుకున్నామని అన్నారు. వరంగల్ జిల్లాలోని ప్రజలు వినియోగించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.ఏ విధమైన పరీక్షలు నిర్వహించిన అనంతరం మందులు కూడా ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. ఈ శిబిరానికి అన్ని రకాల వైద్యులు, లయన్స్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బైంసా సబ్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీఓ చంద్రశేఖర్.



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, (భారత శక్తి) సెప్టెంబర్ 19: బైంసా మండల పరిషత్ అధికారి (ఎంపీఓ) వీరమల్ల చంద్రశేఖర్ నూతనంగా సోమవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం గురువారం రోజు బైంసా సబ్ కలెక్టర్ అజ్మేరా సంకేత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాల అమలు, పారిశుద్ధ్యం, మరియు ప్రజలకు మెరుగైన సేవలందింపు పై దృష్టి సారించాలని సబ్ కలెక్టర్ అన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన క్రైస్తవ మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలి



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19: కలెక్టరేట్ సమావేశ మందిరంలో క్రైస్తవ మైనారిటీల సమస్యలపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమక్షంలో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని క్రైస్తవులు అభివృద్ధి సాధించాలని అన్నారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో చర్చి నిర్మాణాల కోసం స్థలాల కేటాయింపు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, క్రైస్తవుల కుల, వివాహ ధ్రువీకరణ పత్రాల మంజూరు, సమాధుల కోసం స్థలాల కేటాయింపు తదితర అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రైస్తవ మైనారిటీల సమస్యల పరిష్కారానికి తగిన సిఫారసులు ప్రభుత్వానికి పంపుతామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రైస్తవ మైనార్టీల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన క్రైస్తవులకు ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత శాఖాధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. చర్చి, కమ్యూనిటీ హాల్ నిర్మాణ అనుమతుల విషయంలో అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు.అంతకు ముందు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్లు తమ సమస్యలను కమిషన్ చైర్మన్ కు వివరించారు. అనంతరం కలెక్టర్, చైర్మన్ ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, అసోసియేట్ పాస్టర్లు, జిల్లా స్థాయి క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దుబ్బాక మండలంలో కలెక్టర్ కె. హైమావతి పలు పర్యటనలు



సిద్దిపేట సెప్టెంబర్ 19, ,**(భారతశక్తి ప్రతినిధి)**
దుబ్బాక మండలం లోని రామక్కపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి, స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్, కార్యక్రమంలో భాగంగా పిఎచ్ సి చేస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రత్యేకమైన వైద్య నిపులనచే జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్, ఆప్తాల లిస్ట్, దంత వైద్యులు, చెవి ముక్కు గొంతు, చర్మవ్యాధుల, మానసిక వైద్య నిపుణులు ద్వారా 14 రకాల ఆరోగ్య సేవలు అందిస్తారనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ప్రతి ఒక్క మహిళ తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని సూచించారు. అలాగే ఆయా గ్రామాల ఏ ఎన్ ఎం మరియు ఆశాలు మీ గ్రామంలో మహిళలను ఈ కార్యక్రమానికి వచ్చేలా ప్రోత్సహించాలని తెలిపారు. అలాగే జిల్లా మొత్తం పి ఎచ్ సి లలో అక్టోబర్ 2 వరకు నిర్వహించే కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మీ ఆరోగ్యాన్ని బాగు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పి ఎచ్ సి లో అటెండెన్స్, ఓ పి రిజిస్టర్ వెరిఫై చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఓపికగా మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు.మండలం లోని రామక్కపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు 25 శాంక్షన్ కాగా 18 గ్రౌండింగ్ 7 ఇల్లు కట్టుకోడానికి సుముఖంగా లేమని లెటర్ ఇచ్చి నట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. బరిగే లక్ష్మీ ఇతర నిర్మాణాలను పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇంటి నిర్మాణం చేసుకోవాలని ఎలాంటి ఎలాంటి సందేహాలు ఉన్న అధికారులకు తెలిపి పరిష్కారం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఆర్ఎంఎవై యాప్, లో అప్లోడ్ చేసిన ప్రక్రియ వేగవంతం చెయ్యాలనీ పంచాయతీ సెక్రటరీనీ ఆదేశించారు. దుబ్బాక మండల ప్రజా పరిషత్ కార్యాలయంన్నీ జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఇందిరమ్మ ఇల్లు మండలంలో 395 శాంక్షన్ అయ్యాయని 301 మార్కింగ్ చేశామని ఎంపిడిఓ కలెక్టర్ కి తెలిపారు. ఇల్లు కట్టుకొని వారినుండి లెటర్ తీసుకొని పేరు తొలగించాలని తెలిపారు. ఇంటి నిర్మాణంలో ఆయా గ్రామాల్లో రోజు వారి ప్రోగ్రెస్ కనిపించాలని ఇంటి నిర్మాణం పూర్తయ్యేవరకు పర్యవేక్షణ చెయ్యాలని, అలాగే పిఎం ఏ వై, యాప్ లో అప్లోడ్ ప్రక్రియ పక్కా ప్రణాళికతో 100% పూర్తి చెయ్యాలని ఏంపిఓ నరేందర్ రెడ్డి నీ ఆదేశించారు. అలాగే దుబ్బాక మున్సిపల్ లో 346 శాంక్షన్ కి గాను 224 మార్కింగ్ అయ్యాయని అధికారులు తెలపగా ఇంటి నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ నీ ఆదేశించారు.మండలంలోని లచ్చపేట గ్రామంలోని ప్రభుత్వ స్థలాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ స్థలంలో సర్వే నిర్వహించి చదును చెయ్యాలని హద్దులు పాతాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట తాసిల్దార్ సంజీవ్, ఎంపీఓ నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ తదితరులు ఉన్నారు.

## స్వస్థనారీ శ్వాసక్తి పరిహార్ అభియాన్. గర్భిణీలకు ఉచిత వైద్య పరీక్షలు



గోనెగండ్ల సెప్టెంబర్ 19, ,**(భారతశక్తి ప్రతినిధి)**
మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆరోగ్య ఉప కేంద్రం (నెంబర్ 1) లో శుక్రవారం మహిళలకు మరియు గర్భిణీలకు ఉచిత వైద్య పరీక్షలు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా. ఏ. హనుమంతు ఎంపీహెచ్వో మాట్లాడుతూ అసంక మిల్ వ్యాధుల కోసం మహిళలకు స్కానింగ్ రక్తపోటు మరియు. మధు మోహం నోటి క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ గర్భాశయం క్యాన్సర్. ఇలాంటి లక్షణాలు రాకుండగా ముందు జాగ్రత్తగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన. స్వస్థనారి స్వశక్తి పరిహార్ అభియన్. ఆరోగ్యం కోసం చిన్న పిల్లలు మరియు బాలింతలు. వారానికి ఒక రోజు బీపీ షుగర్ వంటివి పరీక్షలు చేయించుకోవాలని తదుపరి వాటికి సంబంధించిన మందులు ఆడుకోవాలని. వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బేబీ ఎమ్ రోల్ . హెచ్. పి సి హెచ్ ఓ. మాట్లాడుతూ ప్రతి మహిళ ఆరోగ్య సూత్రాలను సక్రమంగా చూసుకోవాలని ఇంటి ఆవరణలో ఇంటిలో దోమలు. రాకుండకు చూసుకోవాలని మురికి కాలువలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డెంగ్యూ వ్యాధి నుండి రక్షణ పొందాలంటే వర్షాకాలంలో జాగ్రత్తలు ఇంట్లో వేడి నీటిని మరిగించి చల్లారిన తర్వాత ఇంటి కుటుంబంలో వారందరూ తీసుకుంటే ఆరోగ్యవంతులుగా బలంగా ఉంటారని అలాగే ప్రతివారం వైద్య సలహాలను వైద్యులకు కలిసి సమాచారాన్ని ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకోవచ్చు. శిశువుకు తల్లిపాలు ఎదుగుదలకు అవసరమైన పోషకాలు అందిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరమేష్ శప్ప (ఎం పి హెచ్ ఎస్) బేబీ. రాజమ్మ ఏఎన్ఎం ఆశా వర్కర్లు మై మూన్ అమీనాభి . మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## సమస్యలు పరిష్కారం దిశగా అక్షర మహిళ మండలి



మణుగూరు, సెప్టెంబర్ 19 (భారతశక్తి): మున్సిపాలిటీలో కాలనీలల్లో డ్రైనేజీలు లేక స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తేలిక పాటి వర్షాలకే రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. బాపనకుంట ఏరియాలో ఈ మధ్యన కురిసిన వర్షానికి సిసి రోడ్లపై మురికి నీరు నిలిచి చెరువుల్లా తలపిస్తున్నాయని రేణుక అక్షర మహిళ మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ అన్నారు. మున్సిపాలిటీ అధికారులకు చరవాణి ద్వారా మాట్లాడి సమస్యను పరిష్కరించారు. శానిటేషన్ అధికారులు కూడా మొద్దునిద్రలో మునిగి తెలుతున్నారని విమర్శించారు. రోజు ఇదే రహదారి గుండా సంబంధించిన అధికారులు తిరుగుతున్న మురికి నీటి సమస్య పట్టించుకోకుండా నిమ్మకునిరెత్తినట్లు వ్యవహరించడం పట్ల ఆగ్రహం వ్యక్తంచేశారు. రోడ్లపై మురికి నీరు నిల్వ ఉండడం వలన బాటసారులు, వాహనదారులు, స్కూల్ కు వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. మున్సిపల్ కమిషనర్ కు సమస్య విన్నవించడంతో వెంటనే శానిటేషన్ వర్కర్లను పంపించి సమస్యను పరిష్కరించారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు కోరి శ్యామల, రేణుక స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూళ్ళకు ఫర్నిచర్ అందించిన ఎస్ఎమ్ఎస్ సంస్థ

మణుగూరు,సెప్టెంబర్ 19 (భారతశక్తి): సింగరేణి అనుబంధ ఎస్ఎమ్ఎస్ ప్రవేట్ సంస్థ నుండి సిఎస్ఆర్ నిధుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన కుర్చీలు, బెంచీలు, బల్లలను విప్పల సింగారంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏరియా జియం దుర్గం రామచందర్, మండల విద్యాశాఖ అధికారి స్వర్ణ జ్యోతి, ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావుల చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులకు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఏరియా జియం మాట్లాడుతూ.. మండల పరిధిలోని సింగరేణి ప్రభావిత గ్రామాలైన ఖమ్మం తోగూ, బుగ్గ, విప్పల సింగారం గ్రామాల్లో గల గిరిజన ప్రభుత్వ పాఠశాలలకు ఫర్నిచర్ అందించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఎస్ఎమ్ఎస్ లిమిటెడ్ కంపెనీ జియం కో–ఆర్డినేషన్ సివి రెడ్డి, హెచ్ఆర్ మేనేజర్ ఎమ్ శ్రీహరిరావు సిబ్బందిని అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన అందించి వారి భవిష్యత్తుకు చక్కటి పునాదులు వేయాలని ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు సూచించారు. అదేవిధంగా ఎస్ఎమ్ఎస్ సంస్థ విడుదల చేసిన సిఎస్ఆర్ నిధులను గిరిజన ప్రభుత్వ పాఠశాలలకు కేటాయించడం హర్షించదగ్గ విషయమని విద్యాశాఖ అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా ఎస్వో టు జియం శ్రీనివాస చారి, డిజియం పర్సనల్ రమేష్, ఎంపీఓ పి వెంకటేశ్వరరావు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి




ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19 (భారత శక్తి) : ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వీసి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, కలెక్టరేట్ఎన్నికల విభాగం సూపర్ఇండెంట్ సలీం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్యక్రమాలలో నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ సిబ్బందికి మెమోలు జారీ జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 19: శుక్రవారం కామారెడ్డి మున్సిపాలిటీలోని 15 వ వార్డులో గల వినాయక నగర్ లో అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతు పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసినారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలు మొదలగు వాటిని అత్యవసరంగా పునరుద్ధరణకు ఎస్డిఆర్ఎఫ్ క్రింద మంజూరు ఇచ్చిన పనులను వెంటనే పూర్తి చేయవలసిందిగా అధికారులను ఆదేశించినారు. శానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించని కారణంగా సీరియస్ గా పరిగణించి వెంటనే సంబంధిత ఏరియా సానిటరీ జవాన్ ఇన్స్పెక్టర్లకు 24 గంటలలో సమాధానం తెలియజేయుటకు షో కాజ్ నోటీస్ జారీ చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఇంజనీర్ అసిస్టెంట్ ఇంజనీర్, వర్క్ ఇన్స్పెక్టర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19 (భారత శక్తి) : ఓపెన్ టెన్త్, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) సి. హెచ్ మహేందర్ జి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ తన చాంబర్ నుండి విద్యాశాఖ సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై గూగుల్ మీట్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈనెల 22 నుండి 28 వరకు ఓపెన్ టెన్త్, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు గాను జిల్లా కేంద్రంలోని మాడల్ స్కూల్ బండారుపల్లి, లో పరీక్ష సెంటర్ ఏర్పాటు చేశామని, పదోతరగతి కి 60 మంది విద్యారులు, ఇంటర్మీడియట్ కు 106 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. ఉదయం 9:30 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రం వద్ద త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. సెంటర్ల దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయి0చాలని, పరీక్షలో ఎలాంటి కాపీయింగ్ జరగకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు, ఎన్విజిలేటర్లు శిక్షణ ఏర్పాటు చేయాలని సూచించారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు చేరవేసేందుకు ఆర్టీసీ బస్సులు సిద్ధంగా ఉండాలని, 9 గంటల లోపు అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. అభ్యర్థులు పరీక్ష జరిగిన సమయంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకుడదని, పరీక్షలు పూర్తయ్యే వరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల దగ్గర ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు మెడికల్ కిట్స్ తో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరిక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా రెవిన్యూ, విద్య, వైద్య, పోలీసు శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ నుండి జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, అడిషనల్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ జయదేవ్, పోలీసు శాఖ నుండి ఇన్స్పెక్టర్ సురేష్, జిల్లా పౌర సంబంధాల అధికారి రఫీక్, తపాలా శాఖ నుండి, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుండి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో జోయాలుక్కాస్ బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో ప్రారంభం



ఉమ్మడి వరంగల్ బ్యూరో,(భారత శక్తి )సెప్టెంబర్19 జోయాలుక్కాస్ నిర్వహించే ప్రతిష్టాత్మక బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో ఈ నెల 19 నుండి వరంగల్‌ను కనువిందు చేయడానికి సిద్ధంగా ఉంది. తన వైభవానికి మరియు కళాత్మకతకు పేరుగాంచిన ఈ ప్రత్యేక ప్రదర్శన, ఆభరణ ప్రియులకు పరిమిత ఎడిషన్ వజ్రాలు, విలువైన ఆభరణాల సేకరణలను అన్వేషించే అరుదైన అవకాశాన్ని అందిస్తుంది, ఇవి ఉన్నతమైన అభిరుచులు గల వారి కోసం రూపొందించబడ్డాయి. ఈ షోలో అద్భుతమైన బ్రైడల్ సెట్ల నుంచి ప్రతిరోజూ ధరించదగిన సమకాలీన ఆకర్షణీయమైన ఆభరణాల వరకు, సనాతన సంప్రదాయాన్ని ఆధునిక సౌందర్యంతో కలిపిన కళాఖండాలు ఉన్నాయి. ప్రతి డిజైన్ ఒక్కటీ తానే ఒక అద్భుత కృతి, ఇది షో సమయంలోనే పరిమిత కాలానికే అందుబాటులో ఉంటుంది. ఈ సందర్భంగా జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ జోయ్ ఆలుక్కాస్ , వరంగల్ ఎప్పుడూ అద్భుతమైన ఆభరణ సెంటర్‌గా నిలిచి వచ్చింది, బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షోతో, మేము సౌందర్యం, నైపుణ్యం యొక్క అత్యున్నత అనుభూతిని ప్రతిబింబించే సేకరణను ప్రదర్శించాము. ఈ ప్రదర్శన వ్యక్తిత్వం, శృంగారం, భావోద్వేగాల యొక్క వేడుకగా నిలిచింది" అని తెలిపారు. ప్రత్యేక లాంచ్ ఆఫర్ క్రింద, కొనుగోలుదారులు బంగారం, కట్ చేయబడిన, కట్ చేయని వజ్రాలు, విలువైన రత్నాలు, ప్లాటినం, వెండి నగలపై మేకింగ్ ఛార్జీలు (వి ఏ )పై 50% అద్భుతమైన తగ్గింపు పొందుతారు. అతిథులు ప్రతి కొనుగోలుతో ఒక నిర్ధారిత బహుమతిని కూడా తీసుకెళ్లవచ్చు. ఈ ప్రదర్శన జోయాలుక్కాస్ వరంగల్ షోరూంలో నిర్వహించబడుతుంది మరియు ఇది అక్టోబర్ 5 వరకు మాత్రమే, పరిమిత కాలం వరకు అందుబాటులో ఉంటుంది.

# విజయవంతంగా ముగిసిన పోషణ మాసం ఎగ్జిబిషన్




ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19 (భారత శక్తి) : పోషణ మాసాన్ని పురస్కరించుకొని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో 3 రోజుల పాటుగా నిర్వహించిన ఫోటో ఎగ్జిబిషన్ విజయవంతంగా ముగిసినట్లు కార్యక్రమ నిర్వాహకులు శ్రీధర్ సూరునేని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా కలెక్టర్ దివాకర టిఎస్ సమక్షంలో ఈ నెల 17న ప్రారంభమైన ఫోటో ఎగ్జిబిషన్ లో భాగంగా పోషకాహారం విశిష్టతను తెలిపే ప్రత్యేక ఫోమ్ బోర్డ్ ప్రదర్శన తో పాటుగా సెల్ఫీ బూత్, 360డీ కెమెరా సెల్ఫీ విచ్చేసిన వారిని ఆకట్టుకున్నాయని ఆయన పేర్కొన్నారు.

మంత్రి స్వయంగా 360డీ వీడియో సెల్ఫీ తీసుకోవడంతో పాటుగా వినూత్నంగా ఏర్పాటు చేశారని నిర్వహకులు శ్రీధర్ సూరునేని అభినందించారు.

పోషకాహారం పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా మొలకెత్తిన విత్తనాలు (స్ప్రౌట్స్) రాగి జావా ను పేపర్ ప్లేట్లలో పేపర్ గ్లాసులలో అందించడం వినూత్నమైన నిర్ణయమని ప్రశంసించారు. సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు సైతం ఈ సందర్భంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడీ టీచర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నాప్, మానవ అక్రమ రవాణా కేసులో ఒకరి అరెస్ట్.



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 19 (భారత శక్తి) : భైంసా కిడ్నాప్, మానవ అక్రమ రవాణా కేసులో ఒకరిని అరెస్ట్ చేసి, రిమాండ్ కి తరలిస్తున్నట్టు అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్, టౌన్ సి.ఐ గోపీనాథ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్మీట్ లో ఏఎస్పీ మాట్లాడారు... కుబీర్ మండలం మర్లగొండా (సేవదాస్ నగర్) తండా కి చెందిన చౌహన్ లావ్ సింగ్ కుమార్తె సోనీ కి రాథోడ్ రామారావు అనే ఓ పెద్దమనిషి పెళ్లి సంబంధం చూశానని, పాక్షికవైకల్యం కలిగినటువంటి అతన్ని చేసుకోవడం తో ఆర్థికపరంగా మీ కుటుంబం బాగుపడుతుందని నమ్మబలికి బై%శీ%సా పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల ఓ ఇంట్లో ఆరు రోజుల క్రితం పెళ్లిచూపులు ఏర్పాటు చేశారనీ పేర్కొన్నారు. అబ్బాయికి రెండు కాళ్లు లేకుండా ఓ చేతు సైతం సరిగ్గా పని చేయకుండా ఉండడాన్ని చూసిన అమ్మాయి సంబంధమునీ నిరాకరించింది. దీంతో పిల్ల తండ్రి కి రామారావు డబ్బులు ఇస్తానని, పెళ్లి చేసుకోవాలని సోనీ ని బలవంతంగా జీబులో ఎక్కించే ప్రయత్నం చేశారనీ , అమ్మాయి సోని కేకలు వేయడంతో అందరు అక్కడి నుండి పరారయ్యారని తెలిపారు

.వెంటనే బాధితురాలు సోనీ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నేడు రిమాండ్ కి తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. దర్యాప్తులో గతంలో సైతం ఇటువంటి పరిణామాలు చవిచూసాయని పోలీసులు పేర్కొన్నారు. ఎక్కడైనా ఇలాంటి మానవ అక్రమ రవాణా లాంటి పరినామాలు చవిచూసినట్లయితే పోలీసులకు సమాచారం అందించవలసిందిగా ఏఎస్పీ అవినాష్ కుమార్ కోరారు.

# గుట్టుగా ఫోటోలు - జరిమానా నేరుగా ఇంటికే..



ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19 (భారత శక్తి) : ములుగు జిల్లా కేంద్రంలోని 163 వ జాతీయ రహదారిపై పోలీస్ సిబ్బంది చాటుగా ద్విచక్ర వాహనాల ఫోటోలు తీసి, జరిమానా విధించి చలానా నేరుగా ఇంటికే పంపిస్తారు. పోలీస్ శాఖ పైఅధికారులు సిబ్బందికి టార్గెట్ ఇచ్చి జాతీయ రహదారిపైకి యుద్ధంలా పంపిస్తారు. పోలీస్ సిబ్బంది ద్విచక్ర వాహనాలను ఫోటోలు తీసిన సంగతే వాహనా దారులకు తెలువదు, నేరుగా జరిమానా విధించిన రసీదు ఇంటికి వచ్చాక అప్పుడు ఆశ్చర్యానికి గురవుతారు. కొంతమందికి ఫోటోలు తీసిన విషయం తెలిసిన ఎందుకు తీస్తున్నారో అర్థం కాదు. వాహనాన్ని ఆపి అడుగలేక, ఏం తోచక వెళ్ళిపోతుంటారు. పోలీస్ సిబ్బంది కనీసం ద్విచక్ర వాహనదారులను ఆపి ఎక్కడ నుంచి వస్తున్నారు, ఎటు వెళుతున్నారు అని కూడా అడగరని ప్రజలు నుండి అనేక ఆరోపణలు ఉన్నాయి. తను లోకలా, నాన్ లోకల్ కూడా తెలుసుకోరు. వాహనదారునికి జరిమానా విధించడమే ముఖ్యం


అనే విధంగా విధులు నిర్వహిస్తున్న జిల్లా పోలీస్ శాఖ.

ట్రాఫిక్ నియంత్రణకా? టార్గెట్ పూర్తి చేయడానికా..!?

ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఎదురుగా జాతీయ రహదారి ప్రధాన కూడలిపై

పోలీస్ సిబ్బంది ఉండేది, ట్రాఫిక్ నియంత్రణ చేయడానికా లేదా ద్విచక్ర వాహనాల ఫోటోలు తీసి టార్గెట్ పూర్తి చేయడానికా అని ప్రజలు వాపోతున్నారు. ఈ రోజుల్లో సాధారణ కుటుంబాలకు కూడా ద్విచక్ర వాహనాలు ఉంటాయి. ఎంతో కొంత ఉన్న ఆదాయంలోనే అతి కష్టంగా వెహికిల్ లో పెట్రోల్ పోసుకొని లోకల్ వాహనదారులు వివిధ పనులపై బయటకి వస్తుంటారు. అదే అదునుగా కాచుకొని వేచి చూస్తుంటారు పోలీస్ సిబ్బంది. టార్గెట్ పూర్తి చేయడం కోసమే పనిగా పెట్టుకుంటారు. ఒకరోజుకు కనీసం 50 నుండి 60 కి పైగా ఫోటోలు తీసేలా టార్గెట్ ఉంటుంది. సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్, ఉదయం హెల్మెట్ లేనివి జరిమానాలు రోజుకు ఎన్ని విధించారో, దీంతో పాటు చలానా రూపంలో ఉన్న వాటికి ఎంతవరకు డబ్బులు వసూలు జరిగాయో పోలీస్ సిబ్బంది ఆ శాఖ పైఅధికారులకు తెలుపాలి. గుట్టుగా ఫోటోలు తీసేది ఎప్పుడు ఆపేస్తారో, సాధారణ వ్యక్తికి జరిమానాలకు అడ్డుకట్ట ఎప్పుడు పడుతుందో వేచి చూడాల్సిందే.

# ఉల్లి మార్కెటింగ్ పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




కడప, సెప్టెంబర్ 19(భారత శక్తి ప్రతినిధి) : జిల్లాలో పండించిన ఉల్లి పంటను రైతులకు నష్టం వాటిల్లకుండా మార్కెటింగ్ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం అవసరమైన చర్యలను చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ అదితి సింగ్ తో కలిసి ప్రభుత్వం చేపడుతున్న ఉల్లి పంట కొనుగోలుకు సంబంధించి జిల్లాలోని ఉల్లి ట్రేడర్లతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రస్తుత రైతుల పరిస్థితి దృష్ట్యా ఉల్లి కొనుగోలుపై వారికి సలహాలు సూచనలు ఇచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న రైతుల నుండి అధిక లాభాలను ఆశించారాదని జిల్లాలోని ఉల్లి ట్రెడర్లకు జిల్లా కలెక్టర్ సూచించారు. నష్టాల బాటలో ఉన్న రైతులకు ట్రేడర్లు ఆర్థికంగా అండగా ఉండాలే తప్ప అధిక డిమాండ్ చేయకూడదని జిల్లా కలెక్టర్ ట్రేడర్లను ఆదేశించారు. రైతులు, వ్యాపారస్తులు ప్రభుత్వంతో సమన్వయంగా మార్కెటింగ్ చర్యలు చేపట్టాలని సూచించారు. అంతేకాకుండా జిల్లాలో ఉల్లి నిల్వకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని మార్క్ ఫెడ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లాలో రైతులు పండించిన ఉల్లి పంటను మార్కెటింగ్ చేయడంలో ఎదురవుతున్న సవాళ్ళను అధిగమించేందుకు ఎలాంటి చర్యలను అవలంభిస్తే అనుకూలంగా ఉంటుంది ? అనే అంశంపై చర్చించడం జరిగింది. ఏపి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రణాళిక ప్రకారం చర్యలు చేపడుతోందని కూడా తెలిపారు. జిల్లాలోని చాలా ప్రాంతాల్లో ఇంకా ఉల్లి పంట కోతకు సిద్ధంగా ఉందని, ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపత్యంలో పంట దిగుబడిని ఎలా సంరక్షించుకోవాలి ? ఒక్కసారిగా అధిక పంట యార్డులకు చేరితే దాన్ని ఎలా మార్కెటింగ్ చేయాలి ? అనే అంశాలను రైతులు, ట్రేడర్లతో చర్చించి ఉల్లి రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా, నాణ్యతను పరిగణలోకి తీసుకుని ఈ కొనుగోలు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర బాబు, జిల్లా మార్క్ ఫెడ్ అధికారి పరిమళ జ్యోతి, మార్కెటింగ్ ఎడి ఆజాద్ వలి, ఉల్లి ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన పోషణ మాసం ఎగ్జిబిషన్

ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19 (భారత శక్తి) : పోషణ మాసాన్ని పురస్కరించుకొని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో 3 రోజుల పాటుగా నిర్వహించిన ఫోటో ఎగ్జిబిషన్ విజయవంతంగా ముగిసినట్లు కార్యక్రమ నిర్వాహకులు శ్రీధర్ సూరునేని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా కలెక్టర్ దివాకర టిఎస్ సమక్షంలో ఈ నెల 17న ప్రారంభమైన ఫోటో ఎగ్జిబిషన్ లో భాగంగా పోషకాహారం విశిష్టతను తెలిపే ప్రత్యేక ఫోమ్ బోర్డ్ ప్రదర్శన తో పాటుగా సెల్ఫీ బూత్, 360డీ కెమెరా సెల్ఫీ విచ్చేసిన వారిని ఆకట్టుకున్నాయని ఆయన పేర్కొన్నారు.

మంత్రి స్వయంగా 360డీ వీడియో సెల్ఫీ తీసుకోవడంతో పాటుగా వినూత్నంగా ఏర్పాటు చేశారని నిర్వహకులు శ్రీధర్ సూరునేని అభినందించారు. పోషకాహారం పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా మొలకెత్తిన విత్తనాలు (స్ప్రౌట్స్) రాగి జావా ను పేపర్ ప్లేట్లలో పేపర్ గ్లాసులలో అందించడం వినూత్నమైన నిర్ణయమని ప్రశంసించారు. సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు సైతం ఈ సందర్భంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడీ టీచర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ, గిరిజన ప్రాంతాల లో అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, (భారత శక్తి) సెప్టెంబర్ 19: కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన అంశాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, రహదారులు, భవనాల శాఖల ద్వారా మంజూరైన పనులపై సమగ్ర సమీక్ష జరిపారు. ఇప్పటికే చేపట్టిన పనుల పురోగతిని, అటవీ, రెవెన్యూ శాఖల అనుమతుల మంజూరు స్థితిని వివరంగా అధికారుల నుండి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ ప్రాంతాల్లో ప్రాజెక్టులు అమలు చేయడంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు సమన్వయం అవసరమని సూచించారు. ముఖ్యంగా ఖానాపూర్, దస్తురాబాద్, కడెం, సారంగాపూర్ మండలాలలోని ఆయా ప్రాంతాలలో రెవెన్యూ, అటవీ శాఖలు కలసి జాయింట్ సర్వే చేపట్టి, అటవీ హద్దులు, భూవివాదాలు లేకుండా పనులను పూర్తి చేయాలని సూచించారు. అలాగే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ సర్వే, అభివృద్ధి పనుల పర్యవేక్షణ వంటి అంశాలపై చర్చించారు. అటవీ, గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక సౌకర్యాల కల్పనపై అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎఫ్ఓ నాగినిబాను, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిటీ మహిళా డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు




ఉమ్మడి వరంగల్ బ్యూరో,(భారత శక్తి)సెప్టెంబర్19: తెలంగాణ సాంప్రదాయం ప్రకారంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకుంటున్నామని సిటీ మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండలోని సిటీ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నటువంటి బతుకమ్మ సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా కళాశాలలో సాంప్రదాయం ప్రకారంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకుంటామని అన్నారు. మన బతుకమ్మ పండుగ సంబరాలను చూసి ఇతర దేశాలలో కూడా ఎంతో ఆనందంగా జరుపుకుంటున్నారని అన్నారు. బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు సంతోషంగా బతుకమ్మ సంబరాల ను ఆరాధించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అమరజ్యోతి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నీరజ్‌కు ఈసారి నిరాశే

- ప్రపంచ అథ్లెటిక్స్‌లో ఎనిమిదో స్థానంతో సరి
- సచిన్ యాదవ్‌కు నాలుగో స్థానం




అతడు మళ్లీ స్వర్ణం సాధిస్తాడని అభిమానులు అనుకున్నారు. అతడి స్థాయికి కనీసం రజతమైనా సొంతం చేసుకుంటాడని భావించారు. కానీ భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా ప్రపంచ అథ్లెటిక్స్‌లో తీవ్రంగా నిరాశపరిచాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన నీరజ్.. ఎనిమిదో స్థానంలో నిలిచాడు. సచిన్ యాదవ్‌తో నాలుగో స్థానంతో ఆకట్టుకున్నాడు.

భారీ అంచనాలతో ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ బరిలోకి దిగిన నీరజ్ చోప్రా విఫలమయ్యాడు. ఊహించని విధంగా ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. నీరజ్ అత్యుత్తమంగా జావెలిన్‌ను 84.03 మీటర్ల దూరం మాత్రమే విసరగలిగాడు. టోక్యో ఒలింపిక్స్ తర్వాత పోటీపడ్డ ప్రతి ఈవెంట్లోనూ పోడియం ఫినిష్ చేసిన నీరజ్‌కు ఇది దిగ్భ్రాంతికర ఫలితమే. 2022లో ప్రపంచ అథ్లెటిక్స్‌లో రజతం గెలిచిన అతడు.. 2023లో స్వర్ణం సొంతం చేసుకున్నాడు. మేలో తొలిసారి 90 మీటర్ల మార్క్ (90.23మీ త్రో)ను అందుకోవడంతో అతడిపై అంచనాలు మరింత పెరిగాయి.

అయితే నిలకడకు మారు పేరైన నీరజ్ ఈసారి నిరాశాజనక ప్రదర్శన చేశాడు. కనీసం 85 మీటర్ల మార్క్ దాటలేకపోయాడు. 83.65మీ త్రోతో మొదలెట్టిన అతడు.. రెండో ప్రయత్నంలో 84.03మీ విసిరాడు. మూడోసారి ఫౌల్ చేశాడు. నీరజ్ తన నాలుగో ప్రయత్నంలో విసిరింది 82.86 మీటర్లు మాత్రమే. అయిదో త్రోలో ఫౌల్ చేసి అతడు పోటీ నుంచి నిష్క్రమించాడు. ద

మరో భారత ఆటగాడు సచిన్ యాదవ్ మాత్రం మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అతడు అత్యుత్తమంగా 86.27 మీటర్ల త్రో చేశాడు. ఇది సచిన్ వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన. 88.16మీ త్రోతో ట్రినిడాడ్ అండ్ టొబాగోకు చెందిన కేశ్రోమ్ వాల్కట్ స్వర్ణం ఎగరేసుకుపోయాడు. అండర్సన్ పీటర్స్ (గ్రెనెడా, 87.38మీ) రజతం, కర్టిస్ థాంప్సన్ (అమెరికా, 86.67మీ) కాంస్యం గెలుచుకున్నారు. నీరజ్‌కు గట్టి పోటీదారుడిగా భావించిన పాకిస్థాన్ ఆటగాడు అర్షద్ నదీమ్ (82.75మీ) పదో స్థానంతో ముగించాడు.

### ముగిసిన జైత్రయాత్ర

ఈ ప్రపంచ ఛాంపియన్‌షిప్ కంటే ముందు తాను పోటీపడ్డ 33 ఈవెంట్లలోనూ నీరజ్ టాప్-3లో నిలవడం విశేషం. అతడు చివరగా 2018 సెప్టెంబరులో ఒస్ట్రావాలో జరిగిన ఐఏఏఎఫ్ కాంటినెంటల్ కప్‌లో టాప్-3 బయట నిలిచాడు. అప్పుడు అతడు ఆరో స్థానంతో ముగించాడు. 2021 జూన్ తర్వాత అన్నీ (24 ఈవెంట్లు) టాప్-2 ప్రదర్శనలే. తాను ఒలింపిక్ స్వర్ణం సాధించిన టోక్యోలోనే నీరజ్ జైత్రయాత్ర ముగిసింది. 2566 రోజుల తర్వాత అతడు టాప్-3 ప్రదర్శన చేయలేకపోయాడు.

"టోక్యోకు రావడానికి ముందు నేను కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా. రెండు వారాల కింద చెక్ రిపబ్లిక్‌లో సాధన చేస్తుండగా వెన్ను నొప్పి వచ్చింది. కొందరికి ఈ విషయం తెలుసు. అయినా ప్రపంచ అథ్లెటిక్స్‌లో మంచి ప్రదర్శన చేయగలనని అనుకున్నా. కానీ జావెలిన్ చాలా కఠినమైన ఆట. శారీరకంగా సరిగా లేకపోతే కథ ముగిసినట్లే"

# ఆసియా కప్ సూపర్ 4..

## అసలు మజా మొదలయ్యేదప్పుడే



ఇంటర్నెట్ డెస్క్: ఆసియా కప్ 2025లో ఇవాళే ఆఖరి లీగ్ మ్యాచ్ జరగనుంది. పసికూన ఒమన్‌తో టీమ్‌ఇండియా తలపడనుంది. ఇప్పటికే సూపర్-4లోకి అడుగుపెట్టిన టీంలు ఏంటో తెలిసిపోయింది. ఇప్పుడీ లీగ్ మ్యాచ్ భారత్‌కు ప్రాక్టీస్ లాంటిదే. గ్రూప్ %ఒూ% నుంచి టీమ్‌ఇండియా, పాకిస్థాన్ రాగా ఇవాల్టి మ్యాచ్‌తో ఎవరికి ఏ స్థానమనేది ఫిక్స్ అవుతుంది. భారత్‌కు ఒమన్ చేతిలో ఓటమి ఎదురుకావడం దాదాపు అసాధ్యమే. కాబట్టి %ఒూ%1గా టీమ్‌ఇండియా, 2గా పాక్ ఉంటాయి. గ్రూప్ %దీ% నుంచి శ్రీలంక, బంగ్లాదేశ్ వచ్చాయి. మూడు విజయాలతో శ్రీలంక అగ్రస్థానంతోనే తదుపరి దశకు చేరుకుంది. దీంతో సూపర్ -4 ఫార్మాట్ ఎలా ఉందో ఓ లుక్కేద్దాం.

# 'నదీమ్ కంటే ముందుండాలి..' ఇదీ సచిన్ కోచ్ టార్గెట్

ప్రతిష్ఠాత్మక ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్ సచిన్ యాదవ్ తన మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అతడు అత్యుత్తమంగా 86.27 మీటర్లు త్రో చేశాడు. సచిన్ వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన ఇదే. దీంతో నాలుగో స్థానంతో ముగించాడు. నీరజ్ చోప్రా, అర్షద్ నదీమ్ వంటి స్టార్లను దాటుకొని టాప్-4లోకి రావడంపై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈసందర్భంగా సచిన్ కోచ్ నావల్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సచిన్‌కు మరింత స్ఫూర్తినిచ్చేలా.. అర్షద్ నదీమ్ కంటే ముందుండాలని టార్గెట్ పెట్టినట్లు వెల్లడించారు.

"టోర్నీకి ముందు ఒకటే చెప్పా. ఫైనల్‌కు చేరుకున్నాక పాకిస్థాన్ జావెలిన్‌త్రో అథ్లెట్ అర్షద్ నదీమ్ కంటే ముందే ఫినిష్ చేయాలని సూచించా. తప్పకుండా ఇది అతడికి అదనంగా స్ఫూర్తినిస్తుందని భావించా. నీరజ్ ప్రపంచంలోనే అత్యుత్తమ అథ్లెట్. అతడికి ఈసారి కలిసిరాలేదు. సచిన్ కూడా తన సత్తా ఏంటో నిరూపించుకోవడానికి దీన్ని మంచి వేదికగా మార్చుకున్నాడు. సచిన్‌లో చాలా పవర్ ఉంది. ఇంకా దూరం విసరగలడు. అతడి నుంచి నేను ఆశించేది 90 మీటర్లు విసరడం. ప్రాక్టీస్‌లో అలా చేశాడు. ఈ పోటీల్లోనూ విసరుతాడని అనుకున్నా. అయితే సాధ్యపడలేదు. కానీ, తీవ్రఒత్తిడి ఉండే ఛాంపియన్‌షిప్స్‌లో దాన్ని అధిగమించిన తీరు మాత్రం అద్భుతం" అని నావల్ అభినందించారు. నదీమ్ ఈ టోర్నీలో పదో ప్లేస్‌లో నిలవడం గమనార్హం.




**సచిన్ కోసం భారీ ప్రణాళికలు..**

సచిన్ ఇప్పటివరకూ దిల్లీలోని జేఎల్ఎన్ స్టేడియంలో సాధన చేశాడు. ఇకనుంచి అతడికి శాయ్ లేదా జాతీయ స్పోర్ట్స్ ఇన్‌స్టిట్యూట్‌లో కానీ ట్రైనింగ్ ఇచ్చేలా భారత అథ్లెటిక్స్ ఫెడరేషన్ ప్రణాళికలు రచిస్తోంది. విదేశీ కోచ్ సర్గే మాకరోవ్‌తో పూర్తిస్థాయిలో శిక్షణ ఇప్పించాలని భావిస్తోంది. "గత 15 ఏళ్లుగా జావెలిన్ త్రోపై ఏఎఫ్ఐ దృష్టిపెట్టింది. అందుకోసం విదేశీ కోచ్‌లను తీసుకొచ్చింది. అయితే, పతకాలు గెలవనప్పుడు చాలా ప్రశ్నలు ఎదురయ్యాయి. ఎందుకు అంత ఖర్చుపెట్టడం అనే సందేహాలు వచ్చాయి. కానీ, ఇప్పుడు మనకు నీరజ్ చోప్రా, సచిన్ యాదవ్ వంటి స్టార్లు ఉన్నారు. యశ్ వీర్, రోహిత్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ కోసం క్వాలిఫై కావడం శుభసూచికం. దేశంలో జావెలిన్‌త్రోకు ఆదరణ పెరుగుతోంది. సచిన్‌కు మద్దతు లభిస్తే ప్రపంచస్థాయికి ఎదుగుతాడు" అని నావల్ వ్యాఖ్యానించారు.

# క్వార్టర్స్‌లో సింధు

## సాత్విక్ జోడీ కూడా..



చైనా మాస్టర్స్ ప్రపంచ టూర్ సూపర్ 750 టోర్నీలో భారత స్టార్ షట్లర్లు పి.వి.సింధు, సాత్విక్ సాయిరాజ్- చిరాగ్ శెట్టి క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించారు. గురువారం మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో సింధు 21-15, 21-15తో ఆరో సీడ్ పోర్న్‌పావీ చోచువాంగ్ (థాయ్‌లాండ్)పై విజయం సాధించింది. 41 నిమిషాల్లో ప్రత్యర్థిని చిత్తుచేసిన సింధు. పురుషుల డబుల్స్ ప్రిక్వార్టర్స్‌లో సాత్విక్- చిరాగ్ జోడీ 21-13, 21-12తో సియాంగ్ చ్యా-వాంగ్ లిన్ (చైనీస్ తైపీ) జంటపై గెలుపొందింది. రెట్టించిన ఉత్సాహంతో ఆడిన భారత జోడీ కేవలం 32 నిమిషాల్లోనే ప్రత్యర్థి జంట ఆటకట్టించింది.

# జైపూర్ జోరు



జైపూర్: ప్రో కబడ్డీలో జైపూర్ పింక్ పాంథర్స్ జోరు కొనసాగుతోంది. నితిన్ కుమార్ (13 పాయింట్లు), అలీ సమది (12) సూపర్-10లు నమోదు చేయడంతో గురువారం జైపూర్ 45-41తో బెంగాల్ వారియర్జ్‌ను ఓడించింది. బెంగాల్ తరఫున దేవాంక్ దలాల్ (16) ఒంటరి పోరాటం చేశాడు. ప్రథమార్ధం ముగిసే సరికి 24-18తో ఆధిక్యంలో నిలిచిన జైపూర్ ఆఖరి వరకు పట్టు వదల్లేదు. ఈ విజయంతో ఆ జట్టు 8 పాయింట్లతో పట్టికలో మూడో స్థానానికి చేరింది. పుణెరి పల్టాన్ (12), దబాంగ్ దిల్లీ (12) తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. మరో మ్యాచ్‌లో పుణెరి 40-22తో యు ముంబాను ఓడించింది.

# అంతిమ్ కంచు పట్టు

## ప్రపంచ రెజ్లింగ్‌లో రెండో పతకం సొంతం




ఆశించినట్టుగా స్వర్ణం దక్కలేదు.. కానీ భారత యువ రెజ్లర్ అంతిమ్ పంఘాల్ పతకం మాత్రం వదల్లేదు. ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ మహిళల 53 కిలోల విభాగంలో గురువారం కాంస్యం సొంతం చేసుకుంది. ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు లభించిన తొలి పతకం ఇదే. వినేశ్ ఫొగాట్ తర్వాత ప్రపంచ రెజ్లింగ్‌లో రెండు పతకాలు నెగ్గిన భారత మహిళా రెజ్లర్‌గా అంతిమ్ రికార్డు సాధించింది. 2023లోనూ ఆమె కాంస్యం గెలుచుకుంది. సెమీస్‌లో ఓడి కాంస్యం కోసం బరిలో దిగిన 21 ఏళ్ల అంతిమ్ 9-1తో అండర్-23 ప్రపంచ ఛాంపియన్ ఎమ్మా జోనా (స్వీడన్)ను చిత్తు చేసింది. ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన ఆమె.. తొలి రౌండ్ ఆఖర్లో ప్రత్యర్థిని కిందకు పడేసి 3-0 ఆధిక్యంలోకి వెళ్లింది. రెండో రౌండ్లో ప్రత్యర్థి వరుస దాడులు చేసినా సమర్థంగా తిప్పికొట్టింది. మరో టేక్ డౌన్‌తో 5-0 ఆధిక్యంలోకి వెళ్లిన అంతిమ్.. ఆఖర్లో వరుసగా నాలుగు పాయింట్లతో తిరుగులేని ఆధిక్యంలోకి వెళ్లింది. గ్రీకో రోమన్‌లో గురువారం బరిలో దిగిన నలుగురు భారత రెజ్లర్లు విఫలమయ్యారు.

**భారత రెజ్లర్లు విఫలం**

ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత గ్రీకో రోమన్ రెజ్లర్ల వైఫల్యం కొనసాగుతోంది. గురువారం జరిగిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ భారత్‌కు చుక్కెదురైంది. 55 కేజీల విభాగంలో అనిల్ మోర్ పోరాటం కేవలం 13 సెకన్లలోనే ముగియడం గమనార్హం. ప్రపంచ నంబర్‌వన్ ఎల్డానిజ్ అజీజ్లి (అజర్‌బైజాన్) చేతిలో అనిల్ చిత్తుగా ఓడాడు. 77 కేజీలలో నావో కుసాక (జపాన్) చేతిలో అమన్ పరాజయం చవిచూశాడు. 82 కేజీలలో రాహుల్ 1-7తో ఆల్మిర్ తొలెబయేవ్ (కజకిస్థాన్) చేతిలో, 130 కిలోల విభాగంలో సోను 0-8తో మార్కో కొసెవిక్ (క్రొయేషియా) చేతిలో ఓడారు.

# సూపర్-4కు శ్రీలంక

- అఫ్గానిస్థాన్ ఔట్ ?
- బంగ్లాదేశ్ ముందంజ
- ఓటమితో




శ్రీలంక జట్టు ఆసియాకప్ సూపర్-4కు దూసుకెళ్లింది. కుశాల్ మెండిస్ (74 నాటౌట్‌బీ 52 బంతుల్లో 10ఐ4) చెలరేగడంతో గురువారం ఆ జట్టు 6 వికెట్ల తేడాతో అఫ్గానిస్థాన్‌పై విజయం సాధించింది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన లంక.. గ్రూప్-బిలో అగ్రస్థానంలో నిలిచింది. లంక గెలుపుతో బంగ్లాదేశ్ (2 విజయాలు) రెండో స్థానంతో సూపర్-4లో ప్రవేశించింది. శ్రీలంకపై గెలిస్తే అఫ్గానిస్థాన్ (1 విజయం) ముందంజ వేసేది. ఆ జట్టుకు మెరుగైన రన్‌రేట్ ఉంది.

శ్రీలంకతో పోరులో నబి (60బీ 22 బంతుల్లో 3ఐ4, 6ఐ6) విరుచుకుపడడంతో మొదట అఫ్గానిస్థాన్ 8 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. నువాన్ తుషార (4/18) అద్భుతంగా బౌలింగ్ చేశాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అఫ్గాన్ పరుగుల కోసం కష్టపడింది. 18వ ఓవర్లో రషీద్ (24) ఏడో వికెట్‌గా వెనుదిరిగేటప్పటికి స్కోరు 114 మాత్రమే. కానీ ఆఖర్లో నబి విధ్వంసం సృష్టించాడు. 19వ ఓవర్లో (చమీర) వరుసగా మూడు ఫోర్లు కొట్టిన అతడు.. ఎడమచేతి వాటం స్పిన్నర్ వెల్లలాగె వేసిన ఆఖరి ఓవర్లో వరుసగా అయిదు సిక్స్‌లు బాది అఫ్గాన్‌కు ఊహించని స్కోరును అందించాడు. కుశాల్ మెండిస్‌తో పాటు కుశాల్ పెరీరా (28), కమిందు మెండిస్ (26 నాటౌట్) రాణించడంతో లక్ష్యాన్ని శ్రీలంక 18.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

# వరల్డ్ కప్ ఫైనల్‌కు మను, సురుచి, ఇషా

## మొత్తం 8 మంది భారత షూటర్లు అర్హత

న్యూఢిల్లీ: అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) సీజన్ ముగింపు టోర్నమెంట్ వరల్డ్‌కప్ ఫైనల్‌కు భారత్ నుంచి 8 మంది షూటర్లు అర్హత సాధించారు. ఈ ఏడాది డిసెంబర్ 4 నుంచి 9 వరకు ఖతర్ వేదికగా జరగనున్న ఈ టోర్నీలో మన దేశం నుంచి పారిస్ ఒలింపిక్స్ పతక విజేత మనూ భాకర్‌తో పాటు మరో ఏడుగురు షూటర్లు బరిలోకి దిగనున్నారు. 12 వ్యక్తిగత ఒలింపిక్ ఈవెంట్‌లలో ఈ ఏడాది అత్యుత్తమ షూటర్‌ను నిర్ణయించేందుకు ఈ టోర్నీ నిర్వహిస్తున్నారు. వీటిలో ఐదింట భారత షూటర్లు పోటీపడుతున్నారు. స్టార్ షూటర్ మనూ భాకర్ రెండు విభాగాల్లో వరల్డ్‌కప్ ఫైనల్‌కు ఎంపికైంది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌తో పాటు, 25 మీటర్ల విభాగంలో మను పోటీపడనుంది. ఇక ఈ సీజన్‌లో చక్కటి గురితో మూడు స్వర్ణాలు కైవసం చేసుకున్న టీనేజర్ సురుచి సింగ్ కూడా భారత్ నుంచి బరిలోకి దిగనుంది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో బ్యూనస్ ఎయిర్స్, లిమా, మ్యూనిక్‌లలో సురుచి పసిడి పతకాలు ఖాతాలో వేసుకుంది. ఇక ఇటీవల నింగ్బో ప్రపంచకప్‌లో స్వర్ణంతో మెరిసిన హైదరాబాద్ షూటర్ ఇషా సింగ్ సైతం ఈ టోర్నీలో పాల్గొననుంది.

మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో ఇషా పోటీపడనుంది. ప్రపంచ మాజీ చాంపియన్ రుద్రాంక్ష్ పాటిల్, అర్జున్ బబూతా పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగానికి ఎంపికయ్యారు. రుద్రాంక్ష్ బ్యూనస్ ఎయిర్స్ వరల్డ్‌కప్‌లో స్వర్ణంతో మెరవగా... ఒలింపియన్ అర్జున్ లిమా ప్రపంచకప్‌లో రజతం గెలుచుకున్నాడు. ఆసియా చాంపియన్, ప్రపంచ రికార్డు హోల్డర్ సిఫ్ట్ కౌర్ సమ్రా... మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్‌లో, ఒలింపియన్ విజయ్‌వీర్ సిద్ధూ పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్‌లో పోటీ పడనున్నారు. సిఫ్ట్ కౌర్ సమ్రా బ్యూనస్ ఎయిర్స్ ప్రపంచకప్‌లో స్వర్ణం గెలవగా... అదే పోటీలో విజయ్‌వీర్ పసిడి నెగ్గాడు. మహిళల 25 మీటర్ల విభాగంలో సిమ్రన్‌ప్రీత్ కౌర్ బ్రార్ కూడా వరల్డ్‌కప్ ఫైనల్ అవకాశం దక్కించుకుంది. లిమా ప్రపంచకప్‌లో రజతం నెగ్గడం ద్వారా సిమ్రన్‌కు ఈ చాన్స్ దక్కింది. వరల్డ్‌కప్ ఫైనల్‌లో స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించిన వారికి వరుసగా 5000 యూరోలు (రూ. 5 లక్షల 20 వేలు), 4000 యూరోలు (రూ. 4 లక్షల 16 వేలు), 2000 యూరోలు (రూ. 2 లక్షల 8 వేలు) ప్రైజ్‌మనీగా లభిస్తాయి. ఈ ఏడాది జరిగిన నాలుగు వరల్డ్‌కప్ వేర్వేరు విభాగాల్లో కలిసి భారత షూటర్లు 22 పతకాలు సాధించింది. అందులో 9 స్వర్ణాలు, 6 రజతాలు, 7 కాంస్యాలు ఉన్నాయి.












# అక్కినేని నాగేశ్వరరావు హిట్

## సినిమాలు రీరిలీజ్.. ఉచితంగానే టికెట్స్

అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్నార్) 101వ జయంతి సందర్భంగా పలు సినిమాలు రీరిలీజ్ కానున్నాయి. ఈ సందర్భంగా ఆయన నటించిన డాక్టర్ చక్రవర్తి, ప్రేమాభిషేకం చిత్రాలు మరోసారి వెండితెరపైకి రానున్నాయి. చిత్ర పరిశ్రమలో అక్కినేని నాగేశ్వరరావు ఎన్నో అద్భుతమైన సినిమాలు తీశారు. ఎప్పటికీ ఎవరూ అందుకోలేని ఘనతల్ని సాధించారు. కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్నారు. ఈ క్రమంలోనే వారి కోసం హిట్ సినిమాలు మరోసారి రానున్నాయి. ఉచితంగానే టికెట్లు ఇవ్వనున్నారు.

డాక్టర్ చక్రవర్తి, ప్రేమాభిషేకం చిత్రాలు సెప్టెంబర్ 20 నుంచి రీ-రిలీజ్ అవుతున్నాయి. బుక్ మై షో లో సెప్టెంబర్ 18 నుంచి ఉచితంగానే టికెట్లు బుక్ చేసుకోవచ్చు లేదా థియేటర్స్ వద్దకు వెళ్లి డైరెక్ట్‌గానే పొందవచ్చు. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ( కృష్ణ టాకీస్), విశాఖపట్నం (క్రాంతి), ఒంగోలు( స్వర్ణ ప్యాలెస్) వంటి ప్రధాన నగరాల్లోని ప్రముఖ థియేటర్లలో ప్రదర్శనలు జరగనున్నాయి. పలు చోట్ల ఇంకా థియేటర్స్ ప్రకటించలేదు. నేడు అందుబాటులోకి రావచ్చని సమాచారం. ఏఎన్నార్ అభిమానులకు ఫ్రీ టికెట్స్ అందిస్తున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది.

పవన్ కల్యాణ్ హీరోగా రానున్న చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మేకర్స్ ఓ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇందులో




విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ పాత్రను పరిచయం చేస్తూ ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. చిత్రంలో ఆయన 'సత్య దాదా' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో ప్రకాశ్ రాజ్ సీరియస్ లుక్‌లో కనిపించారు. పోస్టర్ ఆధారంగా ఆయన పాత్ర కీలకమని అర్థమవుతోంది.

సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా 'ఓజీ' రూపొందుతోంది. ఇందులో పవన్ ఇప్పటి వరకూ ఎన్నడూ చూడని పాత్రలో ఓజాస్ గంభీర అనే గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారు. ఆయన సరసన ప్రియాంకా మోహన్ నటించారు. ఇమ్రాన్ హష్మీ విలన్. శ్రియారెడ్డి, అర్జున్‌దాస్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ప్రస్తుతం దీని పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

# మేం రెడీ



"ఒకప్పుడు మాకు అర బిస్కెట్ (ఒకే సినిమాలో స్క్రీన్ షేర్ చేసుకోవడం గురించి) దొరికింది. హ్యాపీగా చేశాం. అప్పుడు చాన్స్ రావడమే గొప్ప... అందుకే అర బిస్కెట్టేనా? అనుకోలేదు. ఆ తర్వాత ఫుల్ బిస్కెట్ (సోలో హీరోలుగా చేయడం గురించి) దొరికింది. ఇద్దరం ఫుల్ బిస్కెట్‌ని ఎంజాయ్ చేస్తూ వస్తున్నాం" అని గతంలో తాను, రజనీకాంత్ కలిసి నటించిన విషయం గురించి పేర్కొని, "ఇప్పుడు మళ్లీ స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం వస్తే హ్యాపీ" అంటూ ఇటీవల కమల్‌హాసన్ పేర్కొన్నారు.

తాజాగా తమ కాంబినేషన్ గురించి రజనీకాంత్ కూడా స్పందించారు. బుధవారం చెన్నై ఎయిర్‌పోర్టులో మీడియాతో రజనీకాంత్ మాట్లాడుతూ %-% "రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ (కమల్‌హాసన్ బేనర్), రెడ్ జెయింట్ మూవీస్ మా ఇద్దరి కాంబినేషన్‌లో సినిమా నిర్మిస్తాయి. అయితే డైరెక్టర్, కథ ఫైనలైజ్ కాలేదు. మళ్లీ కలిసి సినిమా చేయడానికి నేను, కమల్ రెడీ. కానీ మాకు తగ్గ కథ, పాత్రలు దొరికితే చేస్తాం. డైరెక్టర్ కూడా కుదరాలి" అని పేర్కొన్నారు.
ఇక కెరీర్ ఆరంభంలో 'అపూర్వ రాగంగళ్, మూండ్రు ముడిచ్చు, అంతు లేని కథ' వంటి పలు చిత్రాల్లో స్క్రీన్ షేర్ చేసుకున్నారు రజనీ%-%కమల్. 'అల్లావుద్దీనుమ్ అద్భుత విళక్కుమ్' (1979) తర్వాత మళ్లీ కలిసి నటించలేదు. సో... రజనీ%-%కమల్ ఆశిస్తున్నట్లు కథ, పాత్రలు, డైరెక్టర్ సెట్ అయితే దాదాపు 45 ఏళ్ల తర్వాత ఈ కాంబినేషన్ రిపీట్ అయ్యే అవకాశం ఉంది.

# అందుకే ఇంకా పెళ్లి చేసుకోలేదు: అమీషా పటేల్



తనకు చాలా పెళ్లి ప్రతిపాదనలు వచ్చాయని కానీ అన్నింటినీ నటన కోసం వదులుకున్నట్లు నటి అమీషా పటేల్ తెలిపారు. 'బద్రి', 'నాని', 'నరసింహుడు' తదితర చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన అమీషా పటేల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి గురించి మాట్లాడారు. 50 ఏళ్లు వచ్చినా తాను ఇంకా ఎందుకు పెళ్లి చేసుకోలేదో తెలిపారు. ఒంటరిగా ఉండడానికి గల కారణాన్ని వెల్లడించారు.
"ఇప్పటికీ ఎన్నో వివాహ ప్రతిపాదనలు వస్తున్నాయి. నా వయసులో సగం వయసు ఉన్నవారు కూడా నన్ను పెళ్లి చేసుకుంటామని అంటున్నారు. కానీ, వారంతా పెళ్లి అనంతరం నటనకు దూరంగా ఉండాలన్న నిబంధన పెడుతున్నారు. అందుకే తిరస్కరించాను. మనల్ని ప్రేమించేవారు మనం కెరీర్‌లోనూ ముందుకువెళ్లాలని కోరుకోవాలి. నేను కెరీర్ కోసం చాలా కోల్పోయాను. గతంలో ఒకరిని ప్రేమించా. కానీ, అతడు నేను నటించడానికి వీల్లేదని చెప్పాడు. ప్రేమ కంటే కెరీర్ గొప్పదని వదులుకున్నా. నేనేం పెళ్లికి వ్యతిరేకం కాదు. దానికి తగిన వ్యక్తి నాకు కనిపించినప్పుడు పెళ్లి చేసుకుంటాను" అని అమీషా తెలిపారు.
ఇక సినిమాల విషయానికొస్తే.. అమీషా ఐదేళ్ల విరామం తర్వాత 'గదర్ 2' )లో నటించారు. ఈ సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా రూ.680 కోట్లకు పైగా వసూలుచేసింది. గతేడాది 'తౌబా తేరా జల్వా' అనే చిత్రంలో కనిపించారు. అయితే దీనితర్వాత ఆమె మరో ప్రాజెక్ట్‌ను అంగీకరించకపోవడం గమనార్హం.

# తమ్ముడూ నువ్వు సూపర్ బోల్డ్..

## పార్టీ లేదా: మంచు మనోజ్



మంచు మనోజ్

ఇంటర్నెట్ డెస్క్: 'లిటిల్ హార్ట్స్' ్తో హీరోగా నటించి అందరి దృష్టిని ఆకర్షించారు మౌళి. 'మిరాయ్' లో తొలిసారిగా విలన్‌గా నటించి మెప్పించారు మంచు మనోజ్ ప్రస్తుతం ఇద్దరూ తమ విజయాలను ఆస్వాదిస్తున్నారు. విజయవాడలో మంగళవారం నిర్వహించిన 'మిరాయ్' వేడుకలో మౌళిపై మనోజ్ ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే. "మౌళి.. నువ్వు తదుపరి సినిమా అంగీకరించినప్పుడు 'అన్నా ఇందులో విలన్‌గానో, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గానో చేయ్' అని అడిగితే కచ్చితంగా నీ కోసం చేస్తా" అని మనోజ్ మాటిచ్చారు.

సంబంధిత వీడియోను ఒకరు 'ఎక్స్'లో షేర్ చేయగా.. మనోజ్ అన్నా నువ్వు గోల్డ్ అంటూ మౌళి ఆ పోస్టుకు రిప్లై ఇచ్చారు. దానిపై మనోజ్ తాజాగా స్పందించారు. "నువ్వు సూపర్ బోల్డ్ తమ్ముడు. లవ్ యూ. మరి, పార్టీ లేదా పుష్పా?" అని ట్వీట్ చేశారు. దీనిపై మౌళి ప్రతిస్పందిస్తూ.. "నువ్వు అడగాలా అన్నా.. ఎప్పుడంటే అప్పుడే. ఎక్కడంటే అక్కడే. పార్టీకి నేను రెడీ" అని తెలిపారు.

# ఓటీటీలోకి 'మహావతార్ నరసింహ'.. రిలీజ్ డేట్ ఇదే

బాక్సాఫీసు వద్ద రికార్డులు నెలకొల్పిన 'మహావతార్ నరసింహ' ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. తెలుగు సహా పలు భాషల్లో 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నెల 19న మధ్యాహ్నం 12:30 గంటలకు రిలీజ్ చేయనున్నట్టు సదరు సంస్థ సోషల్ మీడియా వేదికగా ప్రకటించిందిశ్రీ మహావిష్ణువు నరసింహావతారం ఆధారంగా కన్నడ దర్శకుడు అశ్విన్ కుమార్ తెరకెక్కించిన సినిమా ఇది. రూ.40 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం 8 రోజుల్లోనే రూ.60.5 కోట్లు వసూలు చేసింది. తక్కువ సమయంలోనే అత్యధిక కలెక్షన్లు రాబట్టిన భారతీయ యానిమేషన్ సినిమాగా రికార్డు సృష్టించింది. 50 రోజులకుపైగా థియేటర్లలో ప్రదర్శితమై, రూ.300 కోట్లకుపైగా కలెక్ట్ చేయడం మరో రికార్డు. యానిమేషన్ మూవీ అంటే పిల్లల కోసమని ఫిక్స్ అయ్యే చాలామంది అభిప్రాయాన్ని పూర్తిగా మార్చేసింది 'మహావతార్ నరసింహ'. ఇదీ కథ: 'మీరు సృష్టించిన ఏ జీవి వల్ల, ఎలాంటి కాలంలోనూ ఏ అస్త్ర శస్త్రాల నుంచి తన ప్రాణాలకి ముప్పు కలగకూడద'ని బ్రహ్మ దేవుడి నుంచి వరం పొందుతాడు రాక్షసరాజు హిరణ్యకశిపుడు. వరం పొందిన తర్వాత ముల్లోకాలకు తానే అధిపతినని, తానే భగవంతుడినని ప్రకటించుకుంటాడు. భూలోకంలో ధర్మాన్ని కాలరాస్తాడు. తన సోదరుడి మరణానికి కారణమైన మహావిష్ణువుపై మరింత కోపంతో రగిలిపోతుంటాడు. కానీ, తన కుమారుడు ప్రహ్లాదుడు శ్రీవిష్ణువుకి అపర భక్తుడిగా మారతాడు. ఇది సహించలేని హిరణ్యకశిపుడు ప్రహ్లాదుడిని చంపేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేశాడు?తనకెంతో ప్రీతిపాత్రమైన భక్తుడు ప్రహ్లాదుడిని మహావిష్ణువు ఎలా కాపాడాడు?ఎలాంటి పరిస్థితుల్లో నరసింహావతారం ఎత్తాల్సి వచ్చింది?హిరణ్యకశిపుడి సంహారం ఎలా జరిగింది?అన్నది తెరపై చూపించారు.




# నా జీవిత ప్రయాణం కష్టాలమయం కాబట్టే..

విజయ్ ఆంటోనీ సినిమాలు తెలుగులో సందడి చేస్తూనే ఉంటాయి. 'బిచ్చగాడు' తర్వాత ఆయన తెలుగు కథానాయకుల్లో ఒకరిగా మారిపోయారు. ఆయన నటించిన కొత్త చిత్రం 'భద్రకాళి' ఈ శుక్రవారం రానున్న సందర్భంగా విజయ్ ఆంటోనీ బుధవారం విలేకర్లతో ముచ్చటించారు. 'భద్రకాళి' మీ కెరీర్‌లో ఓ మైలురాయిలాంటి 25వ సినిమా కదా. కథ విషయంలో ప్రత్యేకమైన జాగ్రత్తలేమైనా తీసుకున్నారా? 23, 24, 25 ఇలా సంఖ్య మారొచ్చేమో కానీ, ప్రతి సినిమా నాకు ముఖ్యమే. నేను చేసే ప్రతి సినిమాకీ కథ పరంగా ప్రత్యేకమైన జాగ్రత్తలే తీసుకుంటా. అయితే 'భద్రకాళి' ప్రత్యేకత ఏంటంటే నా కెరీర్‌లోనే అత్యధిక వ్యయంతో రూపొందిన సినిమా.

**మిమ్మల్ని ఆకర్షించిన విషయాలేమిటి?**

పొలిటికల్ థ్రిల్లర్ సినిమాల్లో ఇదొక కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తుంది. ఇందులో నేనొక రాజకీయ మధ్యవర్తిగా కనిపిస్తా. ఇలాంటి పాత్రతో ఇప్పటివరకూ ఏ సినిమా రాలేదు.

**మీకెదురైన సవాళ్లు ఎలాంటివి?**

ఇప్పటివరకూ సాగిన నా జీవిత ప్రయాణంలో లెక్కలేనన్ని కష్టాల్ని ఎదుర్కొన్నాను. అందుకే ఎలాంటి సవాళ్లు ఎదురైనా అవి కష్టాలు అనిపించవు. ఈ సినిమాకి నిర్మాతని నేనే. నా వెనకాల ఎవ్వరూ లేరు. ప్రతి పైసాని స్వయంగా తీసుకొచ్చి ఖర్చు పెట్టాల్సిందే. 15 నెలలపాటు ఈ సినిమా ప్రయాణం సాగింది. నిర్మాణ వ్యయం, వడ్డీలు, విడుదలకి సంబంధించి వ్యాపార లావాదేవీలు... ఇలా కచ్చితంగా కొన్ని ఒత్తిళ్లు ఎదురవుతాయి. కానీ వాటన్నిటినీ అధిగమించేంత శక్తి సినిమానే ఇస్తుంది. నిర్మాత సురేశ్‌బాబుతో నాకు మంచి అనుబంధం ఉంది. నా గత చిత్రం 'మార్గన్'ని ఆయనే విడుదల చేశారు. తెలుగు చిత్రాన్ని విడుదల చేస్తున్న నిర్మాత జవ్వాజి రామాంజనేయులు, నేను మరోసారి సురేశ్‌బాబు, రానా దగ్గుబాటితో కలిసి ప్రయాణం చేస్తున్నాం. వాళ్లు ఈ సినిమాని 300కిపైగా థియేటర్లలో విడుదల చేస్తున్నారు.



25 సినిమాల ప్రయాణాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే ఏమనిపిస్తోంది?నాలో ప్రతిభ ఉందో లేదో నాకు తెలియదు కానీ, నేను హార్డ్‌వర్కర్ అని చెప్పుకోవడానికి మాత్రం వెనకాడను. సినిమా కోసం రాత్రిపగలు అనే తేడా లేకుండా కష్టపడతాను. అదే నన్ను ఇక్కడివరకూ తీసుకొచ్చింది. తెలుగు ప్రేక్షకులు గొప్పగా ఆదరించారు, ప్రేమాభిమానాల్ని పంచారు. భవిష్యత్తులో కూడా ఇంతే నిజాయతీతో సినిమాలు చేస్తా.

ఈమధ్య తెలుగులో మీ సినిమాలు తమిళ పేర్లతోనే విడుదల అవుతుండడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. 'బిచ్చగాడు' తరహాలో తెలుగు పేర్లతో సినిమాలు విడుదల చేయకపోవడానికి కారణం ఏమిటి? ఓటీటీ వేదికలు సినిమాకి అన్ని భాషల్లో ఒకే పేరు ఉండేలా చూడాలని కోరుతున్నాయి. అందుకే అలా జరుగుతోంది. అంతే తప్ప వేరే ఉద్దేశం లేదు. చాలా సినిమాలు అలా ఒకే పేరుతోనే విడుదలవుతున్నాయి. అయితే ఒక భాషలో పేరు, మరొక భాషలో తప్పుడు అర్థం వచ్చేలా ఉందనిపిస్తే వెంటనే మార్చేస్తాం. 'బూకీ' అనే సినిమా పేరుని అలాగే మార్చాం.

# వ్యాపార స్థలాల తనిఖీ: డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్

* 120 మైక్రాన్ల లోపు ప్లాస్టిక్ ప్యాకింగ్ సిల్వర్ కవర్ల వాడకంపై దృష్టి..
* వివిధ హోటల్స్, స్వీట్ షాప్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల వారికి అవగాహన..
* కార్యక్రమంలో పాల్గొన్న సరూర్ నగర్ డిప్యూటీ కమిషనర్ తదితరులు..

ఎల్బీనగర్ , సెప్టెంబరు 19 (భారత శక్తి ) :120 మైక్రాన్ల లోపు ప్లాస్టిక్ కవర్లను, ఆహార పదార్థాలు ప్యాకింగ్ చేయుటకు ఉపయోగించే సిల్వర్ కవర్లను వాడకూడదని.. అలా వాడుతున్న వ్యాపార స్థలాలు తనిఖీ చేయుటకు శుక్రవారం రోజు సరూర్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, హెల్త్ అండ్ శానిటేషన్ విభాగము డిప్యూటీ ఇంజనీర్ (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్) చందన చౌహాన్ లు సర్కిల్ పరిధిలోని వివిధ హోటల్స్, స్వీట్ షాప్ లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించి వ్యాపారస్తులకు 120 మైక్రాల లోపు వాడే ప్లాస్టిక్ కవర్ల వలన ప్యాకింగ్ కు ఉపయోగించే సిల్వర్ పాయల్ ల వలన వచ్చే అనర్థాలను ఆరోగ్య సమస్యలకు సంబంధించి అవగాహన కల్పించారు. వాటి బదులు ప్రత్యామ్నాయంగా అరటి ఆకులు పేపర్ కవర్లు వాడవలసిందిగా సూచించారు. ప్లాస్టిక్ కవర్ల వాడకంపై అవగాహన కల్పించుటకు వివిధ కాలనీ నందు ప్రజలకు, స్కూలు విద్యార్థిని, విద్యార్థులకు, మహిళా గ్రూపుల వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ బుచ్చయ్య, జవాన్ వినోద్, ఎస్ ఎఫ్ ఏ లు శివ, ప్రేమ్ కుమార్, చిరంజీవి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..






# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పిస్తాం : సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, సెప్టెంబర్ 19 (భారత శక్తి): ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ సందర్శించారు.. ఇక్కడ రోగులు పడుతున్న ఇబ్బందులను చూసి, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పిస్తామని అన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ హాస్పిటల్ కు చుట్టుపక్కల చాలా గ్రామాల నుండే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా వైద్యం కోసం ప్రతి రోజు దాదాపు 1300నుంచి 1500మంది రావడం జరుగుతుంది. లోపల అవుట్ పేషంట్ ప్రాంగణం దగ్గర పెద్ద ఎత్తున ప్రజలు లైన్లో నిల్చుండడం జరుగుతున్న నేపథ్యంలోహాస్పిటల్ ప్రాంగణం సరిపోవడం లేదని అన్నారు. దానిలో భాగంగా హాస్పిటల్ లోపల ఉన్న ఫార్మసీ, రక్తపరీక్ష కేంద్రం హాస్పిటల్ పరిసరాల్లో వాటి కోసం నూతన నిర్మాణం కోసం పనులు చేపట్టడం, అతి త్వరలోనే పనులు పూర్తి కావడం జరుగుతుందని అన్నారు. భవన నిర్మాణ పనులు పూర్తి అయితే ఫార్మసీ, రక్త పరీక్ష కేంద్రం అందులోకి తరలించడం జరుగుతుందని, దాంతో కొంత మేర ప్రజల తాకిడి తగ్గుతుందని అన్నారు.అలాగే గత కరోనా సమయంలో వనస్థలిపురం హాస్పిటల్ లో రెండు షెడ్స్ కూడా నిర్మించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిట్టా రాజశేఖర్ రెడ్డి,చింతల రవి కుమార్, రవి ముదిరాజ్, ముద్దగౌని సుమన్ గౌడ్,శ్రీనాథ్, సూపరిడెంట్లు కృష్ణ, నాగేందర్, ఆర్ఎంఓ రాజ్ కుమార్, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముంపు బాధల నుంచి శాశ్వత విముక్తి కల్పిస్తాం

* షేక్ పేట డివిజన్ లోని విరాట్ నగర్, మిని బృందావనం , హకీమ్ కాలనీ ప్రజలకు మంత్రి, మేయర్ హామీ
* శాశ్వత పరిష్కారంకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజనీర్లకు హుకుం



* హైదరాబాద్, సెప్టెంబరు 19 (భారత శక్తి) : షేక్‌పేట్ డివిజన్ లోని లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు వరద ముంపు బాధల నుంచి శాశ్వత విముక్తి కల్పిస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు.

**శుక్రవారం సాయంత్రం**

షేక్‌పేట్ డివిజన్ విరాట్ నగర్, మిని బృందావనం , హకీమ్ కాలనీలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన ప్రభావిత ప్రాంతాలను మంత్రి , మేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బాధిత ప్రజలతో మాట్లాడారు. త్వరలోనే శాశ్వత పరిష్కారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి, మేయర్ మాట్లాడుతూ.... ప్రజలు ధైర్యంగా ఉండాలని ముంపు బాధిత ప్రజలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. శాశ్వత పరిష్కారం కోసం త్వరగా ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి, మేయర్ అధికారులకి ఆదేశించారు.

# బతుకమ్మ పండుగ సందర్భంగా చీరల పంపిణీ

* నిజాంపేట రాజీవ్ గృహకల్ప కాలనీలో 1000 మంది మహిళలకు అందజేత..
* నల్లమల్లీస్ ఆదర్శ మహిళా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమం..
* ముఖ్య అతిథిగా వివేక్ వెంకట స్వామి, విశిష్ట అతిథిగా మల్ రెడ్డి రాంరెడ్డి హాజరు..
* చైర్ పర్సన్ నల్లమల్ల సామ్రాజ్యలక్ష్మి సేవలను ప్రశంసించిన వక్తలు..



ఎల్బీనగర్, సెప్టెంబరు 19 (భారత శక్తి) : నల్లమల్లీస్ ఆదర్శ మహిళా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సందర్భంగా 1000 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిజాంపేట రాజీవ్ గృహకల్ప కాలనీలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి ముఖ్య అతిథిగా, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై ప్రారంభించారు. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంతు రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీ నారాయణలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన నేతలు, ట్రస్ట్ ఫౌండర్, చైర్ పర్సన్ నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి సేవలను ప్రశంసించారు. స్వంత వ్యయంతో మహిళలకు సహాయం అందించడం, కోవిడ్ సమయంలో మున్సిపల్ కార్మికులకు ఆహారం, అవసరమైన వస్తువులు అందించడం విశేషమని గుర్తు చేశారు.

* **ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ :**

రాష్ట్ర ప్రభుత్వం కట్టిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లు అర్హులైన వారికి తప్పనిసరిగా అందిస్తామని, రాబోయే క్యాబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చ జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులో పారదర్శకత పాటించలేదని విమర్శిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అర్హులందరికీ న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు. నిజాంపేటలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరుగుతోందని, త్వరలో ప్రజల వినియోగానికి అందుబాటులోకి వస్తుందని చెప్పారు. కార్మికులకు ఆధునిక టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శిక్షణ ఇవ్వడానికి ముందుకు వస్తే ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని ప్రకటించారు.

* **రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి గారు మాట్లాడుతూ :**

మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి గారు మహిళల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తూ ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. బతుకమ్మ పండుగ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని, నల్లమల్లీస్ ట్రస్ట్ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని అభినందించారు.



# గుట్ట పిహెచ్సిలో బిజెపి నాయకుల స్వచ్ఛ భారత్

* **సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా పరిసరాలు శుభ్రం చేసిన నాయకులు**

యాదగిరిగుట్ట, సెప్టెంబరు 19 (భారత శక్తి): సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు భారతీయ జనతా పార్టీ తలపెట్టిన సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా యాదగిరిగుట్ట పట్టణ బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛభారత్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో ఇక్కడికి వచ్చేటువంటి రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. టాయిలెట్లు కూడా నిరుపయోగంగా ఉన్నాయని, పేరుకు తెలంగాణలోనే అతి పెద్ద పుణ్యక్షేత్రం ఉన్న పట్టణమే కానీ ఈ ఆసుపత్రిలో ఇప్పటివరకూ 24 గంటలు అందుబాటులో ఉండే వైద్యుడు లేడని విమర్శించారు. సాయంత్రం అయితే యాదగిరిగుట్ట మండలంలో ఏ ఒక్కరికి జ్వరం వచ్చినా కూడా భువనగిరి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. కావున ప్రభుత్వం స్పందించి తక్షణం ఇక్కడ 24 గంటలు అందుబాటులో ఉండే వైద్యులను ఏర్పాటు చేసి, పడకల సంఖ్యను కూడా పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేసి, పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఆకుల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి మందోజి నరేష్, కార్యదర్శులు దొమ్మాట ప్రభాకర్, ఆవుల సత్యనారాయణ, ఆలేటి కర్ణ, పలుగుల సురేష్, సీనియర్ నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్, భువనగిరి శ్యాంసుందర్, బెలిదె అశోక్, సుడుగు రాజిరెడ్డి, బుగ్గ శ్రీకాంత్, బోడ బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ ను కత్తితో పొడిచిన నిందితుడు అరెస్ట్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబరు 19 (భారత శక్తి) : బైంసా ఏ ఎస్ పి కార్యాలయంలో అవినాష్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కుబీర్ స్టేషన్ లో ఇంచార్జ్ గా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కె.నారాయణ పై 18.09.2025 న దాడి జరిగిన సంఘటనలో నిందితుడు అదుపులోకి తీసుకోబడ్డాడు. గురువారం రాత్రి సుమారు 09:30 గంటలకు, భార్యాభర్తల మధ్య తగాదా కారణంగా మద్యం మత్తులో ఉన్న నిందితుడు పోలీస్ స్టేషన్కు వచ్చి. నేరుగా ఎస్ హెచ్ ఓ. గదిలోకి చొరబడి కూర్చున్నాడు. ఇది గమనించిన హెడ్ కానిస్టేబుల్ నారాయణ ఎవరు అని ప్రశ్నించగా, ఆ నిందితుడు అకస్మాత్తుగా కత్తితో ఛాతి వద్ద పొడిచి అక్కడి నుండి పారిపోయాడు. వెంటనే సిబ్బంది స్పందించి గాయపడిన హెడ్ కానిస్టేబుల్ నారాయణ ని ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ పరిశీలించి గాయానికి రెండు కుట్లు వేయడం జరిగిందన్నారు. విచారణలో నిందితుడు అబ్దుల్ కలీం (వయసు 51 సంవత్సరాలు), నివాసం: ధర్మాబాద్, మహారాష్ట్ర అని తేలింది. భార్యాభర్తల మధ్య తరచుగా జరిగే గొడవల కారణంగా, అతని భార్య కుబీర్లోని తన అమ్మ ఇంటికి వచ్చి ఉండగా, అదే కారణంతో మద్యం మత్తులో స్టేషన్కు వచ్చినట్టు తెలిసింది.. అంతే కాకుండా, ధర్మాబాద్లో కూడా హత్యా కేసు లో నిందుతుడుగా ఉన్నట్లు విచారణలో వెలుగులోకి వచ్చిందని ఏఎస్పీ అవినాష్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ నైలు, గోపీనాథ్. కుబీర్ ఎస్సై కృష్ణారెడ్డి. సిబ్బంది పాల్గొన్నారు.



# ఒక ఆడబిడ్డపై నలుగురు కలిసి దాడి చేస్తున్నారు!: కవిత వ్యవహారంపై రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (భారత శక్తి) :** కల్వకుంట్ల కవిత వ్యవహారం, పార్టీ మారిన ఎమ్మెల్యేల అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ, కవిత వ్యవహారం పూర్తిగా కుటుంబం, ఆస్తి పంపకాల వివాదమేనని వ్యాఖ్యానించారు. ఒక ఆడబిడ్డపై నలుగురు కలిసి దాడి చేస్తున్నారని అన్నారు. కుటుంబ వ్యవహారంతో సామాన్య ప్రజలకు ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు సామాజికంగా బహిష్కరించారని వ్యాఖ్యానించారు. 2014 19 మధ్య కేసీఆర్ కేబినెట్‌లో ఒక్క మహిళ కూడా లేరని గుర్తు చేశారు. ఉద్యమం పేరుతో కేసీఆర్ కొన్ని వందల మంది పిల్లల ఉసురు పోసుకున్నారని ఆయన ఆరోపించారు. అది ఊరికే పోలేదని అన్నారు. హైదరాబాద్ మెట్రో విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేటీఆర్ కలిసి అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. ఎల్ అండ్ టీతో ఒప్పందం చేసుకుంటేనే అనుమతులు ఇస్తామని కేంద్రం చెబుతోందని అన్నారు. కేంద్రంలో ఉన్న కిషన్ రెడ్డి ఇలాంటి మెలికలు పెడుతున్నారని విమర్శించారు. కాళేశ్వరం అక్రమాలపై దర్యాప్తును సీబీఐకి ఇవ్వాలని కిషన్ రెడ్డి పదేపదే డిమాండ్ చేశారని, అలా చేస్తే 48 గంటల్లోనే ఈ కేసు విచారణ చేపట్టేలా చూస్తానని అన్నారని తెలిపారు. సీబీఐకి ఈ కేసును ఇచ్చి ఇన్ని రోజులు అవుతున్నా కిషన్ రెడ్డి ఎక్కడా మాట్లాడటం లేదని అన్నారు. సీబీఐ దర్యాప్తు ఆపాలని కేటీఆర్ కోరడంతో కిషన్ రెడ్డి దానిని అమలు చేశారని ఆరోపించారు. వారిద్దరి మధ్య అవినాభావ సంబంధం ఉందని అన్నారు.

*** స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకోలేదు**

స్థానిక సంస్థల ఎన్నికలపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ముఖ్యమంత్రి చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి మూడు బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. రాష్ట్రపతి నిర్ణయం తీసుకునే గడువు అంశం కోర్టు పరిధిలో ఉందని అన్నారు. దీనిపై సుప్రీంకోర్టు ఏం చెబుతుందో వేచి చూస్తున్నామని తెలిపారు. న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

*** ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంపై స్పందించిన ముఖ్యమంత్రి**

ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంపై కూడా రేవంత్ రెడ్డి స్పందించారు. పార్టీ ఫిరాయింపులపై నిర్దిష్ట నియమాలు ఏవీ స్పష్టంగా లేవని ఆయన అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంపై బీఆర్ఎస్ నేతలకే స్పష్టత లేదని అన్నారు. ఆ పార్టీకి 37 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని అసెంబ్లీలో హరీశ్ రావు చెప్పారని గుర్తు చేశారు. 37 మంది కాదని కేటీఆర్ ఇంకో మాట చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ఇంటికొచ్చిన వారికి కండువా వేస్తే పార్టీ మారినట్లు అవుతుందా? అని ప్రశ్నించారు.

## అందుకే పార్టీ మారా.. అసలు విషయం చెప్పిన కడియం శ్రీహరి

- **అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరానన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి**
- **సీఎం రేవంత్ రెడ్డి నిధులు కూడా ఇచ్చారని వెల్లడి**
- **కడియం రాజీనామా చేయాలంటూ బీఆర్ఎస్ పోస్టు కార్డుల ఉద్యమం**
- **నిరసనల్లో పాల్గొంటున్న రైతులు, స్థానిక నేతలు**
- **పార్టీ మారిన ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు**

**స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 19 (భారత శక్తి) :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కాయి. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ సొంత నియోజకవర్గంలోనే తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు, స్థానిక రైతులు ఆయనపై పోస్టు కార్డుల ఉద్యమాన్ని ప్రారంభించి, తమ నిరసనను వినూత్నంగా తెలియజేస్తున్నారు. మరోవైపు, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం నోటీసులు జారీ చేయడం ఈ వ్యవహారానికి మరింత ప్రాధాన్యతను చేకూర్చింది. ఈ పరిణామాలపై వరంగల్‌లో కడియం శ్రీహరి స్పందించారు. కేవలం నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొనే తాను కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం చేశారు. "ఎన్నికల్లో ప్రజలకు అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చాను. వారు నన్ను నమ్మి గెలిపించారు. కానీ, బీఆర్ఎస్ ఓడిపోవడంతో నియోజకవర్గానికి అన్యాయం జరుగుతుందని భావించాను. అందుకే అధికార పార్టీతో కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని అనుకున్నాను" అని ఆయన వివరించారు. గత ఏడాదిన్నరగా కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నానని, తన విజ్ఞప్తి మేరకు దేవాదుల కాల్వల మరమ్మతులకు, ఇతర అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలిచి నిధులు కూడా మంజూరు చేశారని కడియం శ్రీహరి తెలిపారు. అయితే, ఆయన వివరణతో బీఆర్ఎస్ శ్రేణులు ఏకీభవించడం లేదు. కడియం ప్రజాతీర్పును అవమానించారని, వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేస్తూ పోస్టు కార్డుల ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తున్నారు. నియోజకవర్గంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని, ఈ సమస్యను పరిష్కరించడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని రైతులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో స్థానికంగా కడియం శ్రీహరిపై ఒత్తిడి రోజురోజుకు పెరుగుతోంది.

# సీఎం చంద్రబాబు ఛాంబర్ లో క్యాబినెట్ భేటీ



**అమరావతి, సెప్టెంబర్ 19 (భారత శక్తి) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం అసెంబ్లీలోని ఆయన ఛాంబర్‌లో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైంది. ఈ భేటీలో ప్రజలకు లబ్ధి చేకూర్చే పలు ముఖ్యమైన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. వీటిలో ప్రధానంగా వ్యవసాయ భూములను వ్యవసాయేతర అవసరాలకు మార్చేటప్పుడు విధించే నాలా (వ్యవసాయేతర భూముల మదింపు) ఫీజును రద్దు చేసేందుకు ఉద్దేశించిన చట్ట సవరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సమావేశంలో తీసుకున్న ఇతర నిర్ణయాలను రాష్ట్ర హోంమంత్రి అనిత మీడియాకు వెల్లడించారు. వాహనమిత్ర పథకం కింద ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం అందించే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసిందని ఆమె తెలిపారు. దీంతో పాటు రాష్ట్రంలో భారీ ప్రాజెక్టుల వేగవంతమైన అమలు కోసం ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి కూడా కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు వీలుగా మొత్తం 13 బిల్లులకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని హోంమంత్రి వివరించారు. వీటిలో ఏపీ జీఎస్టీ బిల్లు 2025కు సంబంధించిన సవరణలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే, రాష్ట్రంలో ఓటర్ల జాబితా తయారీకి సంబంధించిన తేదీలను ఖరారు చేసే ప్రతిపాదనను కూడా కేబినెట్ ఆమోదించినట్లు ఆమె తెలిపారు. ఈ నిర్ణయాలతో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# వీధి వ్యాపారికి, సీఈఓకి ఒకే టెక్నాలజీ: ప్రధాని మోదీ

- **అంత్యోదయ స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ పథకం అమలు చేస్తున్నామన్న మంత్రి అశ్విని వైష్ణవ్**
- **గుజరాత్ అనుభవంతో దేశంలో డిజిటల్ విప్లవమని వ్యాఖ్య**

**ఢిల్లీ, సెప్టెంబర్ 19 (భారత శక్తి) :** దేశంలో టెక్నాలజీనే అతిపెద్ద ఈక్వలైజర్ (సమానత్వ సాధనం) అని, ఇది వీధి వ్యాపారి నుంచి కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ వరకు ప్రతి ఒక్కరికీ సాధికారతను అందించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రాసిన ఒక వ్యాసానికి ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో స్పందించారు. గతంలో ప్రభుత్వ పత్రం కావాలంటే ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు టెక్నాలజీ పుణ్యమా అని అన్నీ మొబైల్ ఫోన్‌లోనే అందుబాటులోకి వచ్చాయని అశ్విని వైష్ణవ్ తన వ్యాసంలో వివరించారు. దీనిపై ప్రధాని స్పందిస్తూ, "ఇండియా స్టాక్, యూపీఐ, జామ్ ట్రినిటీ, కొవిన్ వంటి కార్యక్రమాలతో ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధి ప్రజల జీవితాలను మార్చాయి. పాలన మెరుగుపడటంతో పాటు ప్రపంచ వేదికపై భారత్ పాత్రను బలోపేతం చేశాయి" అని మోదీ తెలిపారు. అంతకుముందు తన వ్యాసంలో... ప్రధాని మోదీ దార్శనికతలో టెక్నాలజీకి ఎలాంటి అంతరాలు లేవని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. "ముంబైలోని ఒక వీధి వ్యాపారి, ఒక కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ ఇద్దరూ ఒకే యూపీఐ చెల్లింపుల వ్యవస్థను వాడుతున్నారు. ఇదే అసలైన సమానత్వం. క్యూలో నిల్చున్న చివరి వ్యక్తికి కూడా ఫలాలు అందాలనే 'అంత్యోదయ' స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ కార్యక్రమం రూపుదిద్దుకుంది" అని ఆయన పేర్కొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ ప్రారంభించిన ప్రయోగాలు, దేశవ్యాప్త డిజిటల్ విప్లవానికి పునాది వేశాయని ఆయన అభిప్రాయపడ్డారు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు జ్యోతిగ్రామ్, నర్మదా కాలువపై సోలార్ ప్యానెళ్లు, ఇధర, స్వాగత్ వంటి పథకాలతో టెక్నాలజీని పాలనలో భాగం చేశారని వైష్ణవ్ గుర్తుచేశారు. 2014లో ప్రధాని అయ్యాక గుజరాత్ అనుభవాన్ని దేశవ్యాప్తంగా అమలు చేశారని అన్నారు. దీనిలో భాగంగా ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాలైన 'ఇండియా స్టాక్'కు రూపకల్పన జరిగిందని తెలిపారు. 'జామ్' (జన్ ధన్-ఆధార్-మొబైల్) త్రయంతో 53 కోట్లకు పైగా ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకువచ్చారని వివరించారు. ఆధార్ ద్వారా 142 కోట్ల మందికి డిజిటల్ గుర్తింపు లభించిందని, ప్రభుత్వ సేవలు సులభతరం అయ్యాయని చెప్పారు. ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) విధానంతో దళారుల వ్యవస్థకు తెరపడిందని, దీనివల్ల ఇప్పటివరకు రూ. 4.3 లక్షల కోట్లకు పైగా ప్రజాధనం ఆదా అయిందని ఆయన తన వ్యాసంలో స్పష్టం చేశారు.

## ఎన్నికల్లో పోటీ చేయని పార్టీలపై ఈసీ వేటు!




**ఢిల్లీ, సెప్టెంబర్ 19 (భారత శక్తి) :** దేశంలో కేవలం కాగితాలకే పరిమితమైన రాజకీయ పార్టీలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కొరడా ఝుళిపించింది. నిబంధనలను పాటించని వందలాది పార్టీలపై కఠిన చర్యలు తీసుకుంది. గత రెండు నెలల వ్యవధిలోనే ఏకంగా 808 రిజిస్టర్ అయి గుర్తింపు లేని రాజకీయ పార్టీల నమోదును రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియలో భాగంగా ఆగస్టు 9న తొలి దశలో 334 పార్టీల నమోదును ఈసీ రద్దు చేసింది. రెండో దశ చర్యల్లో భాగంగా, శుక్రవారం మరో 474 పార్టీలను జాబితా నుంచి తొలగించినట్లు ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో వెల్లడించింది. గత ఆరేళ్లుగా వరుసగా ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయకపోవడం, ఇతర నిబంధనలను ఉల్లంఘించడమే ఈ నిర్ణయానికి కారణమని స్పష్టం చేసింది. తాజాగా తీసుకున్న చర్యలతో కలిపి మొత్తం తొలగించిన పార్టీల సంఖ్య 808కి చేరింది. ఈసీ తాజా ప్రక్షాళనతో, దేశంలో రిజిస్టర్ అయి గుర్తింపు లేని పార్టీల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఈ చర్యలతో గుర్తింపు లేని రాజకీయ పార్టీల సంఖ్య 2,046కి తగ్గింది.


## హైదరాబాద్‌బెంగళూరు మధ్య
# బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం: రేవంత్‌రెడ్డి

**ఢిల్లీ, సెప్టెంబర్ 19 (భారత శక్తి) :** హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీలో నిర్వహించిన ఓ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. 2047 నాటికి తెలంగాణ ప్రాధాన్యత రంగాలను వివరించారు. రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి ప్రైవేటు రంగం మద్దతు గురించి తెలిపారు. అభివృద్ధి కోసం 'తెలంగాణ రైజింగ్ 2047' రూపొందించుకున్నట్లు చెప్పారు. "హైదరాబాద్‌లో కోటి మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. నగరంలో ఆర్‌ఆర్‌ఆర్ కూడా నిర్మిస్తున్నాం. ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లకు విస్తరిస్తున్నాం. మెట్రోలో ప్రస్తుతం రోజుకు 5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్యను 15 లక్షలకు పెంచాలనేదే మా లక్ష్యం. గుజరాత్‌లోని సబర్మతీ తీరంలా మూసీ తీరాన్ని అభివృద్ధి చేస్తాం. దీనికోసం మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. కాలుష్య కారక పరిశ్రమలను హైదరాబాద్ వెలుపలకు తరలిస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తున్నాం. విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ ఏర్పాటు చేస్తాం. హైదరాబాద్ బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## యనాడ్‌లో అరటిపండ్లతో ప్రియాంక గాంధీ తులాభారం

**యానాడ్, సెప్టెంబర్ 19 (భారత శక్తి):** కాంగ్రెస్ నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ తన నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా శుక్రవారం ఆమె ముక్కం మనస్సేరీలోని శ్రీ కున్నత్ మహావిష్ణు ఆలయాన్ని సందర్శించి, అరటిపండ్లతో తులాభారం వేయించుకున్నారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రియాంకకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా వాయనాడ్ చేరుకోవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. వారం రోజులుగా తన లోక్‌సభ నియోజకవర్గంలో పర్యటిస్తున్న ప్రియాంక గాంధీ, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమవుతున్నారు. సెప్టెంబర్ 12న ప్రారంభమైన ఈ పర్యటనలో భాగంగా ఆమె వివిధ సామాజిక, మత, వర్గాల నాయకులను వారి ఇళ్ల వద్దే కలుసుకుని సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. ముఖ్యంగా యువత, మహిళలతో ప్రత్యేకంగా సమావేశమవుతూ విద్య, వైద్యం, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై చర్చిస్తున్నారు. ఆలయంలో తులాభారం అనంతరం, కొత్తగా నిర్మించిన ఆలయ రథాన్ని ప్రియాంక గాంధీ పరిశీలించారు. దాని నిర్మాణంలో పాలుపంచుకున్న శిల్పుల నైపుణ్యాన్ని అభినందించారు. ప్రియాంక ఆలయ సందర్శన సాంస్కృతిక సామరస్యాన్ని, ప్రజలతో ఆమెకున్న భావోద్వేగ బంధాన్ని తెలియజేస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మరోవైపు, శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో సోనియా, రాహుల్ కరిపూర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి హెలికాప్టర్‌లో వయనాడ్ చేరుకున్నారు. రాబోయే రోజుల్లో పంచాయతీ, బ్లాక్ స్థాయి సమావేశాల్లో పాల్గొననున్న ప్రియాంక, స్థానిక సమస్యలను పార్లమెంటులో ప్రస్తావిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

## 'మన శరీరం తిరుగుబాటు చేస్తుంది'
# : ఐఎస్ఎస్ అనుభవాన్ని వెల్లడించిన శుభాంశు శుక్లా



**ఢిల్లీ, సెప్టెంబర్ 19 (భారత శక్తి):** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లిన తొలి భారతీయ వ్యోమగామిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. ఆయన అంతరిక్షంలో ఎదుర్కొన్న ఆరోగ్య సమస్యల గురించి తాజాగా వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. "స్పేస్ మిషన్ ప్రారంభమైన దగ్గరి నుంచి ఎంతో ఉత్సుకత ఉంటుంది. అయితే మనం మైక్రోగ్రావిటీ పరిస్థితులకు చేరుకుంటాం. అవి మన శరీరానికి పూర్తిగా కొత్త. దాంతో అంతా మారిపోతుంది. రక్తప్రసరణలో తేడా వస్తుంది. ముఖం ఉబ్బుతుంది. గుండెవేగం మందగిస్తుంది. మీ వెన్నెముక సాగుతుంది. తరచూ నడుము నొప్పి వస్తుంటుంది. మీ పొట్టలోని పదార్థాలన్నీ తేలినట్టుగా అనిపిస్తాయి. దాంతో ఆకలి అనిపించదు. అంతరిక్షంలోకి వెళ్లిన మరుక్షణం నుంచే ఈ మార్పులన్నీ వస్తాయి. ఒక్కమాటలో చెప్పాలంటే మనం శరీరం తిరగబడుతుంది" అని శుక్లా వెల్లడించారు. ఐఎస్ఎస్‌లో ఉన్న సమయంలో భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడిన సంగతి తెలిసిందే. ఆ సంభాషణకు ముందు తాను క్లిష్ట పరిస్థితి ఎదుర్కొన్నట్లు చెప్పారు. అప్పుడు తనకు వికారంగా అనిపించిందని, తలనొప్పితో బాధపడ్డానని చెప్పారు. "వికారానికి మందులు వేసుకుంటే మగత ఉంటుందని అవి కూడా వేసుకునే వీలు లేకుండా పోయింది" అని చెప్పారు. అప్పుడు తమ బృందం సభ్యులు ఎంతో సహకరించారని చెప్పారు. అక్కడ వ్యోమగాములు ఒకరిపై ఒకరు ఆధారపడాల్సి ఉంటుందని అన్నారు. ఐఎస్ఎస్‌లోని పరిస్థితులు మన సహనానికి పరీక్ష పెడతాయని చెప్పారు. అయితే బృంద కృషి, పట్టుదల ఎంతో అవసరం అని అన్నారు. అంతరిక్ష యాత్ర కోసం ఏడాది కాలం అమెరికా శిక్షణ పొందిన శుభాంశు శుక్లా.. జూన్ 25 నుంచి జులై 15 వరకూ ఆయన రోదసీ యాత్ర నిర్వహించిన సంగతి తెలిసిందే.

# ప్రజల రక్తాన్ని పీలుస్తున్న పాలకులు..

- అగ్నికి ఆజ్యం పోసినట్లు సహకరిస్తున్న అవినీతి అధికారులు..
- ప్రజా ధనాన్ని దోచుకుతింటున్న రాక్షస బంధం..
- ఎవరు అధికారంలో ఉంటే వారి అడుగులకు మడుగులు ఒత్తుతున్న దౌర్భాగ్యం..
- తీసుకునే జీతాలు ప్రజలు కట్టే పన్నులతో.. ఊడిగం చేసేది రాజకీయ నాయకులకు..
- ఏ ఒక్కరో నిజాయితీపరులున్నా వారిని అణగద్రొక్కుతున్న దుర్మార్గం..
- బ్యూరోక్రాట్స్ సైతం మంత్రులకు సామంతులకు ఒంగి దండాలు పెడుతున్న వైనం..
- ప్రజలు ఓట్లేస్తారు.. పదవులు కట్టబెడతారు.. నరకం కూడా వారే అనుభవిస్తారు..
- సహనానికి కూడా ఒక హద్దుంటుంది.. అది బ్రద్దలైతే ఉపద్రవం ముంచుకొస్తుంది..
- ప్రజాగ్రహానికి బలై, కుదేలైపోయిన నేపాల్ చరిత్రను గుర్తుంచుకోవాలి..
- తీసుకుంటున్న జీతాలకు, అనుభవిస్తున్న పదవులకు న్యాయం చేయాలి..
- పరిస్థితి చేజారకముందే మేలుకోవాలని ప్రభుత్వాలను, అధికారులను హెచ్చరిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ :..

(స్పెషల్ కరస్పాండెంట్)

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (భారత శక్తి) : దేశంలో, రాష్ట్రంలో రోజు రోజుకూ పేరుకు పోతున్న అవినీతి అభివృద్ధికి అడ్డుగోడగా నిలుస్తోంది.. భయంకరమైన కష్టాలను ప్రజలు ఎదుర్కొంటున్నారు.. ఇది వాస్తవం.. ఈ పరిస్థితులు ఇప్పుడు దేశవ్యాప్తంగా కనిపిస్తున్నాయి.. అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు పథకాల రూపంలో కాగితాలకే పరిమితం అవుతున్నాయి.. ముఖ్యంగా ప్రకృతి ప్రకోపాలను తట్టుకునే పరిస్థితులు, నివాస గృహాలు, భూకంపాలను తట్టుకునే పరిస్థితులు, రహదారులు, పాఠశాలలు, తాగునీటి పథకాలు అన్నీ అవినీతి వలలో చిక్కుకుని విలవిలాడుతున్నాయి.. ప్రతి వస్తువు మీద పన్నులు కడుతున్న ప్రజలు, న్యాయబద్ధమైన హక్కులు ఆశిస్తున్న ప్రజానీకం చివరికి ఖాళీ చేతులతో మిగులుతున్న దైన్య పరిస్థితులు నెలకొన్నాయి..

**ఫిర్యాదులపై స్పందన కరువు**

ప్రజల విన్నపాలు, ఫిర్యాదులు అధికార యంత్రాంగానికి చేరినా, స్పందన మాత్రం శూన్యం. ఫైళ్ళు మూలుగుతూ, పత్రాలు పాడై పోతూ ఉండిపోతున్నాయి. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు, ప్రజాస్వామ్యానికి తీరని అవమానం. అధికారంలో ఉన్నవారు ప్రజలు మర్చిపోతారు అనే మానసిక రుగ్మతతో వ్యవహరిస్తుండటం మరింత ప్రమాదకరం.




**కోర్టు ఆదేశాల ధిక్కారం :**

కోర్టు అనేది ప్రతి వ్యక్తికీ చివరి ఆశ్రయం. కానీ ఆ కోర్టు ఆదేశాలను పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం ఈ సమాజానికి ఏ విధమైన సందేశం ఇస్తోంది? ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయపాలనకు మించి ఉన్న శక్తి ఏదీ లేదు. అయినప్పటికీ అధికారులు ఆ ఆదేశాలను విస్మరించడం, మేమే మోనార్కులం అన్న దౌర్జన్యం ప్రదర్శించడం ప్రజాస్వామ్య పునాదులకే గుదిబండ లాంటిది..

*** నేపాల్ లో సంభవించిన పరిస్థితులు గమనించాలి :**

నేపాల్ రాజకీయ వ్యవస్థలో అవినీతి, అస్థిరత, న్యాయపాలన విస్మరణ వలన ప్రజలు తీవ్ర నిరాశలో కూరుకుపోయారు. ప్రభుత్వాల




మార్పులు జరిగినా ప్రజల జీవన స్థితి మారలేదు. ఇలాంటి పరిస్థితి భారతదేశంలో రాకుండా చూసుకోవడం పాలకుల ప్రధాన బాధ్యత. లేకపోతే దేశవ్యాప్తంగా అవినీతికి వ్యతిరేకంగా ఆగ్రహ జ్వాలలు చెలరేగి పెద్ద పెద్ద పరిణామాలకు, ప్రమాదాలకు దారి తీస్తాయి.

*** పరిష్కార మార్గం లేదా..? :**

రాజకీయం అవినీతిపరులను కాపాడే సంస్కృతి ఆగాలి. పరిపాలన పారదర్శకత: ప్రతి రూపాయి



ఖర్చు పబ్లిక్ డొమైన్‌లో ఉండాలి. న్యాయపాలన కట్టుదిట్టంగా జరగాలి.. కోర్టు ఆదేశాలు తప్పనిసరిగా అమలు కావాలి. అవినీతి ఎక్కడైనా బయటపడితే ప్రజలు వెనుకడుగు వేయకూడదు. ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలి..

ప్రజాస్వామ్యానికి అతిపెద్ద శత్రువు అవినీతి. పాలకులు, అధికారులు కలిసి ప్రజల ధనాన్ని దోచుకోవడం నేరం మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును బలి తీసుకోవడం కూడా. శ్రీలంక, నేపాల్ ల పరిస్థితి భారతదేశంలో రాకూడదంటే పాలకులు నిజమైన బాధ్యతాయుత వైఖరిని అవలంబించి, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి.. ఇది ఎంతో అవసరం కూడా..






## ఆత్మహత్యకు పాల్పడ్డ మహిళ మృతదేహం వెలికితీత



ఎల్బీనగర్, సెప్టెంబర్ 19 (భారత శక్తి): గురువారం సాయంత్రం వేళ అందరూ చూస్తుండగానే భర్తకు ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పి మరీ సరూర్ నగర్ చెరువులో దూకిన పోల్ల భవాని (28) మృతదేహాన్ని శుక్రవారం ఉదయం పోలీసులు, హైడ్రా టీం, ఫైర్ సిబ్బంది ఎస్ఎఫ్ఓ శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో చెరువు నుండి వెలికి తీశారు. అనంతరం పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కు తరలించడం జరిగిందని సీఐ సైదిరెడ్డి తెలిపారు.

## కిక్కర గోపీ శంకర్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షల వెల్లువ



ఎల్బీనగర్, సెప్టెంబర్ 19 (భారత శక్తి): తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాల నుండి వచ్చి సురక్ష కార్యాలయంలో అధ్యక్షుడిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు. సురక్ష సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది, సామాజిక కార్యకర్త, మానసిక విశ్లేషకులు కిక్కర గోపీ శంకర్ యాదవ్ జన్మదినం సందర్భంగా సురక్ష రాష్ట్ర కార్యాలయానికి వివిధ జిల్లాల నుండి అభిమానులు తరలి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. గోపి శంకర యాదవ్ ప్రస్తుత పరిస్థితుల్లో నిరుపేదలు, అభాగ్యులు, దిక్కులేని వారి పాలిట దేవుడని కొనియాడటం జరిగింది.రాబోవు రోజుల్లో సమాజ సేవలో మరింత ఎత్తుకు ఎదగాలని.. ఇలాంటి పుట్టిన రోజులు ఇంకెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల అభిమానులు సురక్ష సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీరాంనగర్ ముంపు సమస్యకు పరిష్కారం

- హుస్సేన్సాగర్ నాలాను కలుపుతూ కాలువ నిర్మాణం
- దోమలగూడ, బాగ్లింగంపల్లిలో పర్యటించిన హైడ్రా కమిషనర్
- ఆశోక్నగర్లో వరద కాలువ విస్తరణకు కమిషనర్ ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబరు 19 (భారత శక్తి ) : నగరంలో నీట మునిగిన లోతట్టు ప్రాంతాలను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్గారు శుక్రవారం కూడా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బాగ్లింగంపల్లిలోని శ్రీరాంనగర్ కాలనీతో పాటు.. దోమలగూడలోని గగన్మహల్, అశోక్నగర్ ప్రాంతాల్లో పర్యటించారు.వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో తమ ప్రాంతాలు నీట మునుగుతున్నాయని స్థానికులు కమిషనర్కు ఫిర్యాదు చేశారు. వర్షం పడితే వణికిపోవాల్సి వస్తోందని... బాగ్లింగంపల్లిలోని శ్రీరాంనగర్ కాలనీ వాసులు హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ ముందు వాపోయారు. లోతట్టు ప్రాంతంలో ఉన్న తమ కాలనీలో పెద్దమొత్తంలో వరద నీరు వచ్చి చేరుతోందని అన్నారు. గతంలో ఇక్కడ ఉన్న ఖాళీస్థలంలోంచి హుస్సేన్సాగర్ నాలాలోకి వరద నీరు చేరేదని.. అక్కడ పైపులైను దెబ్బతినడంతో సమస్య తలెత్తుతోందని చెప్పారు. 450 ఇళ్లు వరద నీటిలో మునుగుతున్నాయని స్థానికులు వాపోయారు. గురువారం, శుక్రవారం వరుసగా హైడ్రా కమిషనర్ వచ్చి సమస్య తీవ్రతను పరిశీలించడం, పరిష్కారానికి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

**ఖాళీ స్థలంలోంచి కాలువ నిర్మాణం..**

శ్రీరాంనగర్ కాలనీని ముంచెత్తిన వరద నీరు హుస్సేన్సాగర్ నాలాలో కలిసేలా ఇక్కడ ఉన్న ఖాళీస్థలంలో కాలువ నిర్మాణాన్ని చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్గారు చెప్పారు. కాలువ తవ్వకం పనులను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. శ్రీరాంనగర్ కాలనీలో చేరిన వరద నీటిని హైడ్రా హెవీ మోటర్లు పెట్టి తోడించడాన్ని చూశారు. ఇక్కడ ఖాళీ స్థలం ప్రభుత్వానికి చెందినదని.. ఇందులోంచి గతంలో ఉన్న పైపులైన్లను పునరుద్ధరిస్తున్నామని కమిషనర్ చెప్పారు. ఒక వేళ ఈ స్థలం తమదని ఎవరైనా చెబితే.. టీడీఆర్ కింద నష్టపరిహారానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంతే కాని గతంలో ఉన్నపైపులైన్లను క్లోజ్చేయడం సరికాదన్నారు.

**వరద తగ్గాక పూడికను తొలగిస్తాం**

దోమలగూడలోని గగన్మహల్ ప్రాంతం, హుస్సేన్సాగర్ నాలాలో పూడికను తొలగిస్తే చాలావరకు సమస్య పరిష్కారం అవుతుందని స్థానికులు హైడ్రా కమిషనర్కు తెలిపారు. హుస్సేన్సాగర్ నాలాలో వరద ప్రవాహ తీవ్రతను, ఆటంకాలను అక్కడ నీట మునిగిన అపార్టుమెంట్లు పైకి ఎక్కి కమిషనర్ పరిశీలించారు. నాలా ఆక్రమణలతో పాటు.. వరద సాఫీగా సాగకపోవడానికి కారణాలను తెలుసుకున్నారు. వరద పోటెత్తడంతోనే పరిసరాల్లోకి నీళ్లు వచ్చి చేరుతోందన్నారు. వరద ప్రవాహ తీవ్రత తగ్గిన వెంటనే జేసీబీలను కాలువలోకి దించి పూడికను తొలగిస్తామని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు హామీ ఇచ్చారు. అలాగే కాలువలో ఆక్రమణలను కూడా తొలగిస్తామన్నారు.

*** అశోక్నగర్లో కాలువను విస్తరిస్తాం..**

అశోక్నగర్లోంచి హుస్సేన్సాగర్ వరద కాలువను అనుసంధానం చేసే నాలాను విస్తరిస్తామని హైడ్రా కమిషనర్ చెప్పారు. భారీ వర్షాలు పడినప్పుడు ఇందిరాపార్కు నుంచి వచ్చే వరద మొత్తం అశోక్నగర్ మీద పడుతోందని.. ఇక్కడ ఉన్న కాలువను ఆక్రమించి నిర్మాణం చేయడంతో ఇబ్బంది తలెత్తుతోందని స్థానికులు కమిషనర్కు వివరించారు. దీంతో వరద 6 అడుగుల మేర నిలిచిపోయి..ఆఖరుకు హుస్సేన్సాగర్ వరద కాలువకు దేవాలయం వద్ద ఉన్న రిటైనింగ్ వాల్ పడిపోయిందని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఆ ప్రాంతాలను పర్యటించిన హైడ్రా కమిషనర్ వెంటనే రిటైనింగ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడంతో పాటు.. అశోక్నగర్లో నాలాను విస్తరించాలని అధికారులను ఆదేశించారు. హైడ్రా అదనపు సంచాలకులు శ్రీ వర్ల పాపయ్య, డీఎఫ్వోలు శ్రీ యజ్ఞనారాయణ, శ్రీ గౌతం, ముషీరాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీ రామానుజుల రెడ్డి, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజినీరు శ్రీనివాస్ తదితరులు హైడ్రా కమిషనర్ పర్యటనలో ఉన్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.